www.andhrajyothy.com vizianagaram

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 విజయనగరం

మంగళవారం 29 ఆగస్టు 2017



మాట్లాడుతున్న గంటా

కన్యాశుల్కం సమాజానికి దిక్సూచి



- ఇన్‌చార్జి మంత్రి గంటా
- వైభవంగా కన్యాశుల్కం 125 ఏళ్ల రజత ఫలకం ప్రతిష్ఠ
- కన్యాశుల్కం సజీవం : పరకాల
- గురజాడ కుటుంబీకులకు ఘన సన్మానం

9లో

గురజాడ కుటుంబ సభ్యులకు అభివాదం చేస్తున్న గంటా



14లో

భవిష్యత్‌పై గురి

క్రీడాకారులకు విద్యాశాఖాధికారి సత్యనారాయణ ఉద్బోధ



తోటపల్లి ప్రాజెక్టు నుంచి బయటకు వదులుతున్న వరద నీరు

14, మధ్య పేజీల్లో

జల గండం

జిల్లాలోని నాగావళి నది పరీవాహక ప్రాంతాలకు జలగండం పొంచి ఉంది. నదిలో ప్రవాహం పెరగడంతో ఏజెన్సీ మండలాల్లో పరిస్థితి భయానకంగా మారింది. ఈశాన్య రుతు పవనాల ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలతో పాటు ఒడిశాలోనూ భారీ వాన కురుస్తుండడంతో నాగావళిలోకి వరద పోటెత్తింది. సోమవారం మధ్యాహ్నం నుంచి ప్రవాహ వేగం పెరిగింది. అంతకంతకూ నీటిమట్టం పెరుగుతూ నదీతీర ప్రాంత మండలాల ప్రజలకు కునుకు లేకుండా చేస్తోంది. ఇంకోవైపు తోటపల్లి ప్రాజెక్టులోకి అధికంగా ఇన్‌ఫ్లో చేరుతోంది. ఏడు గేట్లు ఎత్తి నదిలోకి నీటిని వదులుతున్నారు. జిల్లాలో కురిసిన వర్షాలకు ఏజెన్సీలోని చెరువులకు గండ్లు పడ్డాయి. వేలాది ఎకరాలు ముంపునకు గురయ్యాయి. (పార్వతీపురం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి)

- నాగావళికి వరద పోటు
- ఒడిశాలో వర్షాలతో 39 వేలకు పెరిగిన ఇన్‌ఫ్లో
- జిల్లాలోనూ భారీ వర్షాలు
- ఏజెన్సీలో గెడ్డలు, చెరువులకు గండ్లు
- జగన్నాథసాగరంలో మత్స్యసంపదకు నష్టం
- వేలాది ఎకరాల్లో పంట మునక
- మంత్రి దేవినేనికి పరిస్థితిని వివరించిన అధికారులు



మునిగిన అరటి పంట





పొంచి ఉన్న పిడుగు

మధ్యాహ్నం 3 గంటల తర్వాత పొలాల్లోకి వెళ్లవద్దని సూచన

కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

(కలెక్టరేట్)

రుతుపవనాల ప్రభావంతో జిల్లా కురుస్తున్న భారీ వర్షాలకు తోడు మంగళవారం పలు చోట్ల పిడుగులు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ఎవరూ పొలాల్లోకి వెళ్లవద్దని రైతులకు సూచించారు. అప్రమతతమైన జిల్లా అధికారులు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఆర్‌డీవో కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల్లోనూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఏ సహాయం కావాలన్నా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం నెంబరు 236947, విజయనగరం ఆర్‌డీవో కార్యాలయంలో 276888, పార్వతీపురం ఆర్‌డీవో కార్యాలయంలో 220116 నెంబర్లను సంప్రదించవచ్చు.

క్రికెట్‌లో విజయనగరానికి ప్రత్యేక స్థానం 16లో

కేంద్ర మంత్రి అశోక్ సర్ విజ్జీ క్రికెట్ పోటీలు ప్రారంభం

విజయోత్సాహం

10లో

బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టిన టీడీపీ నాయకులు

తెలుగు భాషకు గొడుగు గిడుగు



క్రీస్తు పూర్వం నుంచి ఉన్న మన తెలుగుభాష జీవ భాషగా కొనసాగుతోంది. శబ్ద రూపాలతో నుడికారాలతో ఎన్నో మార్పులు పొందుతూ సాగుతోంది. నన్నయ్య కాలంలో ఉన్నట్టుగా రాయల కాలంలో లేదు. చిన్నయసూరి కాలంలో ఉన్నట్టుగా నేడు లేదు. అనేక భాషా పదాలను కలుపుకుంటూ భావవ్యక్తీకరణకు, గ్రహ్యత్వానికి, పుష్కలత్వాన్ని సంతరించుకున్న మన తెలుగుభాష, భాషగానే కాక తెలుగు సంస్కృతికి ప్రతీకగా, ప్రతినిధిగా నిలుస్తోంది. వ్యవహారిక భాషోద్యమకారుడు, సవరభాష లిపికర్త గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఈనెల 29న మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి అందిస్తోన్న కథనం...

● వ్యవహారిక భాషోద్ధారకుడు రామమూర్తి

● నేడు మాతృభాషా దినోత్సవం

(విజయనగరం)

ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచమే కుగ్రామమైన వేళ... ఆంగ్లం అంతర్జాతీయ భాషగా మారింది. దీంతో తెలుగుభాషకు అదే ముప్పుగా తయారయ్యింది. అమ్మా అన్న కమ్మనిపిలుపు స్థానంలో మమ్మీ, రోధ ఎక్కువయ్యింది. ఉపాధి కోసం నేర్చుకున్న పరభాష మనిషి జీవితాన్ని, స్థానికతను, చివరకు మాతృభాషను మింగేసే స్థాయికి పెరిగిపోయింది. మాతృభాష ప్రాధాన్యం గురించి ఎవరు ఎన్ని చెప్పినా, సూచనలు చేసినా తగిన పాధాన్యం కొరవడుతోంది. యునెస్కో వారు మృతప్రాయం కానున్న భాషల జాబితాలో తెలుగుభాష కూడా ఉందన్న విషయాన్ని ఇప్పటికే హెచ్చరించినా, ఈ భాష మనుగడ, ఉనికి కోసం చేస్తున్న ప్రయత్నాలు చాలా తక్కువగానే ఉన్నాయి. ఆధునిక తెలుగు భాషా వికాశానికి, వ్యవహారిక భాష ఉద్యమానికి ఆద్యుడైన గిడిగు రామమూర్తి పంతులు జయంతిని ఈనెల 29వ తేదీన మాతృభాషా దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం... అమ్మభాష, కమ్మనైన భాష అమృత తుల్యమైన మన మాతృభాషను పరిరక్షించుకునేందుకు, పూర్వవైభవం సంతరించుకునేలా ప్రతి ఒక్కరూ నడుంబిగించాల్సిన సమయం ఆశన్నమైంది. అ,ఆ,ఇ,ఈ మొదలైన అక్షర కుసుమాలతో తెలుగుతల్లికి పుష్పాభిషేకం చేద్దాం..

● సీతాపతి ఛందోరీతులు..

గిడుగు రామ్మూర్తి పంతులు కుమారుడు సీతాపతి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడు. ఈయన రచించిన తెలుగు ఛందోరీతులకు రాష్ట్ర సాహిత్య అకాడమి పురస్కారం లభించింది. నేటి రచనల్లోని తప్పులు అనే పుస్తకాన్ని రాష్ట్ర సాంస్కృతిక శాఖ స్వీకరించింది. పిఠాపురం జమిందారులు కోరికపై కువలయావళి నాటకాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించి దానిని నృత్య నాటికగా మలచారు. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు భాషా పీఠానికి అధ్యక్షుడిగా వ్యవహరించారు.

● తేనెలొలుకు తెలుగు మాధుర్యాన్ని సామాన్యుని చెంతకు చేర్చిన కీర్తిని జిల్లాకు చెందిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు గడించుకున్నారు. ఆయన 1863 ఆగస్టు 29న జన్మించారు. తెలుగు భాషకు సహజ సౌందర్యాన్ని అద్దేందుకు వ్యవహారిక భాషోద్యమాన్ని ప్రారంభించి ఉద్యమ పితామహునిగా చరిత్రకెక్కారు. 1919లో తెలుగు పత్రికను స్థాపించిన ఆయన 1931లో సవర భాషకు లిపిని, వ్యాకరణాన్ని తయారు చేశారు. 1936లో సవర -ఆంగ్లకోశాన్ని రూపొందించారు. 1922లో చిన్నపిల్లలకు నీతి కథలు రాశారు. ఆయన 1940 జనవరి 22న పరమపదించారు.

సంస్థానాల భాషా సేవ..

జిల్లాలో వివిధ సంస్థానాలు భాషా సేవకు ఎంతో సేవ చేశాయి. పాలకొండలో 18వ శతాబ్దంలో రామభద్రరాజు తెలుగు కవులను, పండితులను పోషించారు. పులిజాల లక్ష్మీనారాయణ పారిజాతాపరహరణం అనే యక్షగానాన్ని రచించి రామభద్రరాజుకు అంకితమిచ్చాడు. తిలారు, కోటబొమ్మాళి, టెక్కలి, మందస తదితర సంస్థానాధీసులు తెలుగుభాష సేవకు ఎంతో కృషి చేశారు. జిల్లాలో అరసవెల్లి, శ్రీకాకుళం, దీర్ఘాశీ, రాగోలు, రావిపాడు, శ్రీకూర్మం, శ్రీముఖలింగం, మహేంద్రగిరి, నారాయణపురం మొదలైన ప్రాంతాల్లో సుమారు 350 వరకు శాసనాలు ఉన్నాయి. దీర్ఘాశీ, ముఖలింగాలయ శాసనాలలో తెలుగు పద్యాలు కనిపిస్తాయి.

ఆంధ్రుల పండుగ రోజు..

ప్రతి ఆంధ్రుడు నేను తెలుగువాడిని అని సగౌరవంగా చెప్పుకోదగ్గ పండుగ రోజు ఈనెల 29.. తెలుగుభాషకు నుడికారం దిద్దిన తెలుగు వెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినం ఈనెల 29 మంగళవారం జరుపుకుంటున్నాం. ఆ మహనీయుని జన్మదినం తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకునే ఆనవాయితీ వస్తోంది. గిడుగు జన్మస్థలం సరుబుజ్జిలి మండలంలో వంశధార నది పక్కన తెలికిపెంట పంచా యతీ పర్వతాలుపేట. ఈ గ్రామంలో గిడుగు జన్మస్థలాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది....

అధికార వ్యవహారాలు తెలుగులోనే సాగాలి

ఉపరాష్ట్రపతి మాటల స్ఫూర్తితో..

సాలూరు రూరల్: తెలుగు రాష్ట్రాల్లో పాలన, అధికార వ్యవహారాలు తెలుగులోనే సాగాలని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పిన మాటలు అనుసరణీయం కావాలి. అమరావతిలో ఈ నెల 26న జరిగిన పౌరసన్మాన కార్యక్రమంలో తెలుగు భాష ప్రాధాన్యం గురించి ఆయన మాట్లాడారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా దక్కింది. గత ఏడాది మద్రాస్ హైకోర్టు కూడా తీర్పునిచ్చింది. ఈ హోదా ప్రకటనకే పరిమితం కాకుండా తెలుగు జనబాహుళ్యం తమ మాతృభాషను ఆదరించే విధంగా ప్రభుత్వం, భాషా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాల్సి ఉంది. మాతృభాష మాట్లాడితే తమ విద్యార్థులపై విరుచుపడే ధోరణిని కార్పొరేట్ విద్యా సంస్థలు విడనాడాలి. తిరుపతిలో ప్రపంచ తెలుగు మహాసభలు జరిగి సంవత్సరాలు గడిచిన తెలుగు ప్రాధాన్యం ప్రభుత్వ పాలనలోనే పెరగలేదనేది నిర్వివాదంశం. విద్య మాతృభాషలోనే జరగాలి. తెలియని విషయాలను మాతృ భాషలో అవగహన చేసుకున్నట్టు పరభాషలో కుదరదు. ప్రస్తుతం పరభాష వ్యామోహంతో ఇంటిభాష, బడిభాష వేరవుతున్నాయి. కార్పొరేట్ ఆంగ్లమాధ్యమ పాఠశాలల్లో మాతృభాష మాట్లాడితే జరిమానాలు విధిస్తున్నారు. దీన్ని విడనాడి మాతృభాషనే వినియోగించాల్సిన అవశ్యకత ఉంది.

మగువ

మహిళాభ్యున్నతికి వెలుగు బాటలు..



ఎస్.కోట వెలుగు కార్యాలయంలో కుట్టులో శిక్షణ పొందుతున్న మహిళలు (ఫైల్)

టైలరింగ్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

160 కుట్టుమిషన్లతో మహిళలు ఆర్థిక వెసులబాటు

(శృంగవరపుకోట రూరల్)

మహిళలు ఇళ్లలో ఖాళీగా ఉంటారనేది ఒకనాటి మాట. మగవారే పనిచేయాలి, వారే బయట వ్యవహారాలు చక్కబెట్టాలి అనేది గతం. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందడుగు వేస్తున్నారు. ఇటు ఆర్థికంగా అటు కుటుంబ బాధ్యతలు నిర్వహించడంలోనూ మగవారికి ఏ మాత్రం తీసిపోకుండా తమదైన శైలిలో దూసుకుపోతున్నారు. అందుకు తమకు అందుబాటులో ఉన్న వనరులను సమకూర్చుకుంటున్నారు. ప్రభుత్వం కూడా మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోంది. వాటిని అందిపుచ్చుకుని ఆర్థికాభివృద్ధి సాధిస్తూ ప్రగతి పథంలో పయనిస్తున్నారు. అందులో భాగంగా వెలుగు కార్యాలయాల్లో ఇస్తున్న కుట్టు శిక్షణ వారి అభివృద్ధికి సోపానంగా మారింది.

మహిళలు తమ మండల కార్యాలయాలు, నియోజక వర్గ కేంద్రాల్లో ఉన్న వెలుగు కార్యాలయాల్లో ఇస్తున్న ఉచిత కుట్టు శిక్షణలో చేరి కుట్టులో మెలకువలు నేర్చుకుంటున్నారు. ప్రభుత్వం నియమించిన ప్రత్యేక శిక్షకులు నెల రోజులపాటు కుట్టులో శిక్షణ ఇస్తారు. తర్వాత అభ్యర్థులు తమ ఇంటి వద్ద ప్రభుత్వం అందించే రుణ సదుపాయంతో కుట్టుమిషన్లు కొనుగోలు చేసుకోని ఖాళీ సమయాల్లో కుట్టు పనిచేస్తు రోజుకు రూ.200వరకు సంపాదిస్తున్నారు. ఫలితంగా తమ ఇంట్లో ఉన్న ఆర్థిక సమస్యలను అధిగమిస్తున్నారు. ఎస్.కోట నియోజకవర్గ కేంద్ర పరిధిలో ఉన్న శృంగవరపుకోట, వేపాడ, లక్కవరపుకోట, కొత్తవలస, జామి మండలాలకు చెందిన 240 మంది మహిళలను ఆరు బ్యాచ్‌లుగా విభజించారు. ఒక్కో బృందంలో 40 మందిని ఎంపిక చేసి నెల రోజులు కుట్టులో శిక్షణ ఇచ్చారు. వివిధ రకాలైన జాకెట్లు, చుడిదార్‌లు, లంగాలు, నైటీలు వంటి వాటిని కొలతల ప్రకారం కత్తిరించి కుట్టేలా శిక్షణ ఇస్తున్నారు. ఇందులో వీరి శిక్షణ ముగిశాక ఉత్సాహవంతులైన మహిళలకు రూ.50వేలు రుణం అందజేస్తారు. ఆ మొత్తంతో కుట్టు మిషన్, అవసరమైన పరికరాలు కొనుగోలు చేయిస్తారు. అనంతరం వీరి నుంచి ప్రతి నెల కొంత మొత్తాన్ని తీసుకున్న రుణానికి జమ చేయిస్తారు. ఇలా వెలుగు ఆధ్వర్యంలో వారి జీవితాల్లో ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తారు. కొంతమంది మహిళలు ఇంట్లోనే తమ ఖాళీ సమయాల్లో టైలరింగ్ షాపుల్లో పనిచేయడం లేదా సొంతంగా షాపును పెట్టుకుని ఉపాధి పొందుతున్నారు. వీరి సంపాదనతో ఇంటికి అవసరమైన నిత్యావసరాలను కొనుగోలు చేసి ఇంటి యజమాని సంపాదనలో కొంత పొదుపు చేస్తూ తమ భవిష్యత్ అవసరాలు తీర్చుకుంటున్నారు.

వెలుగుతో ఆర్థిక భరోసా..



చాల కాలంగా ఇంట్లో ఖాళీగా ఉన్నాను. ఏ పని చేయాలన్న ఇంట్లో నుంచి బయటకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రభుత్వం వెలుగుశాఖ ద్వారా ఎస్.కోట కార్యాలయంలో ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. డ్వాక్రా మహిళల ద్వారా తెలుసుకుని అక్కడకు వెళ్లాను. కుట్టులో నెల రోజులు ప్రత్యేక శిక్షణ పొందాను. తర్వాత ప్రభుత్వం అందించిన రుణంతో ఇంట్లోనే మిషన్ పెట్టుకుని చుట్టుపక్కల వారి దుస్తులు కుడుతూ ఆర్థికంగా నిలదొక్కుకున్నాను.

ఎం.స్వాతి, ఎస్.కోట

ఎంతో మంది స్వయంశక్తి పొందారు..



ప్రభుత్వ ఆదేశాలతో వెలుగుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టుశిక్షణ కార్యక్రమం ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. ముఖ్యంగా నియోజక వర్గంలోని 240 మంది మహిళలు నెలరోజులపాటు నేర్చుకున్నారు. ప్రభు త్వం అందించిన రుణంతో 160 మంది మిషన్లు కొనుగోలు చేసి ఇంటి వద్ద కుడుతు సంపాదించుకుంటున్నవారు కొందరైతే, షాపుల్లో పనిచేయడం ద్వారా, సొంతంగా షాపులు పెట్టుకోవడం ద్వారా రూ.200కు మించి సంపాదిస్తున్నారు. ఈకుట్టుశిక్షణ కార్యక్రమం ద్వారా మహిళలు కొంతమేరకు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.

తమటపు అప్పలనాయుడు, వెలుగు ఏపీఎం

అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య

చీపురుపల్లి: స్థానిక రైల్వేస్టేషన్‌లో రైలు కింద పడి కొర్లాన ప్రసాద్ (30) ఆత్మహత్య చేసుకున్నాడు. పలాస రైల్వే జీఆర్పీ హెచ్‌సీ సింహాచలం, మృతుడు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలివి.. పట్టణంలోని రెల్లివీధికి చెందిన ప్రసాద్ మేజర్ పంచాయతీ కాంట్రాక్ట్ ప్రాతిపదిక స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన రెండు నెలలుగా పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతున్నాడు. అప్పటినుంచి మృతుడి భార్య ఆయన విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రసాదకి గతంలో మద్యం వ్యసనం ఉండేది. పచ్చకామెర్ల వల్ల 15 రోజులుగా మద్యానికి దూరంగా ఉన్నాడు. తిరిగి రెండు రోజులనుంచి మళ్లీ తాగడం ప్రారంభించాడు. ఆదివారం రాత్రినుంచి వ్యాధి తీవ్రతతో వింతగా ప్రవర్తించాడు. సోమవారం ఉదయం స్టేషన్‌లో 1వ నెంబర్ ప్లాట్‌పారం మీదుగా వస్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.



మృతుడు ప్రసాద్ (ఫైల్)

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

భోగాపురం: మండల పరిధిలోని జాతీయ రహదారిపై సోమవారం జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీకాకుళం జిల్లా లావేరు గ్రామానికి చెందిన ముంగి రాము బైక్‌పై విశాఖ వైపు వెళ్తున్నాడు. ఆయన భోగాపురం గ్రామం కాళింగ కళ్లాలు వద్ద వచ్చేసరికి బైక అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో గాయపడిన ఆయనను అక్కడే ఉన్న పోలీసులు తక్షణమే స్పందించి చికిత్స నిమిత్తం ఆటోలో స్థానిక సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందేలా చూశారు. అలాగే, విశాఖ వైపు నుంచి శ్రీకాకుళం వైపు బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని రాజాపులోవ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



గాయపడిన రామును ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

జ్వరంతో గిరిజన మహిళ మృతి

పార్వతీపురం టౌన్ : జ్వరంతో బాధపడుతూ స్థానిక ఏరియా ఆసుపత్రి గిరిజన మహిళ మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలివి.. గుమ్మలక్ష్మీపురం మండలం లక్కగూడ గ్రామానికి చెందిన ఎన్.చిన్నమ్మి (37) కొద్ది రోజులుగా జ్వరం, తలనొప్పితో బాధపడుతోంది. రెండు రోజుల క్రితం ఏరియా ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తీసుకువచ్చారు. వైద్య సేవలందుతుండగా సోమవారం ఆమె మృతి చెందింది.

వేధింపులకు వివాహిత బలి?

● అనుమానాస్పద స్థితిలో మృతి ? భర్త, అత్త మామలపై మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు

దత్తిరాజేరు: మండలంలోని చినచామలాపల్లి పంచాయతీ గడబవలసలో సోమవారం బెజవాడ వెంకటలక్ష్మి (29) అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు అందించిన వివరాలివి.. మండల పరిధిలో దత్తి గ్రామానికి చెందిన దన్నాన పైడితల్లి సింహాచలం దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. వీరిలో రెండో సంతానం వెంకటలక్ష్మిని 2015 మార్చి 4న గడబవలసలోని బెజవాడ బంగారమ్మ, చినరాములు దంపతుల కుమారుడు గురునాయుడు ఇచ్చి వివాహం చేశారు. పెళ్లి సమయంలో రూ.4 లక్షలు కట్నం ఇచ్చారు. ఏడాదిపాటు సంసారం సాఫీగా సాగింది. వెంకటలక్ష్మిని పుట్టింటికి కాన్పు కోసం తీసుకెళ్లారు. ఒక కుమారుడు పుట్టాడు. తర్వాత రూ.లక్ష ఇస్తేగాని తమ ఇంటికి తీసుకువెళ్లేదిలేదని అల్లుడు, ఆయన కుటుంబ సభ్యులు వేధించడం ప్రారంభించారు. కుమార్తె జీ వితం బాగుండాలని వారు అడిగిన రూ. లక్ష ఇచ్చినట్లు మృతురాలి తండ్రి తెలిపారు. అయినా తరచూ వేధింపులకు పాల్పతుండటంతో తన కుమార్తె మృతి చెందినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.





విచారిస్తున్న డీఎస్పీ సౌమ్యలత, వెంకటలక్ష్మి మృతదేహం

ఈ విషయమై సోమవారం ఉదయం డీఎస్పీ సౌమ్యలత, తహసీల్దార్ కల్పవల్లి , ఎస్‌ఐ నాయుడు, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో గడబవలసలో శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

మందలింపునకే అఘాయిత్యం: భర్త

వర్షంలో బాబుని ఆదివారం విడచిపెట్టడంతో భార్య లక్ష్మిని మందలించానని, ఈ సమయంలో చిన్నపుర్దణ పడినట్లు భర్త గురునాయుడు చెబుతున్నారు. దీంతో మనస్తాపం చెందిన ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

గురునాయుడుకు వివాహేతర సంబంధాలతో పాటు వరకట్న వేధింపులు తదితర కారణాలతో వెంకటలక్ష్మి ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు ఎస్‌ఐ నాయుడు తెలిపారు. ఈ దిశగా డీఎస్పీ సౌమ్యలత ఆధ్వర్యంలో విచారణ చేపడుతున్నట్లు చెప్పారు.

పశువుల అక్రమ రవాణా నిరోధించండి

● గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లోగిశ

గజపతినగరం రూరల్: పశువుల అక్రమ రవాణా అడ్డుకట్టవేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏపీ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్య క్షుడు లోగిశ రామకృష్ణ కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల శాఖ అధికారులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల విక్రయానికి రైతులు ప్రభుత్వం నుంచి ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నారు. రవాణా చేస్తున్న వ్యాపారులపై దాడులు జరిపి పశు అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఇందుకు మండల కమిటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధ్యక్షులుగా తహసీల్దార్, ఉపాధ్యక్షులుగా ఎంపీడీవో , పశువైద్యాధికారులు ఉంటారన్నారు. ఒడిశాలో చట్టం పక్కాగా అమలు జరుగుతోందని, ఆంధ్రాలో కావడంలేదని ఆయన తెలిపారు. పశువైద్యాధికారుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా రైతులు పశువులను విక్రయాలు జరపాలన్నారు, తహసీల్దార్ బి. శేషగిరిరావు, ఎంపీడీవో కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లోగిశ రామకృష్ణ

ఆరు గ్రామాల్లో అంధకారం

● 15 రోజులుగా నిలిచిన విద్యుత్ సరఫరా

సాలూరు రూరల్: మండలంలో ఆరు గిరిజన గ్రామాల్లో 15 రోజులుగా అంధకారం నెలకొంది. డెన్ఖరాయి పంచాయతీ కేంద్రంతోపాటు దేవడివలస, మర్రివలస, కురుకూటి పంచాయతీ పరిధిలో గంద్రగోయి, సలపరబంద, గొట్టిపాడు గిరిజన గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచింది. గత రెండేళ్లనుంచి ఇదే దుస్థితి నెలకొంటోందని గిరిజనులు వాపోతున్నారు. ఎప్పటికప్పుడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. విద్యుత్ సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

మురుగు కాలువలో పడి ఉద్యోగి దుర్మరణం

● అమరావతిలో విధులు ● విజయనగరంలో సోదరుడిని చూసేందుకు వచ్చి మృత్యువాత

విజయనగరం క్రైం: స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న మురుగు కాలువలో పడి రాజధాని అమరావతిలో పనిచేస్తున్న ఉద్యోగి మృతి చెందారు. టూటౌన్ ఏఎస్‌ఐ రామకృష్ణ అందించిన వివరాలివి.. పట్టణంలోని పూల్‌బాగ్ కాలనీకి చెందిన మంత్రిప్రగడ వరహా వెంకట కామేశ్వరరావు (50) అవివాహితుడు. ఆయన అమరావతి సెక్రటేరియట్‌లోని మైన్స్ అండ్ జియాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాడు. స్థానిక పూల్‌బాగ్‌లో ఆయన సోదరుడు బాపిరాజు మెడికల్ రిప్రజెంటిటివ్‌గా పనిచేస్తూ కుటుంబంతో జీవిస్తున్నారు. బాపిరాజుకు ఇటీవల బైపాస్ సర్జరీ కావడంతో పది రోజులకిందట ఆయనను పరామర్శించేందుకు కామేశ్వరరావు విజయనగరం వచ్చాడు. అయితే, మూడురోజులుగా ఇంటికి రాలేదు. దీంతో బాపిరాజు కుమారుడు ధీరజ్‌కుమార్‌కు ఫోన్ చేసినా ఫలితంలేకపోయింది. కామేశ్వరరావు విధుల నిమిత్తం విజయవాడ వెళ్లి ఉంటాడని భావించారు. ఈలోపు సోమవారం మురుగు కాలువలో కామేశ్వరరావు శవమై తేలాడు. స్థానికులు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించగా ఎస్‌ఐ అశోక్‌కుమార్ ఏఎస్‌ఐ రామకృష్ణ, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని కాలువలో ఉన్న మృతదేహాన్ని మృతదేహాన్ని వెలికితీశారు. ఆయన వద్ద లభించిన ఆధారాల మేరకు అన్నయ్య బాపిరాజుకు సమాచారం అందించారు. మృతుడు శరీరం పూర్తిగా గుర్తు పట్టలేని విధంగా మారింది. దీంతో పూర్తి నిర్ధారణకు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేంద్రాసుపత్రికి తరలించారు. మృతుడు కామేశ్వరరావుకు పిట్స్‌తో పాటు టీబీ ఉన్నట్లు మృతుని అన్నకుమారుడు ధీరజ్‌కుమార్ చెబుతున్నారు. ఫిర్యాదు మేరకు ఏఎస్‌ఐ రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నట్లు చేస్తున్నట్లు ఎస్‌ఐ అశోక్‌కుమార్ చెప్పారు.





వెలికి తీసిన మృతదేహం , మృతుడు కామేశ్వరరావు(ఫైల్)

నంద్యాలలో విజయంపై టీడీపీ ఆనందం

పార్వతీపురం: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు స్వగ్రామంలో మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో చిరంజీవులు కొంతమందికి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు టీడీపీ నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, కూనపురెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.


మిఠాయిలు పంచుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు

వానొచ్చె .. వరదొచ్చే..!

- పెరిగిన వరహాలగెడ్డ ఉధృతి
- వరదనీటిలో శత్రుచర్ల రియల్ ఎస్టేట్, బీఎస్ఎన్ నగర్
- భయాందోళనలో జనశక్తి, గెడ్డవీధి, లోతట్టు ప్రాంతాలు

పార్వతీపురంటౌన్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో కాలనీలు నీటమునిగాయి. కాలనీల్లో రహదారులపై నుంచి వరదనీరు ప్రవహించడంతో నివాసితులకు కష్టాలు తప్పలేదు. శని,ఆదివారాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురవడంతో వరహాలగెడ్డలో వరద ఉధృతి పెరిగింది. 21వ వార్డులోని శత్రుచర్ల రియల్ఎస్టేట్ కాలనీలో వరదనీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వరదనీరు వెళ్లేందుకు కాలువ సదుపాయం లేక పోవడంతో పాటు కాలనీ పైభాగంలో ఉన్న చెరువులు, వరహాల గెడ్డ వరదనీరు శత్రుచర్ల రియల్ ఎస్టేట్ కాలనీలోకి చొచ్చుకురావడంతో నివాసితులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి వీలులేకుండా పోయింది. అలాగే బెలగాం శివారుల్లో ఉన్న బీఎస్ఎన్ నగర్ చుట్టూ వరహాలగెడ్డ వరదనీరు వెళ్లింది. వరహాల గెడ్డలో వరద పెరుగుతుండడంతో లోతట్టు ప్రాంతాల్లో జనశక్తి కాలనీ, ఎస్ఎన్‌పీ శివారువీధి, నివాసితులు వరద తాకిడి ఎప్పుడు తగులుతుందోనని భయపడుతున్నారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖాధికారులు చెబుతుండడంతో లోతట్టు ప్రాంత వాసుల్లో భయం మొదలయ్యింది.


శత్రుచర్ల రియల్ ఎస్టేట్ కాలనీలో వరదనీటిలో వెళ్తున్న ప్రజలు


బీఎస్ఎన్ నగర్‌లో రహదారిపై వరదనీరు

వర్షం కురుస్తునే ఉంది

సోమవారం ఉదయం నుంచి పట్టణంలో వర్షం కురుస్తునే ఉంది. ఆగని వర్షంతో గ్రామాల నుంచి వస్తున్న ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. వర్షం ముంచెత్తడంతో వ్యాపార లావాదేవీలు కొంతవరకు తగ్గాయి.


సోమవారం ఎడతెరిపిలేని వర్షంలో ప్రజలు

గోతులు పూడ్చిన ఆర్అండ్‌బీ సిబ్బంది

కొమరాడ: అంతర్ రాష్ట్ర రహదారిపై గోతులను ఆర్అండ్‌బీ సిబ్బంది సోమవారం పూడ్చారు. ఆదివారం అధ్వానంగా అంతర్ రాష్ట్ర రహదారి అనే కథనాన్ని ఆంధ్రజ్యోతి ప్రచురించింది. దీనికి స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు కొమరాడ సమీపంలో గోతులను కసరా బుగ్గితో పూడ్చివేశారు. అయితే సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు ఈ బుగ్గి కొంతమేరకు కరిగిపోయింది. రాతి బుగ్గి స్థానంలో తారు మిక్సర్‌ను వేస్తే ఇబ్బందులు తొలగుతాయని అన్నారు.


గోతులను పూడ్చేందుకు నీటిని తోడుతున్న సిబ్బంది

ఘనంగా సహస్ర లింగార్చన

పార్వతీపురం టౌన్: పట్టణంలోని శ్రీసర్వమంగళాదేవి పీఠంలో లోక కల్యాణార్థం చేపడుతున్న హోమ సహస్ర చండీయాగంలో భాగంగా సోమవారం పీఠాధిపతి మురపాక కాళిదాసుశర్మ వేదమంత్రాల మధ్య యజ్ఞకర్త మలిచేటి రాజీవ్‌రెడ్డి కుటుంబ సభ్యులు సహస్ర లింగార్చన నిర్వహించారు. ఉదయం యజ్ఞశాలలో విఘ్నేశ్వర పూజ, కుండ మండప విహరణ చేశారు. అమ్మవారికి అభిషేకాలు, సహస్ర నామార్చనలు, చండీసప్తశతీ, అరుణ, సౌర, త్రిచపూర్వక సూర్య నమస్కారాలు, మన్యుసూక్త, సుదర్శన పారాయణాలను రుత్వికులు చేయించారు. సాయంత్రం మన్యు సూక్తంతో పాటు రుద్ర, సుదర్శన హోమాలు, అష్టదిగ్బలి, మంత్ర పుష్ప స్వస్తి వాచనాలు కాళిదాసు చేయించారు.


అమ్మవారి అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్న రుత్వికులు

శ్రీకామేశ్వరీ పీఠాధిపతి ప్రత్యేక పూజలు

హోమ సహస్ర చండీయాగానికి దువ్వాడ శ్రీకామేశ్వరీ పీఠాధిపతి జాడ జగదీష్‌శర్మ అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి వైభవం, భగవద్గీత విష్టత, నాడీ జ్యోతిష్యంపై భక్తులకు తెలియజేశారు. సాయంత్రం యజ్ఞశాల వేదిక వద్ద ఉత్తరాంధ్ర సా.దు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసనందా సరస్వతీ భాగవతం, యజ్ఞ ఫలాల విష్టత, పూర్ణాహుతి విశిష్టతను వివరించారు. అలాగే రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేదగణిత ఉచిత శిక్షణ శిబిరాన్ని యజ్ఞకర్త రాజీవ్‌రెడ్డి ప్రారంభం చారు.

అప్రమత్తంగా ఉండండి

బాసంగి (జియ్యమ్మవలస): ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఏఎన్ఎంలందరూ గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని జియ్యమ్మవలస పీహెచ్‌సీ వైద్యాధికారి జి.శిరీష ఆదేశించారు. ఆదివారం రాత్రి భారీ వర్షం నేపథ్యంలో బాసంగిలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎంపీడీవో శ్యామ్‌సుందర్ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శిరీష మాట్లాడుతూ ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు.


వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

తెలుగుదేశం వైపే ప్రజలు ఉన్నారు


- ఎమ్మెల్సీ జగదీష్

పార్వతీపురం: ప్రజలు ఎంతో న్యాయ నిర్ణేతలని నంద్యాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి ముఖ్యమంత్రికి అండగా నిలిచారని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల ఫలితం అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ వైసీపీ నాయకుడు జగన్ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేశారని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని సాధిస్తుందని, దానికి ఉదాహరణ నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ అభివృద్ధికే ప్రజలు ఓటు వేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, వైస్ ఛైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ, మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దొగ్గ మోహన్, టీడీపీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు పాల్గొన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్

మరుగుదొడ్లు లేనివారిని గుర్తించండి

కొమరాడ: గ్రామాల్లో మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఈవోపీఆర్డీ కేకే వర్మ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 3వ విడతలో అన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నది లక్ష్యమన్నారు. కార్యదర్శులు గ్రామాల్లో అర్హుల జాబితాను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ నవీన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఈవోపీఆర్డీ వర్మ

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో సోమవారం వరకు బుక్ చేసుకున్న జియ్యమ్మవలస మండలం, గరుగుబిల్లి మండలం రావివలస, పార్వతీపురం మండలం కృష్ణపల్లి, పట్టణ వినియోగదారులకు సోమవారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయ దలచిన వారు 9666023456 నెంబ్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్‌లైన్ 08963- 221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్: ఆనందో-బ్రహ్మ
పద్మశ్రీ --------- జయ జానకీ నాయక
సౌందర్య ------ నేనే రాజు నేనే మంత్రి

ట్రైసైకిళ్ల పంపిణీ

పార్వతీపురం: స్థానిక వైటీసీలో కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు సోమవారం వికలాంగులకు ట్రైసైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వికలాంగులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న యువత విమానశాఖలో ఉద్యగవ కాశాలు కల్పించాలని కోరారు. జిల్లాలో నిర్మిస్తున్న భోగాపురం ఎయిర్ పోర్టులో ఉపాధి కల్పించాలని కోరగా ప్రతిభ చూపిస్తే ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్, ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ వైటీసీలో ఉపాధి అవకాశాల కోసం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలపై మంత్రికి వివరించారు.

పార్వతీపురంలోని సత్యనారాయణస్వామి ఆలయం వద్ద మంత్రి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, ఛైర్‌పర్సన్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, వైస్ ఛైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి అశోక్ గజపతిరాజు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పార్వతీపురం: ఎమ్మార్ నగరంలో ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. కవిటిభద్రకి చెందిన చిలకల మనోజ్‌కుమార్, గంటా మనోజ్ కుమార్ పార్వతీపురం నుంచి కవిటిభద్ర వెళుతుండగా ఆటో ఎదురుగా వచ్చి ఢీకొంది. ఎస్ఐ ఫక్రుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రబ్బరు డ్యాముకు వరద నీరు

కొమరాడ: ఒడిశాలో కురుస్తున్న భారీ వర్షాలకు జంఝావతి నదికి వరద నీరు వచ్చి చేరుతుంది. సోమవారం ఉదయానికి జంఝావతి రబ్బరు డ్యాముకు వరద నీరు వచ్చింది. వచ్చిన నీటిని యథాతథంగా నదిలోకి విడిచిపెట్టారు.

ముమ్మరంగా వరి నాట్లు

• పంట పొలాల్లో రైతులు బిజీ • కూలీల కొరత

సీతానగరం: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో వరినాట్లు జోరందుకున్నాయి. పొలం పనుల్లో రైతులంతా బిజీగా ఉన్నారు. రెండు నెలలగా సరైన వర్షాలు లేకపోవడంతో ఈ ఏడాది వరినాట్లపై రైతుల ఆశలు సన్నగిల్లాయి. వరినారు పోసి దాదాపు 70 రోజులు కావస్తున్నా ఆశించిన మేర వర్షాలు కురవలేదు. వరినారు కూడా ముదిరిపోయిందని రైతులు వరిపంటపై ఆశలు వదులుకున్నారు. మూడు రోజులగా మండలంలో భారీ వర్షాలు కురవడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. ఈ ఏడాది మండలంలోని 6,244 హెక్టార్లలో వరి సాగుకు రైతులు సిద్ధపడ్డారు. వెంగళరాయసాగర్, సీతానగరం ఆనకట్ట కాలువ పరిధిలో వరినాట్లు పూర్తికావచ్చాయి. మిగిలిన గ్రామాల్లో వర్షాధారంపైనే వరిపంటను సాగుచేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రంగంపేట, అప్పయ్యపేట, గుచ్చిమి, జోగింపేట, మరిపివలస, సూరంపేట, నిడగల్లు, ఇప్పలవలస తదితర గ్రామాల్లో పొలాల్లో నీరు చేరింది. ఒకేసారి గ్రామాల్లో వరినాట్లు వేయడంతో కూలీల కొరత ఏర్పడింది. 70 నుంచి 60 రోజుల వరినారును నాట్లు వేయడంతో దమ్ములోనే ఎకరాకు 40 నుంచి 50 కేజీల వరకు డీఏపీ లేదా ఇతర కాంప్లెక్సు ఎరువులను వేయాలని వ్యవసాయాధికారి ఉమామహేశ్వరనాయుడు రైతులకు తెలియజేశారు. జిప్సం, జింకు, రైతులకు అందుబాటులో ఉంచామన్నారు.



దమ్ము చేస్తున్న దృశ్యం

ఘనంగా సహస్ర లింగార్చన

బలిజిపేట: స్థానిక మెట్టవీధి కాలనీలో శ్రీలక్ష్మీ మహాగణపతి మంటపం వద్ద సోమవారం సహస్ర లింగార్చన నిర్వహించారు. మెట్టవీధిలో వినాయక మంటపంలో వేదపండితులు కుడుకుళ్ల రవిశాస్త్రి ఆధ్వర్యంలో 1111 లింగాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పలగర, వెంగాపురం గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు.



సహస్ర లింగార్చన పూజలు చేస్తున్న భక్తులు

త్రుటిలో తప్పిన ప్రమాదం

బలిజిపేట: చాకరాపల్లిలో సోమవారం ఉదయం గ్యాస్ లీకై పెనుప్రమాదం తప్పింది. గ్రామానికి చెందిన జి.గోవిందరావు ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ బండ నుంచి గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో కుటుంబ సభ్యులంతా బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో ఫ్రిజ్, ఇంటి సామగ్రితో పాటు సుమారు రూ.5 వేల ఆస్తినష్టం సంభవించిందని అంచనా. సకాలంలో స్థానికులు స్పందించి మంటలను అదుపు చేసి గ్యాస్ బండను తొలగించారు. దీంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.



గ్యాస్ లీకైన బండ

చెరకు రైతుల వారసులు దరఖాస్తు చేసుకోండి

జామి: భీమసింగి చక్కెర కర్మాగార పరిధిలోని రైతుల వారసులు చెల్లింపులకు దరఖాస్తు చేసుకోవాలని ఎండీ నారాయణరావు తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కర్మాగారం అభివృద్ధికి రైతులు టన్నుకు రూ.50 చెల్లించారన్నారు. వీరిలో ఎవరైనా మరణిస్తే, వారి వారసులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ఖాతాకు డబ్బులు జమ చేస్తామని చెప్పారు.

మిలీనియం మార్చ్ విజయవంతం చేయండి

శృంగవరపుకోట: సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించే మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు గొల్లు సూరి బాబు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన ఎంఆర్‌సీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఉద్యమానికి సంఘాలకతీతంగా కదలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు చుక్క మధుమోహన్, రంధి అప్పారావు, తమటపు అప్పారావు, బి.సత్యారావు, మహేష్, కోటరావు, సీతారాం,రాజ్యలక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గొల్లు సూరిబాబు

పొంచి ఉన్న వరద ముప్పు

• ముంపు పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

పార్వతీపురం: మండలంలో ఆది, సోమవారాల్లో కురిసిన వర్షాలతో వరద ముప్పు తీవ్రంగా ఏర్పడింది. పుట్టూరు, తాళ్లబురిడి, బందలుప్పి, చినబొండపల్లి, నర్సిపురం, ఎమ్మార్ నగరం, ములగ, డోకిశీల, తదితర గ్రామాల పరిధిలో వందలాది ఎకరాల వరి పంట ముంపునకు గురయ్యాయి. సాకిగెడ్డ పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. పులిగుమ్మి, లచ్చిరాజు పేట సమీపంలో సాకిగెడ్డ వంతెన పైనుంచి వరద నీరు ప్రవహించి పుట్టూరు, పులిగుమ్మి ప్రాంతాల్లో గల వరి పంట ముంపునకు గురయ్యింది. జీపుపై చెట్టు పడింది. అయితే అదృష్ట వశాత్తు ఎటువంటి ప్రమాదం జరగలేదు. తాళ్లబురిడి, ములగ మధ్య సాకిగెడ్డ వంతెన పూర్తిగా కొట్టుకుపోయింది. జమదాల, కృష్ణపల్లి పంచాయతీల పరిధిలో అనేక పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. వరద తాకిన ప్రాంతాలను ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. తహసీల్దార్ రఫీ వరద ఉధృతిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తామని చెప్పారు. చినబొండపల్లి లో ఒక ఇంటి గోడ కూలిపోయింది. మండలంలో వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి కనిపిస్తోంది.



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు



జీపుపై పడిన చెట్టును తొలగిస్తున్న దృశ్యం



చినబొండపల్లిలో గోడ కూలిన దృశ్యం

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

బలిజిపేట: గంగాడ ఎస్సీ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీవాసులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. కాలనీలో రహదారి సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాలనీలో అపారిశుద్ధ్యంలోపం కారణంగా అంటురోగాలు ప్రబలుతున్నాయని తాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నామని మహిళలు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఆందోళనకు దిగాల్సి వచ్చిందన్నారు. అనంతరం తహసీల్దార్ బీవీ లక్ష్మి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వై.మన్మథరావు, రాము పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న దృశ్యం

విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయండి

చీపురుపల్లి: వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని రైతులు ఆర్ఈసీఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడుని కోరారు. సోమవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో ఛైర్మన్ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలపై వినతులు అందించారు. గుర్ల మండలం రౌతుపేట గ్రామానికి చెందిన 40 మంది రైతులు వ్యవసాయ పంపుసెట్లు మంజూరు చేయాలని, సోమలింగాపురం గ్రామం లో 18 వ్యవసాయ పంపుసెట్లకు లోఓల్టేజ్ సమస్య వేధిస్తుందని, ఇక్కడ అదనంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు.

గాదెల మర్రివలస గ్రామంలో ఇటీవల విద్యుత్ విద్యుత్ షాక్‌తో చౌదరి పాపయ్య మరణించాడు. నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు విన్నవించారు. అనంతరం ఛైర్మన్ రామచంద్రుడు మాట్లాడుతూ, ఎన్టీఆర్ జలసిరి పథకం కింద ఇప్పటికే వ్యవసాయ పంపుసెట్లు మంజూరు చేశామని, అర్హులందరికీ పంపు సెట్లు ఇస్తామని తెలిపారు. లోఓల్టేజ్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టమని, అవసరమైన చోట్ల అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఛైర్మన్ రామచంద్రుడు

ఒడిశా

నేడు క్రీడా దినోత్సవం

పర్లాకిమిడి: గజపతి మైదానంలో క్రీడా దినోత్సవం పురస్కరిం చుకొని మంగళ వారం ఉదయం ఎనిమిది గంటలకు పలు కార్యక్రమాలను కలెక్టర్ సుదామ్సమోహన్ శామల్ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా పలు క్రీడల్లో క్రీడాకారులు నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు.

తెలుగుభాషా దినోత్సవం....

పర్లాకిమిడిలోని బాలసదన్ స్కూల్ పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం పురస్కరించుకొని గిడుగు రామమూర్తి సంస్మరణార్థం మంగళవారం సాయంత్రం ఐదుగంటలకు కళాంజలి సంస్థ సాహిత్యకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సాహిత్యప్రియులు పాల్గొని విజయవంతం చేయాలని కళాంజలి సంస్థ అధ్యక్షుడు బీవీ రమణ మూర్తి కోరారు.

31న కేంద్ర మంత్రి పర్యటన

గజపతి జిల్లాలో ఈనెల 31న కేంద్ర మంత్రి జుయల్‌వరంపర్యటించనున్నారు.ఈ సందర్భంగా పర్లాకిమిడిలోని ఆంధ్రాబ్యాంకు శిక్షణ కార్యాలయంలో జరిగే సంకల్పసిద్ధి కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ నాయకుడుగద్దె వెంకటరమణ తెలిపారు. కాగా మంగళవారం ఆర్.ఉదయగిరిలో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నామని, ఈ సందర్భంగా జిల్లాలో గల సమస్యలపై చర్చించనున్నామని పేర్కొన్నారు.

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 50 వినతులు

పర్లాకిమిడి:మోహన సమితి అంతరాబ గ్రామంలో సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌కు 50 వినతులు అందాయి.ఈ సందర్భంగా గిరిజన రైతులు సమస్యలపై వినతులు అందించారు.ప్రధానంగా మహారాజ కేంద్రంలో వైద్యులు ఉండడంలేదని పలు వురు ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్పీ మహ్మద్‌ఇంతియాజ్‌అలం పాల్గొన్నారు.

బాడీబిల్డింగ్‌లో సత్తాచాటిన రాజేష్‌బాబు

పర్లాకిమిడి:దక్షిణకొరియాలోసియోల్ సిటీ లో ఇటీవల జరిగిన మిస్టర్ ఆసియా -2017 బాడీబిల్డింగ్ పోటీల్లో ఒడిశా రాష్ట్రానికి చెందిన రాజేష్‌బాబుఆచారి ఆరోస్థానంలో నిలిచి సత్తాచాటాడు. రాజేష్‌బాబు 60 కిలోల విభాగంలో పాల్గొన్నాడు..

పర్లాకిమిడిలో కుండపోత వర్షం



పొంగిపొర్లుతున్న గుమ్మగెడ్డ

● జలమయమైన రోడ్లు
● నీటమునిగిన సీతసాగరం, రాణిపేట పంటపొలాలు



పర్లాకిమిడిలో రోడ్డుపై నీరు చేరడంతో అవస్థలు పడుతున్న వాహనచోదకులు

పర్లాకిమిడి:పర్లాకిమిడి పట్టణంలో ఆదివారం రాత్రి కుండపోత వర్షం కురడంతో రోడ్లు జలమయమయ్యాయి. 5, 6వ వార్డుల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు అవస్థలకు గురయ్యారు. ఆదివారం రాత్రి ఎనిమిది గంటల నుంచి రెండున్నర గంటలపాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి గొమ్మగెడ్డలో భారీగా నీరుచేరింది. దీంతో సీతసాగరం, రాణిపేట పంచాయతీల పరిధిలోగల పంటపొలాలు నీటమునిగాయి.దీంతో భారీగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నిలిచిపోయిన రాకపోకలకు

పర్లాకిమిడిలో భారీవర్షానికి రోడ్డుపై నీరు పారడంతో పాతపట్నం, హిర మండలం వైపు రాకపోకలు నిలిచాయి.పలు పాఠశాలలు, ఆసుపత్రులకు ప్రధానరహదారి కావడంతో ప్రజలు వెళ్లేందుకు ఇబ్బందులకు గురయ్యారు.

ఇంగ్లీష్‌పేట రహదారికి గండి

గుసాని సమితి పరిధిలో గల ఇంగ్లీష్‌పేట వద్ద గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి గండిపడింది. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనులపై వెళ్లే ప్రజలు రాకపోకలకు అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు. తక్షణమే గండి పూడ్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కొట్టుకువచ్చిన మృతదేహం

భారీ వర్షానికి గుమ్మగెడ్డ, రాణిపేట గెడ్డలు పొంగిపొర్లడంతో గుర్తుతెలియని మృతిదేహం కొట్టుకొచ్చింది. ఈ మేరకు పర్లాకిమిడి పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. శవపంచనామా నిర్వహించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గెడ్డలో కొట్టుకువచ్చిన మృతదేహం



కొట్టుకుపోయిన రహదారి

కదంతొక్కిన విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు

● సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ ● రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ కాశీ మధుబాబు



వేదికపై సంఘీభావం తెలుపుతున్న నాయకులు

సీతమ్మధార (విశాఖపట్నం), ఆగస్టు 28: ఏళ్లతరబడి వేధిస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు కదంతొక్కారు. రాష్ట్రవ్యాప్తంగా జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌లలో విద్యుత్ సంస్థలలో గత 20 ఏళ్లగా విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరందరికీ తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా సంస్థలో విలీనం చేసి, మూడో పార్టీ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేసి రెగ్యులరైజ్ చేయాలని విద్యుత్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పి.కాశీమధుబాబు డిమాండ్ చేశారు. ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాల కాంట్రాక్టు ఉద్యోగులు సుమారు 1,200 మందితో విశాఖలోని కళాభారతి ఆడిటోరియంలో భారీ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాశీ మధుబాబు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగులు అతి తక్కువ వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారని, విధి నిర్వహణలో విద్యుదాఘాతానికి గురై మరణిస్తే ఆ కార్మిక కుటుంబం జీవనాధారాన్ని కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదని విమర్శించారు.

విద్యుత్ శాఖ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు పోలాకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ద్వారా ప్రజల ఇళ్లల్లో నిరంతరం విద్యుత్ వెలుగులు నింపుతున్నా కాంట్రాక్టు కార్మికుల ఇళ్లు మా త్రం చీకటిలోనే మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. అనంతరం కార్మికులంతా కళాభారతి ఆడిటోరియం నుంచి ర్యాలీగా బయలుదేరి సత్యం జంక్షన్, గురుద్వార కూడలి మీదుగా సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయానికి చేరుకుని అక్కడే బైఠాయించారు. ఈపీడీసీఎల్ డైరెక్టర్లు శేషుకుమార్, టీవీఎస్ చంద్రశేఖర్ కార్మికుల వద్దకు వచ్చి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిటీ నాయకులు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రాజేశ్వరరావు, పడాల రమణ, జె.కృష్ణమూర్తి, వామనమూర్తి, కె.జగదీశ్‌కుమార్, ఎ.వాసు, ఎన్.చంద్రశేర్, జి.ప్రవీణ్, ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలకు రెఫరెండమ్

● మంత్రి గంటా ● అభివృద్ధి నిరోధకులకు ప్రజలే బుద్ధి చెప్పారు : పరకాల



విలేఖర్లతో మాట్లాడుతున్న మంత్రి గంటా

(విజయయనగరం-ఆంధ్రజ్యోతి)

నంద్యాల ఉప ఎన్నికలు రానున్న ఎన్నికలకు రెఫరెండమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం విజయనగరం వచ్చిన మంత్రి విలేఖర్లతో మాట్లాడారు. ఎన్నికల హామీలను నెరవేర్చడం, సమర్థవంతమైన పాలన అందిస్తున్న కారణంగానే నంద్యాల ఉప ఎన్నికలో ఘన విజయం సాధించామన్నారు. ఈ ఎన్నికలే తాము వచ్చే ఎన్నికలకు రెఫరెండమని మంత్రి వెల్లడించారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం సాధించిన విజయమే ప్రస్తుత ఎన్నికల ఫలితమని చెప్పారు. త్వరలో జరగనున్న కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా విజయదుందుభి మోగిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. 2019 సాధారణ ఎన్నికల్లో 175 అసెంబ్లీ సీట్లు సాధించి వచ్చే ఎన్నికల్లో వైసీపీ తుడిచిపెట్టుకుపోయేలా చేస్తామన్నారు. ఈ ఎన్నిక ఫలితం అభివృద్ధికి పట్టం... విధ్వంసానికి చెంపపెట్టని తెలిపారు. 14 రోజుల పాటు నంద్యాలలో జగన్ తిష్ట వేసినా భారీ మెజార్టీతో విజయం సాధించామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధికోసం దార్శనికత గల వ్యక్తని ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ అన్నారు. అభివృద్ధి నిరోధక శక్తులకు నంద్యాల ఓటర్లు గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా మిగలడం కష్టమేనని తెలిపారు. రాజ్యాంగ బద్ధమైన హోదాలో ఉన్న వ్యక్తి, కోట్లాది మంది ప్రతినిధి పట్ల అవాకులు చెవకులు కూయటంతో ప్రజలు మరింత విసుగు చెందారని చెప్పారు. విలేఖర్ల సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యే గీత, ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు చిన్నంనాయుడు తదితరులు ఉన్నారు.

పదోన్నతి పొందిన డీటీలకు పోస్టింగ్

కలెక్టరేట్ : రెవెన్యూ శాఖలో పదోన్నతి పొందిన ఏడుగురు డిప్యూటీ తహసీల్దార్లకు పోస్టింగ్‌లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ ఆసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న వీరికి గత నెలరోజులు క్రితం పదోన్నతులు కల్పించారు. ఎట్టకేలకు సోమవారం రాత్రి జేసీ లఠ్కర్ ఆధ్వర్యంలో వీరికి కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు ఇచ్చారు. అలాగే 17 మంది వీఆర్‌ఏలకు వీఆర్‌వోలుగా పదోన్నతులు కల్పించి పోస్టింగ్‌లు ఇచ్చినట్లు తెలిసింది. డిటిలుగా పోస్టింగ్‌లు పొందిన కె. హరికిరణ్‌కు నెల్లిమర్ల హెచ్‌డిటిగా, ఎం.ఉమకు ఎస్‌కోట సీఎస్‌డిటి, వై కిరణ్‌కుమార్‌కు కొమరాడ సీఎస్‌డిటిగా, వి.నాగేశ్వరరావుకు సాలూరు ఎన్నికల డిటి, కె. నాగేశ్వరరావుకు పాచిపెంట హెచ్‌డిటిగా, గిరిబాబుకు తెర్లాం సీఎస్‌డిటిగా, ఉమకు వేపాడ హెచ్‌డిటిలుగా పోస్టింగ్‌లు ఇచ్చినట్లు తెలిసింది. ఓ.శ్రీనివాసరావుకు గజపతినగరం సీఎస్‌డిటిగా పోస్టింగ్ ఇచ్చారు. ఎం.ఉమ, వై.కిరణ్‌కుమార్‌లను డిప్యూటేషన్‌పై బాధ్యత అప్పగించినట్లు సమాచారం.

ఉద్యానవన కళాశాలలో రెండో బ్యాచ్‌కు ప్రవేశాలు

ఉల్లిభద్ర (గరుగుబిల్లి) : ఉద్యానవన కళాశాలలో రెండవ బ్యాచ్ ప్రవేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 17 నుంచి 23వరకు గుంటూరులో నిర్వహించిన కౌన్సెలింగ్‌లో అర్హత పొందిన 23 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉల్లిభద్రలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన కళాశాలకు కేటాయించారని అసోసియేషన్ డీన్ డాక్టర్ బి.ప్రసన్నకుమార్ తెలిపారు. కళాశాల ప్రారంభంలో మొదటి బ్యాచ్ 52 మందికి గతంలో ప్రవేశాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండవ ధపా మొత్తంపై 59 మందికి ఈ ప్రాంతంలో కేటాయించారన్నారు. మొదటి ధపాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ కులాలకు చెందిన వారికి ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. అలాగే నాన్ లోకల్ కింద తెలంగాణా నుంచి ముగ్గురికి కేటాయించారన్నారు. అలాగే డిప్లమా చేసిన 9 మందికి సీట్లు కేటాయింపు జరిగిందన్నారు. కౌన్సెలింగ్‌లో అర్హత పొందిన వారికి మంగళవారం వరకు ప్రవేశాలు కల్పించామన్నారు. తర్వాత బ్యాచ్‌కు మరోధపా ప్రవేశం ఉంటుందన్నారు. మొత్తం పూర్తయితే కళాశాలలో సంఖ్య 111కు చేరుతుందన్నారు. నూతనంగా చేరిన వారికి వసతి కేటాయింపు చేశామన్నారు. ఈ సందర్భంగా ప్రవేశానికై వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవసరమైన సూచనలను డాక్టర్ ప్రసన్నకుమార్ అందించారు. ఉపాధి అవకాశాలు అధికంగాఉన్న ఉద్యానవనంలో ప్రతిభ కనపర్చి తగిన గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ వి.గోవర్ధనరావు, డాక్టర్ హిమబిందు, ఆదిత్య కృష్ణ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్ల అక్రమాలపై ..

విచారణ చేయండి

●గ్రీవెన్స్‌లో విన్నవించుకున్న అర్జీదారులు ● వినతులు స్వీకరించిన డీఆర్‌వో రాజ్‌కుమార్



వినతులు స్వీకరిస్తున్న డీఆర్‌వో రాజకుమార్

కలెక్టరేట్ : మరుగుదొడ్ల నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేయాలని వేపాడ మండలం బల్లంకి గ్రామానికి చెందిన కె.పరదేశినాయుడు, నాగళ్ల చారి, గొర్లె ముత్యాలు తదితరులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. 520 మరుగుదొడ్లకు 250 మాత్రమే నిర్మించారని, కానీ పూర్తిస్థాయిలో బిల్లులు కాజేశారని వారు డీఆర్‌వో దృష్టికి తీసుకువచ్చారు.

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌కు వచ్చిన వినతులను డీఆర్‌వో ఆర్ఎస్ రాజ్‌కుమార్ స్వీకరించారు. వీటిని పరిశీలించి, ఆయా శాఖ అధికారులుకు అందజేశారు.

ఉపాధి కల్పించండి ..

విజయనగరంలో 1000 కుటుంబాలు పశుమాంసం విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాయి. రెండు నెలల నుంచి ఈ విక్రయాలు నిలిపివేశారు. దీంతో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. జీవనోపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. వీరికి ఉపాధి కల్పించాలని కేపీపీఎస్, ఆవాజ్ సంఘాల సభ్యులు ఉమర్, ఆనంద్ తదితరులు కోరారు.

రుణ రాయితీ విడుదల చేయాలి..

బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసినా, రాయితీని విడుదల చేయలేదు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని విజయనగరానికి చెందిన శ్రీనివాస్ విశ్వబ్రహ్మన, నల్లమారమ్మ సంఘాలకు చెందిన సభ్యులు లక్ష్మ చారి, చంద్రరావు విన్నవించారు.

భూ ఆక్రమణపై చర్యలు చేపట్టండి ..

తన భూమిలో అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటారు. దీనిపై వారిని నిలదీస్తే ఈ భూమి రిజర్వాయర్ ఫారెస్టు ఏరియా పరిధిలోదని చెబుతున్నారు. తక్షణమే దీనిపై చర్యలు చేపట్టాలని గజపతినగరానికి చెందిన రావాడ పాపమ్మ కోరింది.

మూడు చక్రాల వాహనాలు మంజూరు చేయరూ..

విజయనగరంలోని దివ్యాంగులకు మూడు చక్రాల బ్యాటరీ వాహనాలు మంజూరు చేయాలని బీజేపీ నేత పి.సంతోష్‌కుమార్ విన్నవించారు.

కనీస వేతనాలు ఇవ్వాలి..

మధ్యాహ్నం భోజన ఏజెన్సీ సభ్యులుకు 151 జీవో ప్రకారం జీతాలు పెంచాలి. పెరిగిన ధరలకనుగుణంగా మెస్ చార్జీలు పెంచలేదు. ప్రతి పాఠశాలలో వంటశాలలను ఏర్పాటు చేయాలి. రాజకీయ ఒత్తిడి తగ్గించాలని ఏఐటీయూసీ సభ్యులు పి.లక్ష్మి, జయలక్ష్మి తదితరులు మొర పెట్టుకున్నారు.

వీఆర్‌ఏ సక్రమంగా పనిచేయట్లేదు..

వీఆర్ఏ) సక్రమంగా పని చేయట్లేదు. తమకు ఏ సమాచారం ఇవ్వకుండా ఆమె ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. తనను పట్టించుకోవడం లేదని గంట్యాడ మండలం చంద్రంపేట సర్పంచ్ చలుమూరి రమణమ్మ మొరపెట్టుకుంది.

చెరువు గర్భం ఆక్రమించారు..

గ్రామ పరిధిలోని చాకలిబంద చెరువు గర్భాన్ని కొందరు ఆక్రమించుకున్నారు. ఈ విషయం మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. తక్షణమే చర్యలు తీసుకోవాలని గంట్యాడ మండలం నరవ గ్రామానికి చెందిన నరవ సన్యాసిరావు విన్నవించారు.



ఏఎంసీ చైర్మన్ కర్రోతు సత్యనారాయణను సన్మానిస్తున్న నేతలు

కష్టపడితే

పార్టీ గుర్తిస్తుంది

●ఎమ్మెల్యే పతివాడ
● ఘనంగా కర్రోతు ప్రమాణ స్వీకారం
● భారీగా తరలి వచ్చిన జనం

భోగాపురం: పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను టీడీపీ తప్పక గుర్తిస్తుందని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. సోమవారం భోగాపురంలో నిర్వహించిన పూసపాటిరేగ ఏఎంసీ చైర్మన్ కర్రోతు సత్యనారాయణ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడితే ఫలితం వస్తుందని, దీనికి సత్యనారాయణే ఉదాహరణ అన్నారు. సత్యనారాయణ సేవలను గుర్తించి పార్టీ ఈ అవకాశం కల్పించిందన్నారు. ఎంపీపీ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రజలకు సేవ చేస్తుండాలని, అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలన్నారు. బొబ్బిలి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బేబీనాయన మాట్లాడుతూ టీడీపీ ప్రజలకు ఉపయోగపడే మంచి పథకాలను ప్రవేశ పెడుతోందని, దీంతో రోజురోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. ఏఎంసీ చైర్మన్ కర్రోతు సత్యనారాయణ మాట్లాడుతూ తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం శ్రమిస్తానన్నారు. పూసపాటిరేగ ఏఎంసీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానన్నారు. అంతకు ముందు ఏఎంసీ చైర్మన్, నూతన కమిటీ సభ్యులతో మార్కెటింగ్ శాఖ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పలువురు సత్యనారాయణను పూలమాలలు, గజమాలలు, బొకేలు, దుశ్శాలువాలతో సన్మానించారు. ఉదయం నుంచి ఎడతెరిపిలేని వర్షం పడుతున్నా లెక్క చేయకుండా కర్రోతు ప్రమాణ స్వీకారానికి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా హాజరై అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో భోగాపురం, డెంకాడ ఎంపీపీలు కర్రోతు బంగార్రాజు, చంద్రశేఖర్, జడ్పీటీసీ సభ్యుడు పడాల రాజేశ్వరి, నెల్లిమర్ల, డెంకాడ మండల కమిటీల అధ్యక్షులు గేదెల రాజారావు, పల్లె భాస్కరరావు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు కాగితాల సత్యనారాయణ, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పతివాడ తమ్మినాయుడు, తెలుగు యువత మండల అధ్యక్షుడు నీలాపు అప్పలరామిరెడ్డి, గుడివాడ ఎంపీటీసీ సభ్యుడు దాసరి అప్పలస్వామి, పతివాడ అప్పలనాయుడు, పడాల శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ బడె నాయుడు, పైల రాము, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శిరపు శ్రీను, బీసీ సెల్ అధ్యక్షుడు ఎర్రప్పన్న రెడ్డి, ఏవీ సుబ్బారావు, చింతపల్లి శ్రీనివాసరావు, కర్రోతు విజయ్, చింతపల్లి రామకృష్ణ, కర్రోతు రామనాయుడు, పతివాడ వెంకటరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

● ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ



గిరిజనుల సమస్యలు తెలుసుకుంటున్న పీవో లక్ష్మీశ

పార్వతీపురం : గ్రీవెన్స్‌లో అందుతున్న వినతులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ అన్నారు. సోమవారం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో పీవో.. గ్రీవెన్స్ చేపట్టారు.

వినతులివే..

● తనకు అటెండర్ ఉద్యోగం ఇప్పించాలని వైఎస్ వలసకు చెందిన ఎం.సునీత పీవోను కోరారు.

● జియ్యమ్మవలస మండలం శిఖబడి గ్రామానికి చెందిన బి.శ్రీరాములు ఆటో మంజూరు చేయాలని విన్నవించారు.

● జియ్యమ్మవలస గ్రామానికి చెందిన చీడి ముత్యాలరావు తనకు ఆటో మంజూరు చేయాలని మొరపెట్టుకున్నారు.

● కొమరాడ మండలం వన్నాం పంచాయతీ ఈదులవలసకు చెందిన పి.రాము, తదితరులు కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని కోరారు.

● పాచిపెంట మండలం గొట్టూరు పంచాయతీ జి.గొట్టూరుకు చెందిన రాజు, తదితరులు తాగునీటి ట్యాంకును, విద్యుత్ సౌకర్యం కల్పించాలని విన్నవించారు.

● సాలూరు మండలం కురుకుటి పంచాయతీ దళాయివలసకు చెందిన కె.నాగేశ్వరరావు పిండి మిల్లు మంజూరు చేయాలని కోరారు. ● కార్యక్రమంలో ఏపీవో ప్రభాకరరావు, ఈఈ కుమార్ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

●పోలీసు అధికారులకు ఎస్పీ పాలరాజు ఆదేశం
●గ్రీవెన్స్‌కు 15 వినతులు



ఫిర్యాదుదారుడిని విచారిస్తున్న ఎస్పీ పాలరాజు

విజయనగరం క్రైం : గ్రీవెన్స్ సెల్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఎస్పీ జి.పాలరాజు పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్సు సెల్ నిర్వహించారు. 15 ఫిర్యాదులు స్వీకరించారు.

● తనను, భర్తను .. అత్త, ఆడపడుచు వేధిస్తున్నారని, ఆస్తిలో హక్కు ఇవ్వమని, ఇంటిని ఖాళీ చేయమని బెదిరిస్తున్నారని, దీనిపై చాలాసార్లు డెంకాడ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, ఈ విషయంలో తగిన న్యాయం చేయాలని డెంకాడ మండలం మోద వలసకు చెందిన సరోజిని విన్నవించుకున్నారు.

● కృష్ణశ్రీనివాస్ అనే వ్యక్తి నుంచి రూ.11 లక్షలకు ఇల్లు కొనుగోలు చేశానని, రిజిస్ట్రేషన్ అనంతరం తన వద్ద నుంచి రూ.30వేలు ఇన్ కంటాక్స్ రూపంలో వసూలు చేసి మోసగించారని విజయ నగరానికి చెందిన ప్రకాశరావు ఫిర్యాదు చేశారు.

● విజయనగరానికి అప్పలరాజు.. కంప్యూటర్ ప్రాజెక్టు వర్కు అప్పగిస్తానని, తమ వద్ద నుంచి రూ 22.90 లక్షలు వసూలు చేశారని, చేతబడి పేరుతో సుమారు 64 తులాల బంగారు ఆభరణాలు తీసుకుని మోసగించారని పట్టణానికి చెందిన నలుగురు మహిళలు ఫిర్యాదు చేశారు.

● భూమి విషయమై తనను బంధువులు శ్రీధర్, మరికొంతమంది ఈనెల 4న గాయపరిచారని, విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నానని, తనకు న్యాయం చేయాలని జామి మండలం చింతాడ గ్రామానికి చెందిన అప్పలనాయుడు కోరారు.

● తన భర్తద్వారా సంక్రమించిన ఇంటిని కుమారుడు తన పేరున రాయమని శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు విజయనగరానికి చెందిన పద్మావతి ఫిర్యాదు చేశారు.

● ఫిర్యాదుదారులను స్వయంగా విచారించిన ఎస్పీ.. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు చేపట్టిన చర్యలను తనకు నివేదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్బీ సీఐ రఘుశ్రీనివాస్ పాల్గొన్నారు.


చినబుడ్డిడి వద్ద పంట పొలాల దుస్థితి

జలగండం

- నాగావళికి వరద పోటు
- ఒడిశాలో వర్షాలతో పెరిగిన ఇన్‌ఫ్లో
- జిల్లాలోనూ భారీ వర్షాలు
- ఏజెన్సీలో గెడ్డలు, చెరువులకు గండ్లు
- వేలాది ఎకరాల్లో పంట మునక

జిల్లాలోని నాగావళి నదీపరివాహక ప్రాంతాలకు ముప్పు పొంచి ఉంది. నదిలో ప్రవాహం పెరగడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని తీర ప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చాలా చోట్ల పంట పొలాలు నీట మునిగాయి. తోటపల్లి ప్రాజెక్టు పరిధిలోని కొన్ని గ్రామాల్లోకి వరద నీరు ఇప్పటికే చొచ్చుకొచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ మండలాల్లో పరిస్థితి భయానకంగా తయారైంది. జిల్లాలో భారీ వర్షాలతో పాటు ఒడిశాలోనూ కురుస్తుండడంతో నాగావళిలోకి వరద పోటెత్తుతోంది. గంటగంటకూ ప్రవాహం పెరుగుతుండడంతో అధికారులు కూడా అప్రమత్తమయ్యారు. జిల్లాలో కురిసిన వర్షాలకు ఏజెన్సీలోని చాలా చెరువులకు గండ్లు పడ్డాయి. దీంతో వేలాది ఎకరాల పంట పొలాలు ముంపునకు గురయ్యాయి.

కూలిన సూపర్ పాసేజ్ రక్షణ గోడ

తోటపల్లి (గరుగుబిల్లి) : తోటపల్లి ఎడమ ప్రధాన కాలువపై నిర్మించిన సూపర్ పాసేజ్ రక్షణ గోడ దాదాపు రెండు కిలో మీటర్ల మేర సోమవారం కూలింది. బ్రిటీష్ కాలంలో నిర్మించిన ఈ రక్షణగోడ కూలడంతో పాతబ్యారేజీ అధికారులు అప్ర మత్తమయ్యారు. వట్టిగెడ్డ ప్రాంతం నుంచి అధికంగా సమీపంలోని తాడి చెరువుకు వరద ప్రవాహం రావడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారులు భావిస్తున్నారు. దీంతో తోటపల్లి ప్రాజెక్టు నుంచి ఎడమ కాలువకు విడుదల చేస్తున్న నీటిని నిలుపుదల చేయించినట్టు జేఈ ఎస్.రాజేష్, ఐజీ శంబంగి తిరుపతిరావు తెలిపారు.


ఎడమ ప్రధాన కాలువపై కూలిన సూపర్‌పాసేజ్ రక్షణ గోడ


ఉధృతంగా ప్రవహిస్తున్న ఇటిగెడ్డలో వాహన చోదకుల పాట్లు


పరిస్థితిపై చర్చించుకుంటున్న ప్రాజెక్టు అధికారులు

ఏడు గేట్లు ఎత్తివేత

తోటపల్లి (గరుగుబిల్లి) : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టుకు వరద నీరు పోటెత్తింది. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలతోపాటు పైప్రాంతం నుంచి సుమారు 35 వేల క్యూసెక్కులకు పైగా వరద నీరు రావడంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై ఏడు గేట్లు ఎత్తివేసి 40 వేల క్యూసెక్కుల మేర నీటిని దిగువకు విడుదల చేశారు. నదిలో 105 మీటర్లకు గాను 104.90 మీటర్ల మేర నీరు చేరడంతో తోటపల్లి, నందివానివలస తదితర ప్రాంతాల్లో పంట పొలాల్లో వరద నీరు చేరింది. ప్రస్తుతం అల్పపీడన కొనసాగుతున్న దృష్ట్యా ప్రాజెక్టు ప్రాంతంలో అప్రమత్తంగా ఉన్నామని ప్రాజెక్టు ఈఈ హెచ్.మన్మధరావు, డీఈలు ఎస్.పాండు, వేణుగోపాలనాయుడు, ఎన్వీ రమణ తెలిపారు. నదీ తీర ప్రాంతవాసులను అప్రమత్తం చేయాలని రెవెన్యూ అధికారులను ఆర్డీవో బి.సుదర్శనదొర ఆదేశించారు.

పోటెత్తిన వరద

జియ్యమ్మవలస : మండలం పరజపాడు సమీపంలోని జగన్నాథసాగరం చెరువుకు భారీ గండి పడింది. దీంతో రూ.45 లక్షలు విలువైన చేప పిల్లలు వరదలో కొట్టుకుపోయాయి. పరజపాడు గదబవలసకు చెందిన 34 గిరిజన మత్స్యకార కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. అలాగే ఈ చెరువు కింద ఉన్న దాదాపు 200 ఎకరాల వరి నాట్లు నీట మునిగాయి.

- కుదమ-కేటీవాడ మధ్యలో గెడ్డ ఉధృతంగా ప్రవహించడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే 170 ఎకరాలు పంట నీటి మునిగింది.
- చింతలబెలగాం పంచాయతీ సింగనాపురం రోడ్డు కొట్టుకుపోయింది. ఇక్కడే ఉన్న గనికి చెరువు కింద 40 ఎకరాలు వరి నాట్లు నీట మునిగాయి.
- కేటీవాడ పంచాయతీ నీచుకువలస గ్రామంలో వరద ఉధృతిలో మజ్జి నారాయణరావు, అరసాడ సత్యనారాయణ, శివ్వాల సింహాచలం, కొర్లాపు సోమందొరకు చెందిన ఇళ్లు నీట మునిగాయి. అంతేకాకుండా మరో 11పశువులశాలలు నీట్లో ఉండిపోయాయి. దాదాపు 170 ఎకరాలు వరినాట్లు నీటి మునిగాయి.


తాళ్లబురిడి వద్ద సాకిగెడ్డ వంతెన పైనుంచి ప్రవహిస్తున్న నీరు


పార్వతీపురం : ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే చిరంజీవులు


నీచుకువలసలోకి ప్రవేశించిన వరదనీరు


అక్కివలసలో పర్యటిస్తున్న ఎంపీటీసీ

గోడకూలి వృద్ధురాలి మృతి

రావుపల్లి (గరుగుబిల్లి) : ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు రావుపల్లి గ్రామానికి చెందిన భవిరిశెట్టి జయలక్ష్మి(89) మృతి చెందింది. తెలకలవీధిలో ఆమె పూరింట్లో నివాసం ఉంటున్నారు. ఈ ఇంట్లో జయలక్ష్మితోపాటు ఆమె కుమారుడు, మనుమడు ఉంటున్నారు. మంచంపై నిద్రిస్తున్న జయలక్ష్మిపై గోడ కూలింది. అప్రమత్తమైన కుమారుడు, మనుమడు వెంటనే బయటకు వెళ్లడంతో ప్రాణాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న వైస్‌ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు, సర్పంచ్ గుల్ల కాశీనాయుడు, తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి, ఆర్ఐ పి.శ్రీనివాసరావు, వీఆర్వో మరిశర్ల తవిటినాయుడు పరిశీలించారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న అధికారులు



కూలిన పెంకుటిల్లు

బొబ్బిలి రూరల్ : మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పక్కిలో శంబంగి దాలినాయుడు, శంబంగి సత్యం, బంకురువలసలో ఎం.సింహాచలానికి చెందిన పెంకుటిల్లు కూలినట్టు ఆర్ఐలు గణేష్, శివున్నాయుడు తెలిపారు. ఆయా గ్రామాల్లో సోమవారం పర్యటించామని, నివేదికలను తహసీల్దార్‌కు అందజేయనున్నట్టు తెలిపారు.



గురజాడ విగ్రహానికి పూలమాల వేస్తున్న పరకాల ప్రభాకర్



గురజాడ దేశభక్తి గేయం మెమోంటో చూపుతున్న మంత్రి గంటా



ర్యాలీగా వెళ్తున్న మంత్రి గంటా, పరకాల ప్రభాకర్, ప్రజాప్రతినిధులు, తదితరులు

కన్యాశుల్కం..

సమాజానికి దిక్సూచి

- ఇన్‌చార్జి మంత్రి గంటా
- వైభవంగా కన్యాశుల్కం 125 ఏళ్ల రజత ఫలకం ప్రతిష్ఠ
- కన్యాశుల్కం సజీవం : పరకాల



రజిత పలక ప్రతిష్ఠాపన చేస్తున్న మంత్రి గంటా



జ్ఞాపికలను పరిశీలిస్తున్న దృశ్యం



హాజరైన అభిమానులు, సాహితీవేత్తలు

విజయనగరం టౌన్ : మహాకవి గురజాడ రచించిన కన్యాశుల్కం సమాజానికి దిక్సూచిగా నిలిచిందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. కన్యాశుల్కం నాటకానికి 125 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయనగరంలోని గురజాడ స్వగృహంలో రజత ఫలకాన్ని ఆయన సోమవారం ప్రతిష్ఠించారు. అంతకుముందు గురజాడ విగ్రహం నుంచి నివాసం వరకూ కవులు, రచయితలు, విద్యార్థులు, గురజాడ అభిమానులు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి గంటా మాట్లాడుతూ కన్యాశుల్కం పాత్రలు నిజ జీవితానికి దగ్గరగా వుంటాయన్నారు. ఈ నాటకాన్ని ఏ విధంగా ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లగలమో ఆలోచన చేస్తామని చెప్పారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా ఈ నాటకాన్ని ప్రదర్శించడం ద్వారా చిన్న వయసులోనే సాహిత్యం పట్ల వారిలో ఉత్సాహం కల్గించవచ్చునని అభిప్రాయపడ్డారు. గురజాడ గృహాన్ని పర్యాటకులు ఆకర్షించేలా తీర్చిదిద్దుతామన్నారు. మరిన్ని నిధులు కేటాయించి చారిత్రక ప్రాంతాల మాదిరిగా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారు పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ గురజాడ రచన కన్యాశుల్కం ఎప్పటికీ సజీవంగా వుంటుందన్నారు. ఆనాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్టుగా కన్యాశుల్కం వుంటుందని చెప్పారు. కన్యాశుల్కంలోని గిరీశం, రామయ్యపంతులు, లుబ్ధవధానులు, మధురవాణి పాత్రలను వివరించారు. నేటికీ అలాంటి వ్యక్తులు మనకు సమాజంలో కన్పిస్తుంటారన్నారు. అప్పటి పరిస్థితులను గురజాడ ఎంతగానో ఆకలింపు చేసుకుని సామాన్యుడికి సైతం అర్థమయ్యే రీతిలో వ్యవహారిక భాషలో కన్యాశుల్కాన్ని తీర్చిదిద్దారన్నారు. ఈ నాటకం విద్యార్థులకు చేరేలా ప్రభుత్వం కృషి చేయాలని, ఇందుకు సాంస్కృతిక పరంగా తాము సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సాహితీవేత్త డాక్టర్ ఎ.గోపాలరావు వ్యహరించారు. కార్యక్రమంలో భాగంగా 1953 కాలంలో కన్యాశుల్కంలోని గిరీశంపాత్ర వేసిన బుడితి రామునా ‘ుడును, గురజాడ వారసులు ఇందిర, ప్రసాద్, గురజాడ విద్యా సంస్థల నిర్వాహకులు ఎంవీఆర్ కృష్ణాజీ, ఎం.స్వరూపతోపాటు పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, ఎమ్మెల్సీ సంధ్యారాణి, జాయింట్ కలెక్టరు లఠ్కర్, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ పరుశురామ్, మోజాయిక్ సాహిత్య సంస్థ ప్రతినిధి రామతీర్థ, గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధి ప్రకాష్, సాహితీవేత్త డాక్టరు జక్కు రామకృష్ణ, లోక్‌సత్తా పార్టీ నాయకుడు బి.బాబ్జీ తదితరులు పాల్గొన్నారు. గురజాడ నివాసంలో 125 ఏళ్ల రజత ఫలక ఆవిష్కరణతోపాటు ప్రత్యేక సావనీరును కూడా మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు.



కన్యాశుల్కం సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం



గురజాడ చిత్రాలను పరిశీలిస్తున్న పరకాల ప్రభాకర్, మంత్రి గంటా

రెండింతల ఆదాయం సాధిద్దాం



‘సంకల్ప సిద్ధి’ ప్రతిజ్ఞ చేస్తున్న కేంద్రమంత్రి అశోక్, తదితరులు

- రైతులకు వినియోగపడేలా కార్యక్రమాలు నిర్వహించాలి
- ‘సంకల్పంతో సిద్ధి’లో కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు



హాజరైన రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు

పార్వతీపురం/గరుగుబిల్లి : రైతులకు పంటల ద్వారా 2022 నాటికి రెండింతల ఆదాయం వచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, అదే సంకల్పంతో అందరం ముందుకు వెళ్దామని కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. సోమవారం గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర సమీపంలో గల డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన కళాశాలలో కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ‘సంకల్పంతో సిద్ధి’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు వెళ్లి సూచనలు, సలహాలు అందిస్తూ వారికి రెండింతలు ఆదాయం కలిగించేలా కృషి చేయాలని కోరారు. రసాయనిక ఎరువులు విస్తారంగా వాడటం వల్ల పంటకు నష్టం జరిగి దిగుబడి తగ్గిపోతుందన్నారు. రైతులు వారి భూములకు సంబంధించి భూసార పరీక్షల కార్డులు ఆధారంగా శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎరువులును వినియోగించాలని సూచించారు. ఇందులో భాగంగా సంకల్ప సిద్ధి ప్రజత్ఞిను సమావేశంలో చేపట్టారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ కొత్త విధానాలు, కొత్త అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని చేసిన ఈ కార్యక్రమాన్ని అందరూ ఆచరించి రైతులు రెండింతలు లాభపడేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో లక్ష్మీశ, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి, ఆర్డీవో బి.సుదర్శనదొర, ఎంపీపీ జి.ఉషాసరస్వతి, వైస్ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు, వ్యవసాయశాఖ జేడీ లీలావతి, ఉద్యానవన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రసన్నకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, శాస్త్రవేత్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహకులపై ఆగ్రహం



‘సంకల్పంతో సిద్ధి’ కార్యక్రమ నిర్వాహకులపై కేంద్రమంత్రి అశోక్ అసహనం వ్యక్తం చేశారు. వేదిక వెనుక భాగంలో ప్రచార వీడియో ప్రదర్శనను వేదికపై ఉండేవారు ఇబ్బంది పడ్డారు. దీంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిజ్ఞ చేపట్టే సమయంలో కృషి విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ, అసోసియేట్ డైరెక్టర్ జి.జోగినాయుడు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎంఎస్ చైతన్యకుమారిలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేనికోసం ప్రతిజ్ఞ చేస్తున్నామో రైతులకు వివరించాల్సిన బాధ్యత మీకు లేదా అంటూ ప్రశ్నించారు. ప్రతిజ్ఞ కాగితాలను రైతులకు అందించామని నిర్వాహకులు చెప్పగా లేదంటూ రైతులు చెప్పడంతో మంత్రి ఆగ్రహంతో ఊగిపోయారు. తానే స్వయంగా మైకును తీసుకుని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఈ కార్యక్రమం నిర్వహణలో ఉన్న లోపాలకు తాను ఎంతో చింతిస్తున్నానని, క్షమించాలని రైతులను కోరారు.

విజయోత్సవం



ద్వారపూడిలో కేక్ కట్ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితర నాయకులు

● జిల్లా వ్యాప్తంగా టీడీపీ నాయకుల సంబరాలు ● బాణసంచా పేల్చి, మిఠాయి పంచిపెట్టిన నాయకులు

● అభివృద్ధే గెలిచింది: జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి

విజయనగరం/టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో జిల్లా వ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రమైన విజయనగరంలోని అశోక్‌బంగ్లాలోని టీడీపీ కార్యాలయానికి సోమవారం ఉదయం నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. టీవీల్లో ఉప ఎన్నికల కౌంటింగ్‌ను వీక్షించారు. టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంతో కార్యాలయం ఆవరణలో బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సంబరాల్లో కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు కుమార్తె ఆదితి గజపతిరాజు, టీడీపీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహంతి చిన్నంనాయుడు, ఐవీపీ రాజు, ఎస్ఎన్ఎం రాజు, కనకల మురళీమోహన్‌తో పాటు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్వారపూడి శిక్షణ శిబిరంలో...

నంద్యాల ఎన్నికలు అవినీతి, అభివృద్ధి మధ్య జరిగాయని, ఈ ఎన్నికల్లో అభివృద్ధే గెలిచిందని జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి చెప్పారు. విజయనగరం మండలం దుప్పాడ రోడ్డులో టీడీపీ ఉత్తరాంధ్ర స్థాయి శిక్షణ శిబిరంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. జడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి, ఉత్తరాంధ్ర శిక్షణ కార్యక్రమాల ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, విభజనానంతర ఆంధ్రప్రదేశ్‌లో అనేక ఆర్థిక కష్టాలు ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో కూడా రాష్ట్రాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందుకు తీసుకువెళ్లాలన్న తపనతో చంద్రబాబు కష్టించి పనిచేస్తున్నారని చెప్పారు. అన్నిరంగాల్లోనూ ఈ మూడేళ్లలో అభివృద్ధి కనిపించిందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి విజయానికి కారణం అభివృద్ధేనని చెప్పారు. నీతికి, అవినీతికి, అభివృద్ధి పరుడికి, అభివృద్ధి నిరోధకుడికి మధ్య జరిగిన ఎన్నికల్లో నీతి గెలిచిందన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఎన్నికలు జరిగినా, టీడీపీయే విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ బలగం కృష్ణమూర్తి నాయుడు, పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం

● కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు



మాట్లాడుతున్న కేంద్రమంత్రి అశోక్

పార్వతీపురం: అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారని కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. సోమవారం స్థానిక వైటీసీలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. నంద్యాల శాసనసభ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో శ్రమిస్తున్నారని, ఆయనకు అండగా ప్రజలు ఉంటూ ఎన్నికల్లో మద్దతు తెలుపుతూ ఘన విజయాన్ని అందించారన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి మాట్లాడిన తీరు ఎంతో అభ్యంతరకరమని తెలిపారు. అన్ పార్లమెంట్ వ్యాఖ్యలు చేయడం దారుణమని, ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు హుందాగా వ్యవహరించాలే తప్ప ఇష్టారాజ్యంగా నోరు పారేసుకోకూడదని హితవుపలికారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర వద్ద ఇంజినీరింగ్ కళాశాలను తరలించి ఈ ప్రాంత విద్యాభివృద్ధికి అన్యాయం చేశారని అన్నారు. ప్రజాధనం వృథా కాకుండా ఉండేందుకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈకళాశాలలో ఉద్యానవన కళాశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో వీతం ఇంజినీరింగ్ కళాశాలను తరలించి కాంగ్రెస్ ప్రభుత్వం పెత్తందారులకు మద్దతు పలికిందని అన్నారు. జంఝావతి రిజర్వాయర్ వద్ద కోట్లాది రూపాయలతో రబ్బరు డ్యామును ఏర్పాటు చేశారని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రబ్బరు డ్యామును జాతికి అంకితం చేసి విమానంలో వెళ్లిపోగానే అది పనిచేయడం మానేసిందని చెప్పారు. తోటపల్లి ప్రాజెక్టును తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసి తిరిగి పదేళ్ల అనంతరం తెలుగుదేశం ప్రభుత్వంలోనే పూర్తి చేశామన్నారు. జంఝావతి ప్రాజెక్టు ద్వారా మిగిలిన పనులను వేగ వంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, వైస్ చైర్మన్ బెలగాం జయ ప్రకాష్‌నారాయణ ఉన్నారు.

ప్రతిపక్షానికి బుద్ధి చెప్పారు



అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారు. ప్రతిపక్షానికి తగిన బుద్ధి చెప్పారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపు సునాయసమైంది. రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత జగన్‌కు ప్రజలు గుణపాఠం నేర్పారు.

- స్వాతీరాణి, జడ్పీ చైర్‌పర్సన్

నీతి, అవినీతికి మధ్య పోరాటం



నంద్యాల ఉప ఎన్నిక నీతికి, అవినీతికి మధ్య జరిగింది. అభివృద్ధి పరుడికి, అభివృద్ధి నిరోధకుడికి మధ్య యుద్ధంలో నీతి గెలిచింది. చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారన్న నమ్మకం ప్రజలకు వుంది. చంద్రబాబు లాంటి నాయకుడు దొరకడం అదృష్టం.

- మీసాల గీత, ఎమ్మెల్యే, విజయనగరం

ఫలితం ఊహించినదే



నంద్యాల ఉప ఎన్నికల ఫలితం ముందుగా ఊహించినదే. ఏ ప్రాంత ప్రజలైనా అభివృద్ధినే కోరుకుంటారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు కూడా అభివృద్ధి వైపే మొగ్గు చూపారు. జగన్‌తో పాటు, ఆయన అనుచరగణం చేసిన మోసపూరిత ప్రకటనలను ప్రజలు నమ్మలేదు.

- కోళ్ల లలిత కుమారి, ఎమ్మెల్యే, ఎస్‌కోట

వైసీపీని ప్రజలు నమ్మరు



వైసీపీ ప్రజలు నమ్మడం లేదు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ అన్ని విధాలుగా ప్రచారం చేసింది. ప్రభుత్వంపై బురదజల్లింది. వారిని ప్రజలు నమ్మలేదు.

- కిమిడి మృణాళిని, ఎమ్మెల్యే, చీపురుపల్లి

న్యాయమే గెలిచింది



నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష వైసీపీ నేత న్యాయానికి ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిజంగా నంద్యాల ప్రజలు టీడీపీ వైపు న్యాయం వుందని గ్రహించి ఓటేశారు. దీని ద్వారా న్యాయమే గెలిచినట్టయింది. రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా నంద్యాల ప్రజలు చంద్రబాబును నమ్మారు.

- డాక్టరు కెఏ నాయుడు, ఎమ్మెల్యే గజపతినగరం

నీతి, అభివృద్ధికే ఓటు



అభివృద్ధికి, అభివృద్ధి నిరోధానికి మధ్య జరిగిన పోటీ నంద్యాల ఉప ఎన్నిక. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో చంద్రబాబు ముందుకువెళుతున్నారు. అభివృద్ధికి అటంకాలు కలిగిస్తూ జగన్ వెళ్తున్నారు. ఎవరు అభివృద్ధి చేస్తారన్న విషయంలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు.

- నారాయణ స్వామి నాయుడు, ఎమ్మెల్యే, నెల్లిమర్ల

రాజకీయ స్వార్థంతోనే ఎన్నికలు



రాజకీయ స్వార్థంతో జగన్ ఎన్నికల బరిలోకి దిగారు. అభివృద్ధి చేస్తున్న చంద్రబాబును రోడ్డుపై చంపాలని ప్రజలకు పిలుపు నిచ్చాడు. దీంతో జగన్ మానసిక పరిస్థితి బాగాలేదన్నది ప్రజలకు అర్థమైంది. ప్రజలు చంద్రబాబు బలపరిచిన అభ్యర్థి భూమాను గెలిపించారు. నంద్యాల ప్రజలు జగన్‌కు ఓడించి తగిన బుద్ధి చెప్పారు.

- బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్యే, పార్వతీపురం





ఎస్.కోటలో శోభా హైమావతికి మిఠాయిలు తినిపిస్తున్న నాయకులు

సాలూరులో ఆనందం వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు







ఎల్.కోటలో మిఠాయిలు పంచిపెడుతున్న టీడీపీ నాయకులు, చీపురుపల్లి ప్రధాన రహదారి, బొబ్బిలి కోటలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నేత గద్దె బాబూరావు, తదితర నాయకులు

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కుగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) మన సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B+M]$ బి) $M = \mu_0[B+H]$ సి) $B = \mu_0[H+M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్ సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధ్రువాన్ని తరవాతి దాని దక్షిణ ధ్రువంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధ్రువాన్ని ఉంచాల్సిన భూమి ధ్రువం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటీ ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం-------
ఎ) M/π బి) M/ 2π సి) 4M/π డి) 2M/π

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో------
ఎ) అయస్కాంత ద్వి ధ్రువాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధ్రువాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధ్రువాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత సి) ససెప్టిబిలిటీ డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్ సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్ సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ------ హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$ సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత సి) రిటెంటివిటీ డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధ్రువం, మరో అయస్కాంత ధ్రువాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధ్రువసత్వం బి) అయస్కాంతత్వం సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధ్రువం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధ్రువం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధ్రువం ధ్రువసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/10^{4}$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం-------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధ్రువం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధ్రువాల వద్ద బి) మధ్యలో సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్ సి) ఆంపియర్ / మీటర్ ^{2} డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధ్రువసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధ్రువాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధ్రువం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\,d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధ్రువాల ధ్రువసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్ సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ. సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్ సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోమేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్
ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్
ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ర్టాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090
అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in



వినాయకుని కొలుస్తున్న భక్తులు

ఘనంగా వినాయక ఉత్సవాలు

కురుపాం రూరల్: మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేక పురాణ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 9 రోజులు పాటు పారాయణం, లలితా శాస్త్రాలు, భగవద్గీత పఠన కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయి. మొండెంఖల్, ధర్మలక్ష్మీపురం లో నవరాత్రి ఉత్సవాలను అధిక సంఖ్యలో భక్తులు తిలకిస్తున్నారు.

నిలిచిన విద్యుత్ సరఫరా

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో గత 24 గంటలుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ కారణంగా గృహ వినియోగదారులు, హోటల్స్, కంప్యూటర్ సెంటర్లు, మిల్లుల యజమానులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ సరఫరా అంతరాయానికి కారణం, ఎప్పటిలోపు విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తారు అనే విషయం సంబంధిత విద్యుత్ ఇంజినీర్లు చెప్పడం లేదు. మరో 24 గంటలు ఇదే పరిస్థితి కొనసాగుతుందన్న ప్రచారం జరుగుతుంది.

జాతీయ సదస్సుకు పీవో లక్ష్మీశ

పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ఈ నెల 29,30 తేదీల్లో నిర్వహించనున్న గిరిజన సర్వతోముఖాభివృద్ధి జాతీయ సదస్సుకు పార్వతీపురం ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ సోమవారం సాయంత్రం బయలుదేరి వెళ్లారు. ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ అధికారులు, రాష్ట్రాల ఐటీడీఏల పీవోలు, గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాల్గొంటున్నారు.

కూలిన విద్యుత్ స్తంభాలు

కురుపాం: భారీ వర్షం, ఈదురు గాలులతో విద్యుత్ స్తంభాలు కూలి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.ఆదివారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో అంధకారంలో వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. స్థానిక రావాడ రహదారిలో రెండు విద్యుత్ స్తంభాలు కూలి మూడు బైక్‌లు బాగా దెబ్బతిన్నాయి. ఆదివారం రాత్రి 9 గంటల నుంచి సోమవారం సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎడ తెరిపి లేకుండా వర్షం కురవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.



బైక్‌కు కూలిన విద్యుత్ స్తంభం

ఉపాధ్యాయులకు సన్మానం

గరివిడి: గెడ్డపువలస గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు పి.సన్యాసిరావు, పి.అప్పలనాయుడును హెచ్‌ఎం హెచ్‌ఎం ఎం.నిర్మల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎంఈవో పి.రామారావు హాజరై, మాట్లాడారు. ఉపాధ్యాయులు పని చేసిన గ్రామాల్లో విద్యాబోధన బాగా చేస్తే గ్రామస్థులు చిరస్థాయిగా గుర్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ టి.లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ కొణిసి కృష్ణంనాయుడు, హెచ్‌ఎం బి.బంగారురాజు, ఉపాధ్యాయుడు కె.శైలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

వర్ష బీభత్సం

- చెరువులకు గండ్లు, ఏకమైన వాగులు,వంకలు
- నీటి మునిగిన వరి నాట్లు, 16 ఇళ్లు, పశువుల పాకలు
- కొట్టుకుపోయిన రూ. 55 లక్షల చేప పిల్లలు
- తహసీల్దార్ సుడిగాలి పర్యటన



చెరువు కాదు.. నీట మునిగిన పంట పొలాలు

జియ్యమ్మవలస: ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా మండలం అతలాకుతలమయ్యింది. రోజంతా విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు అల్లాడారు. వాగులు ఉధృతంగా ప్రవహించడంతో చాలా చోట్ల రహదారులు జలమయమయ్యాయి. మండలంలో 1500 ఎకరాల వరి నాట్లు, ఇతర పంటలు నీటి మునిగాయి. కొన్ని చోట్ల చెరువులకు గండ్లు పడి మత్స్యకారులకు అపార నష్టం సంభవించింది. మండల ఇన్‌చార్జి తహసీల్దార్ కేవీఎస్ భాస్కరరావు ముంపు ప్రాంతాలన్నీ పర్యటించి స్వయంగా పరిశీలించారు. పరజపాడు పంచాయతీలో జగన్నాథసాగరం చెరువుకు భారీ గండి పడింది. పరజపాడు గదబవలసకు చెందిన 34 గిరిజన మత్స్యకార కుటుంబాలు తీవ్ర నష్టపోయారు. రూ. 45 లక్షల విలువైన చేప పిల్లలు వరదలో కొట్టుకుపోవడంతో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ చెరువు కింద దాదాపు 200 ఎకరాల వరి నాట్లు నీట మునిగిపోయాయి. కుదమ-కేటీ వాడ మధ్యలో గెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంతే కాకుండా 170 ఎకరాలు పంట నీటి మునిగింది. చింత లబెలగాం పంచాయతీ సింగనాపురం రహదారి కొట్టుకుపోయింది. ఇక్కడ గనికి చెరువు కింద 40 ఎకరాలు వరి నాట్లు నీట మునిగిపోయాయి. కేటీ వాడ పంచాయతీ నీచుకువలసలో వరద మజ్జి నారాయణరావు, అరసాడ సత్యనారాయణ, శివ్వాల సింహాచలం, కొర్లాపు సోమందొర ఇళ్లు, మరో 11 పశువుల శాలలు నీట్లో మునిగిపోయాయి. మండలంలో నష్టం ఇంకా పెరిగే అవకాశం ఉంది.



న్యాయం చేయాలంటున్న గిరిజన మత్స్యకారులు

ఇన్‌చార్జి తహశీల్దార్ కేవీఎస్ భాస్కరరావు ఉదయాన్నే ముంపు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. వరద ఉధృతి ఎక్కువగా ఉందని తెలుసుకుని తోటపల్లి రిజర్వాయర్ గేట్లు ఎత్తి వేయించారు. ఫలితంగా బాసంగి గ్రామానికి ప్రమాదం తప్పింది. కురుపాం నుంచి వస్తున్న ఐటికగెడ్డ వల్ల పరజపాడు, లక్ష్మీపురం, పిప్పలభద్ర, నీచుకవలస, ఐటిక, చినబుడ్డిడి గ్రామాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఉన్నతాధికారులకు నివేదించారు. తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రాథమిక అంచనా మేరకు 1500 ఎకరాల్లో పంటలు నీట మునిగిందని, 16 ఇళ్లు నీటి మునిగినట్టు నిర్ధారించారు. నష్టం మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు ఆయన తెలిపారు.



ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

నిండిన చెరువులు, రిజర్వాయర్లు

- పంట పొలాలకు గండ్లు

కురుపాం రూరల్: ఆది, సోమవారాల్లో వర్షాలు ముంచెత్తాయి. ఆదివారం రాత్రి ప్రారంభమైన వర్షం సోమవారం రోజంతా కురిసింది. దీంతో మండలంలోని చెరువులన్నీ నిండాయి. గుజ్జువాయి, కొండలేవిడి రిజర్వాయర్లు ప్రస్తుత వర్షాలకు నిండాయి. ఇదిలాఉండగా చెరువులన్నీ వాలు పారుతుండటంతో రైతుల పొలాల గట్లు భారీగా గండ్లు పడ్డాయి. రైతులు గండ్లు పూడ్చే పనిలో నిమగ్నమయ్యారు. కిచ్చాడలో అరటి తోటల్లో నడుంలోతు నీరు నిల్వ అయ్యింది. ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు 158.2 మిల్లీ మీటరల్ల వర్షపాతం నమోదయ్యింది. ఆగస్టు సరాసరి వర్ష పాతం 213 మిల్లీ మీటర్లు కాగా ఇప్పటికే 404 మీల్లీ మీటర్ల వర్షపాతం నమోదయినట్టు సహాయ గణాంక అధికారి పి.మురళి తెలిపారు.



పొలాల్లో గండ్లు పూడుస్తున్న రైతులు

నీట మునిగిన పంట పొలాలు

- గ్రామాల్లోకి వరద నీరు
- పొంగి ప్రవహిస్తున్న వాగులు

కొమరాడ: భారీ వర్షాలకు గుమ్మిడిగెడ్డ, వనకాబడిగెడ్డ పొంగి ప్రవహిస్తున్నాయి. ఆదివారం రాత్రి వనకాబడి గెడ్డకు వచ్చిన వరద కారణంగా చినఖేర్జిల పంచాయతీలో బట్టిమొగవలసలోకి నీరు చేరింది. ఇళ్లల్లోకి నీరు వెళ్లడంతో నిత్యవసర సరుకులు తడిసి ముద్దయ్యాయి. సోమవారం ఎంపీటీసీ సభ్యురాలు వి.లావణ్యలత గ్రామాన్ని పరిశీలించారు. ఈ గెడ్డ నీరు ఉధృతంగా ప్రవహించడంతో పంట పొలాలు నీట మునిగాయి. పొలం గట్లు గండ్లు పడ్డాయి. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. అర్తాం సమీపంలో కొండ గెడ్డకు గండి పడింది. పంట పొలాలు నీట మునిగాయి. నాగావళి ఆవతల గుమ్మిడిగెడ్డ పొంగి ప్రవహిస్తుంది. దీంతో పాలెం పంచాయతీ గ్రామాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నాగావళి తీర ప్రాంతాల గ్రామాలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేశారు. ఈ గ్రామాలను ఇన్‌చార్జి తహసీల్దార్ ఆవాల సూర్యనారాయణ పరిశీలించారు. సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని దుగ్గి, కళ్లికోట, పూర్ణపాడు, కూనేరు, గుణానుపురం గ్రామస్థులకు సూచించారు.



మునిగిని పంట పొలాలు



పొంగి ప్రవహిస్తున్న గుమ్మిడిగెడ్డ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జల గండం

● నాగావళికి వరద పోటు
● జిల్లాలోనూ భారీ వర్షాలు
● ఏజెన్సీలో గెడ్డలు, చెరువులకు గండ్లు

(పార్వతీపురం)

ఏజెన్సీ ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. నాగావళి నది ఉగ్రరూపం దాల్చడంతో భయాందోళన చెందుతున్నారు. రుతు పవనాల ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ఇప్పటికే చెరువులు, వాగులు గండ్లు కొడుతున్నాయి. ఇంకోవైపు నాగావళిలోకి వరద నీరు అధికంగా వచ్చి చేరుతోంది. ఒడిశాలోనూ భారీ వర్షాలు పడుతుండడంతో నదీ ప్రవాహం విపరీతంగా పెరిగింది. తోటపల్లి ప్రాజెక్టులోకి తక్కువ వ్యవధిలోనే ఎక్కువ ఇన్‌ఫ్లో చేరుతోంది. సోమవారం ఉదయం నాలుగు వేల వరకు ఉన్న ఇన్‌ఫ్లో మధ్యాహ్నం దాటేసరికి ఏకంగా 39 వేలకు పెరిగింది. ఈ ప్రవాహ స్థాయి ఏక్షణాన్నైనా విరుచుకుపడే ప్రమాదం ఉండడంతో తోటపల్లి ప్రాజెక్టునుంచి ముందస్తు జాగ్రత్తలో భాగంగా నీటిని కిందకు వదిలేస్తున్నారు. సోమవారం సాయంత్రానికి వరద స్థాయి 15వేల క్యుసెక్కులకు తగ్గినా ప్రాజెక్టులోంచి మాత్రం 38 వేల క్యుసెక్కుల వరకు నీటిని దిగువకు విడిచి పెడుతున్నారు. రానున్న రెండు రోజుల్లో పొంచి ఉన్న తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఇంకా నీరు వచ్చి చేరే ప్రమాదం ఉంది. దీంతో ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటినిల్వ 105 అడుగులకుగాను ఇప్పటికే 104.98కి చేరుకోవడంతో మూడడుగుల వరకు నీటిని తగ్గిస్తున్నారు. మరోవైపు జిల్లాలో ఆదివారం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. చెరువులకు గండ్లు పడ్డాయి. జియ్యమ్మవలస మండలం పరజపాడు వద్ద జగన్నాథసాగరంలోకి కూడా పెద్దఎత్తున నీళ్లు రావడంతో గండి పడింది. అరకోటికి పైగా విలువచేసే మత్స్యసంపదకు నష్టం వాటిల్లింది. మత్స్యకారులకు సరఫరా చేయడం కోసం అధికారులు ఇక్కడ చేప పిల్లలను పెంచుతున్నారు. కాగా సింగనాపురం పరిధిలో జమితి చెరువు ఆయకట్టు పరిధిలో 1500 ఎకరాల్లో వరి పంట ముంపునకు గురైంది. పార్వతీపురం మండలంలోని సాకిగెడ్డ పొంగి ప్రవహించడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. తాళ్లబురిడి, ములగ మధ్యనున్న సాకిగెడ్డ కాజ్‌వే కొట్టుకుపోయింది. డోకిశీల సమీపంలో వరద నీరు రహదారిపై నుంచి పొంగి ప్రవహిస్తోంది. ఈ మండలంలో చెరువుల్లోకి పూర్తిస్థాయిలో నీరు చేరింది. పుట్టూరు, ములగ, పులిగుమ్మి, తదితర గ్రామాల పరిధిలో వరి పంట ముంపునకు గురయ్యింది. సుమారు 500 ఎకరాల వరకు ముంపునకు గురైనట్లు భావిస్తున్నారు. పార్వతీపురం పట్టణ నడిబొడ్డున ఉన్న వరహాలగెడ్డ పొంగి ప్రవహించడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. గరుగుబిల్లి మండలం రావుపల్లిలో వర్షాల వల్ల పూరిల్లు గోడ కూలి భవిరిశెట్టి జయలక్ష్మి (89) మృతి చెందింది. ఈ మండలంలో సుమారు 500 ఎకరాలు వరి పంట నీట మునిగింది. గుమ్మలక్ష్మీపురం, కురుపాం, కొమరాడ, తదితర మండలాల్లో కూడా వర్షాలు వలన వరి పంట ముంపునకు గురవడంతో రైతులు బలోదిబోమంటున్నారు. మరోపక్క పార్వతీపురం డివిజన్ పరిధిలో విస్తృతంగా కురుస్తున్న వర్షాలపై ఎప్పటికప్పుడు ఆర్డీవో బి.సుదర్శనదొర తహసీల్దార్లతో మాట్లాడారు. వరద ప్రవాహ ప్రాంతాలను పర్యటించాలని ఆదేశాలిచ్చారు. అటు కలెక్టర్ వివేక్ యాదవ్ సోమవారం ఆర్డీవోతో సమీక్షించారు. నాగావళి నదిలోకి చేరుతున్న వరద నీరు, దిగువకు విడుదల చేస్తున్న తీరుపై కలెక్టర్‌కు ఆర్డీవో వివరించారు. ఏడు గేట్లు ఎత్తి 39,833 క్యూసెక్కుల నీరును దిగువకు విడిచిపెట్టినట్లు తెలిపారు. కాగా నాగావళిలో మళ్లీ వరద పెరగడంపై జాయింట్ కలెక్టర్, తోటపల్లి ఎస్ఈ తదితరులు పరిస్థితిని జలవనరులశాఖ మంత్రి దేవినేని దృష్టికి తీసుకువెళ్లారు.అప్రమత్తంగా ఉన్నామని వివరించారు.

భవిష్యత్తుపై గురి

● క్రీడాకారులకు ఉప విద్యాశాఖాధికారి సత్యనారాయణ ఉద్బోధ

పార్వతీపురం టౌన్ : రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఉప విద్యాశాఖాధికారి ఎస్.సత్యనారాయణ సూచించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 విభాగాల అర్చరీ స్కూల్ గేమ్స్ ఎంపికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అర్చరీ క్రీడాకారులు ఈ మధ్య కాలంలో విశేషంగా రాణించడం సంతోషదాయకమన్నారు. భారతదేశంలో అర్చరీ క్రీడకు మంచి ఆదరణ ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు మంచి ప్రతిభను చూపిస్తున్నారన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ, నైపుణ్యంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. విద్యతో పాటు క్రీడల పట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగేలా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఉత్తమ ప్రతిభ, నైపుణ్యం ఉన్న క్రీడాకారులు విజయాలను తప్పకుండా సాధిస్తారన్నారు.


ఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉప విద్యాశాఖాధికారి సత్యనారాయణ, హెచ్‌ఎం విమలకుమారి

కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విమలకుమారీ, అర్చరీ ఎంపిక అబ్జర్వర్ దేముడు, వ్యాయామ ఉపాధ్యాయలు డీటీ గాంధీ, శ్రీనివాసరావు, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

34 చెరువులకు తోటపల్లి నీరు

తోటపల్లి ప్రాజెక్టు డీఈఈ శ్రీనివాసరావు

నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలంలోని 34 చెరువులను తోటపల్లి కాలువ నీటితో నింపినట్లు తోటపల్లి ప్రాజెక్టు డీఈఈ జరజాపు శ్రీనివాసరావు వివరించారు. ప్రాజెక్టు ఏఈఈ వి.సతీష్‌బాబుతో కలిసి మండల పరిధిలోని పలు గ్రామాలకు అనుకుని ఉన్న తోటపల్లి కాలువను సోమవారం పరిశీలించారు. నీటి ప్రవాహం తీరు, చెరువులకు మళ్లింపు తదితర ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఈ శ్రీనివాసరావు విలేఖరులతో మాట్లాడారు. నెలిమర్ల మండలంలోని పలు గ్రామాలకు సాగు నీరు పుష్కలంగా ఉందని అన్నారు. రైతులు తోటపల్లి నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల అభ్యర్థన మేరకు మండలంలోని అలుగోలు పరిధిలో ఏడు


సతివాడ వద్ద తోటపల్లి కాలువను పరిశీలిస్తున్న డీఈఈ, ఏఈఈ

చెరువులను, జోగిరాజుపేటలో ఆరు, గుషిణిలో నాలుగు, బర్లపేటలో రెండు, చనమల్లుపేటలో మూడు, సతివాడలో నాలుగు, తమ్మాపురంలో రెండు, ఒమ్మిలో నాలుగు, మల్యాడ, వెంకన్నపాలెం పరిధిలోని ఒక్కో చెరువుకు ఈ తోటపల్లి నీటిని మళ్లించి ఆయా చెరువులను నింపామని వివరించారు. రైతులు శతశాతం సాగు చేసి సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సాగు నీరు సరఫరాలో లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

గండి కొట్టిన వారిపై ఫిర్యాదు

మండల పరిధిలో ఒమ్మి వద్ద తోటపల్లి కాలువ గట్టుకు అధికారుల అనుమతి లేకుండా గండి కొట్టి నీటిని నల్లచెరువుకు పైపుల ద్వారా తరలించిన వారిపై నెల్లిమర్ల పోలీసులకు ఫిర్యాదు చేశామని డీఈఈ శ్రీనివాసరావు వివరించారు. నిందితులను వదిలి పెట్టేదిలేదని చెప్పారు. అక్రమ గండ్ల వల్ల గ్రామాలు, పొలాలు ముంపునకు గురై భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు. అక్రమ గండ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డీఈఈతో పాటు ఏఈఈ వి.సతీష్‌బాబు కూడా ఉన్నారు.

బుచ్చన్నపేటలో చోరీ

నెల్లిమర్ల : బుచ్చన్నపేటలో మూడిళ్లలో ఆదివారం రాత్రి దొంగతనం జరిగిందని బాధితులు చెప్పారు. ఆ గ్రామానికి చెందిన కోరాడ రాజు మెడలో ఉన్న తులం చైన్, కోరాడ బుచ్చమ్మ చెవులు ఉన్న అర తులం కొనకమ్ములు, కోరాడ పెద్దప్పన్న ఇంటిలో ఉన్న రూ.10వేలు చోరీకి గురయ్యాయి. ఈ మేరకు వారు విలేఖరులకు తెలిపారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు చెప్పారు.


చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	85	81
విత్‌స్కిన్	140	134
స్కిన్‌లెస్	150	156

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపాడి ▶ ....
4. చపందార ▶ ....

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎల్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూత్ ఎల్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం

3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE

3. WALL 4. RIDE

చుక్కలు కలపండి





ఆ కాడలో.. గాలి ఓడ!

అదేంటీ.. ఇళ్ల మధ్యలో విమానం దిగిందేంటి? ఏదైనా సాంకేతిక సమస్య వచ్చిందంటారా? అతిశయోక్తిలా అనిపించినా కాస్త దూరం నుంచి చూసేవారందరికీ ఇదే అనుమానం కలిగేటంతగా కళాకారులు తమ ప్రతిభ చూపించారు. ఇది నిజమైన విమానం కాదు. వినాయకుడి గారి వాహనం. అదేనండీ.. గణేశుని మండపం. ముల్లుపేటలోని శ్రీరామాంజనేయ యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో ఈ సెట్‌ను నిర్మించారు. ఇది పరిసర ప్రాంతాల వారిని ఆకట్టుకుంటోంది. - చీపురుపల్లి రూరల్

హ్యాండ్‌బాల్ చాంపియన్‌గా తూర్పుగోదావరి

● ముగిసిన నవోదయ రీజియన్ పోటీలు ● గెలుపోటములు సమానంగా స్వీకరించాలి : డీసీ యుగంధర్



విజేతలకు ట్రోఫీ అందిస్తున్న యుగంధర్

శృంగరపుకోట రూరల్: మూడు రోజులుగా కిల్తపాలెం నవోదయలో జరిగిన రీజియన్ హ్యాండ్‌బాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. పోటీల్లో హైదరాబాద్ రీజియన్ పరిధిలో 8 క్లస్టర్స్‌కు చెందిన 49 నవోదయ విద్యాలయాల క్రీడాకారులు పాల్గొన్నారు. తూర్పుగోదావరి జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి, ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. అండర్-19, 17, 14 విభాగాల్లో పురుషులు, మహిళలు విజేతలుగా నిలిచారు. విజేతలకు హైదరాబాద్ రీజియన్ డీసీ ఎ.యుగంధర్ రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి క్రీడాకారుడు గెలుపోటములను సమానం స్వీకరించాలని కోరారు. జాతీయ స్థాయిలో కూడా సత్తాచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కిల్తంపాలెం నవోదయ ప్రిన్సిపాల్ దామ అంజయ్య, వైఎస్ ప్రిన్సిపాల్ సత్యవతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

● విజేతలు వీరే!

అండర్-14 బాలురు విభాగంలో విజేతలుగా తూర్పుగోదావరి, రన్నర్‌గా నార్త్ కెనరా (కర్ణాటక), అండర్-14 బాలికల విభాగంలో తూర్పుగోదావరి, రన్నర్‌గా కోప్పల్, అండర్-17 విభాగంలో విజేతలుగా తూర్పుగోదావరి, రన్నర్‌గా కోప్పల్, బాలికల అండర్-17 విభాగంలో తూర్పుగోదావరి విన్నర్స్‌గా, హాసన్ జట్టు రన్నర్‌గా, అండర్-19 విభాగంలో విజేతగా తూర్పుగోదావరి, రన్నర్‌గా హాసన్, బాలికల విభాగంలో విజేతగా తూర్పుగోదావరి, రన్నర్‌గా నార్త్ కెనరా జట్టు నిలిచాయి. అలాగే బెస్ట్ ప్లేయర్, బెస్ట్ గోల్‌కీపర్‌లకు బహుమతులు అందించారు.



తగ్గిన మావోయిస్టుల ప్రభావం

● గంజాయి రవాణాకు అడ్డుకట్ట :విశాఖ రేంజ్ డీఐజీ శ్రీకాంత్



గజపతినగరంలో మాట్లాడుతున్న డీఐజీ శ్రీకాంత్

గజపతినగరం రూరల్/బాడంగి: ఉత్తరాంధ్రలో మావోయిస్టుల ప్రభావం తగ్గిందని విశాఖ రేంజ్ డీఐజీ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. సోమవారం ఆయన గజపతినగరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ, గతంలో విశాఖలో గిరిజనులను బెదిరించి, ఉనికి చాటుకున్నారని, ప్రస్తుతం జిల్లా సరిహద్దులకే పరిమితి అవుతున్నారని అన్నారు. విశాఖ, విజయనగరం జిల్లాల్లో గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేశామని, సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే బాడంగి పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు పరిశీలించి, ఖైదీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రీవెన్స్ సెల్ వినతులకు పరిష్కారం చూపాలని సిబ్బందికి సూచించారు.

● హాకీ, హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మెరకముడిదాం: కర్నూల్‌లో సెప్టెంబరు నెలలో జరగనున్న హాకీ, హ్యాండ్‌బాల్ పోటీలకు బిల్లలవలస పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్టు ఎంఈవో జి.సంజీవరావు సోమవారం తెలిపారు. హ్యాండ్‌బాల్ అండర్-14 విభాగానికి బి.నాగమణి, ఎల్.దుర్గ, హాకీ అండర్-14 విభాగానికి బి.ప్రసాద్, బి.గణపతి, అండర్-17 విభాగానికి కె.రమేష్, వై.మధు, కె.నాగరాజు ఎంపికయ్యారు. విద్యార్థులను పీఈటీ ఎం.రామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

● కరాటేలో పతకాల పంట

కొత్తవలస: విశాఖ రాజీవ్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్ షిప్-2017 పోటీల్లో కొత్తవలసకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించినట్టు కోచ్ ఎ.లక్షణరావు తెలిపారు. బంగారు పతకాలు 10 మంది, రజితం పతకాలు ఆరుగురు, కాంస్య పతకాలు ఐదుగురు సాధించారన్నారు.



సాధించిన పతకాలతో కరాటే విద్యార్థులు

● రాష్ట్రస్థాయి జూడో పోటీలకు..



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నారాయణరావు

సాలూరు రూరల్: విజయవాడ ఐజీఎంసీ స్టేడియంలో సెప్టెంబరు 1 నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి జూడో పోటీలకు బొడ్డవలస సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థులు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ కేఎంపీ నారాయణరావు సోమవారం తెలిపారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన పి.గణేష్, కె.క్రాంతి, ఎస్.జశ్వంత్, ఎల్.సాయికుమార్, బి.కావ్య, జి.మైత్రి, కె.కిశోర్, డి.కృష్ణ, పి.పైడిరాజు, బి.శ్రీరాంలు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ మూడడ్ల తిరుపతిరావు, సిబ్బంది చొక్కాపు నగేష్, ఎస్.కోటి, గోపాలనాయుడు, అప్పలనాయుడు, పీడీ రాంబార్కి ఆది నారాయణ తదితరులు అభినందించారు.

క్రికెట్‌లో విజయనగరానికి ప్రత్యేక స్థానం

● కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు ● సర్ విజ్జీ క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేస్తున్న మంత్రి అశోక్

విజయనగరం రూరల్: విజయనగరం పట్టణంలో మొదటిసారిగా రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం డెంకాడ ఏసీఏ ఆధ్వర్యంలో సర్‌విజ్జీ ఆహ్వానపు క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర క్రికెట్‌లో జిల్లాకు ప్రత్యేకమైన స్థానం ఉందని, 1936లోనే మా తాతగారు మహరాజ్ కుమార్ విజయ్ ఆనంద్ గజపతి ఇండియా క్రికెట్ టీం జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించినట్టు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వివేక్ యాదవ్, సునీలాగజపతి, ఆదితీగజపతి, జేసీ శ్రీకేష్ లత్కర్, జిల్లా క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షులు జి.వి.కె.రంగరాజు, ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షులు జి.హెచ్ అరుణ్‌కుమార్, కార్యదర్శి జి.వి.ఎస్ రాజు, వాసుదేవరాజు, కింజల్ సూరత్‌వాలా, అడ్మిన్ అఫీసర్ త్రినాథ్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

● తొలి రోజు వర్షార్పణం

ఇండియన్ ఆయిల్ టీం, ఆంధ్రా జట్టు మధ్య సోమవారం జరగాల్సిన మ్యాచ్ రద్దు వర్షం కారణంగా అయింది. రోజంతా చిరుజల్లులు కురవడంతో పిచ్ తడిసి ముద్దయింది. దీంతో మ్యాచ్‌లు మంగళవారం నాటికి వాయిదా వేసినట్టు ఏవో త్రినాథ్ రెడ్డి ప్రకటించారు.

ఆంధ్రజ్యోతి
బొబ్బిలి
4
మంగళవారం 29 ఆగస్టు 2017
।బొబ్బిలి । బాడంగి । తెర్లాం । రామభద్రపురం

రుణమాఫీ కోసం ఎదురుచూపు

రామభద్రపురం: మూడో విడత రుణమాఫీ కోసం ఆ సంఘం మండల అధ్యక్షుడు తెలిపారు. సోమవారం ఆయన మండల రెవెన్యూ కార్యాలయం వద్ద విలేఖరులతో మాట్లాడారు. ఆగస్టు నెల చివరి వారం వచ్చినా.. రుణమాఫీ మొత్తాలు ఎప్పుడు విడుదల చేస్తారో కూడా తెలియజేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో రైతులు నారాయణ, శివ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

'నంద్యాల' తీర్పు.. జగన్‌కు చెంపపెట్టు!

● అసత్య ప్రచారాలకు కాలం చెల్లింది : టీడీపీ నాయకుడు తూముల

బొబ్బిలి: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు చెంపపెట్టు అని, అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మరని ఈ విజయంతో తేటతెల్లమైందని టీడీపీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి తూముల భాస్కరరావు అన్నారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,466 ఓట్లు మెజార్టీతో విజయం సాధించడంతో సోమవారం పట్టణ టీడీపీ అధ్యక్షుడు రాంబార్కి శరత్ ఆధ్వర్యంలో బొబ్బిలి కోటలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ, నంద్యాల ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై వైఎస్ జగన్, రోజా అసభ్యకరంగా విమర్శలు గుప్పించారని, వారి విమర్శలకు నంద్యాల ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ఆలోచన, అవగాహనలేని నాయకులు ప్రతిపక్ష నాయకులుగా ఉంటే ఇలాగే ఉంటుందన్నారు. ఓటర్లను మెప్పించాలే తప్పా, అధికార పార్టీ నాయకులను చంపుతామని, ఉరివేస్తామని బెదిరిస్తే ప్రజలు గమనిస్తారని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అచ్యుతవల్లి మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్‌కు ఎంతసేపు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిపోతామనే ఆశ తప్పా.. వేరే ఆలోచన లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, కౌన్సిలర్‌లు రౌతు రామ్మూర్తినాయుడు, ఏగిరెడ్డి శ్రీధర్, సుంకరి సాయిరమేష్, తెంటు పార్వతి, వెలగాడ హైమావతి, మాజీ కౌన్సిలర్‌లు వజ్జి చిన్నారావు, బొబ్బాది తవిటినాయుడు, కాకర్ల వెంకటరావు, రఘు, లంక వాసుదేవరావు, గోర్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి దాదాపు 27 వేల ఓట్లు మెజార్టీతో విజయం సాధించడంతో పార్టీ మండల శ్రేణులు సోమవారం సంబరాలు చేశారు. ఒకరికొకరు అభినందనలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని ప్రజలు గుర్తించి, విజయంతో దీవించారని, ప్రతిపక్ష పార్టీ నాయకుడు జగన్ చేసిన ఆరోపణలను తిప్పికొట్టారని తెలిపారు.

2019 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి, మరలా చంద్రబాబు నాయుడు ముఖ్యమం త్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీపీ అప్పికొండ శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నా, ఎన్నికల వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కర్రోతు తిరుపతిరావు, మాజీ వైస్ ఎంపీపీ మడక తిరుపతినాయుడు, పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, నాయకులు త్రినాథరావు, ప్రసాద్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేయండి

బొబ్బిలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు శాఖల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి వేణు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎన్‌జీవో భవనంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖాళీలను భర్తీ చేయకుంటే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని కోరారు. యేటా 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రధాని మోదీ ప్రకటించారని, మూడేళ్ళు అయిన ఎక్కడ ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కమలనాథ్ కమిటీ లెక్కల ప్రకారం 1.42 లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని వయో పరిమితి పెంపు గడువు 2017 జూన్‌తో ముగిస్తుందని, ఈ ఏడాది రిటైర్ అవుతున్న వారి సంఖ్య 35 వేలు ఉన్నాయని తెలిపారు. ఈ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం ఉన్నా.. ప్రభుత్వం భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. మూడేళ్ల టీడీపీ పాలనలో ఒక ఉద్యోగం ఇవ్వలేదు సరికదా, ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.శేషగిరి, వి.శంకరరావు, పుణ్యవతి, ఎస్ఎఫ్ఐ నాయకుడు సురేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి వేణు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బొబ్బిలి: పట్టణంలోని 10వ వార్డు పరిధిలోని గొల్లపల్లిలో సోమవారం రూ.3 లక్షలతో నిర్మించనున్న మురుగు కాలువ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పట్టణంలోని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, దళిత వాడల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో పనులు చేపడుతున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం విడుదల చేయని నిధులు టీడీపీ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల పనులను ప్రారంభించామని, అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ పనులు పూర్తయితే పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, కమిషనర్ శంకరరావు, కౌన్సిలర్ కాకల గోవిందమ్మ, మాజీ కౌన్సిలర్ కాకల వెంకటరావు, వజ్జి చిన్నారావు, బొబ్బాది తవిటినాయుడు పాల్గొన్నారు.



పనులకు శంకుస్థాపన చేస్తున్న అచ్యుతవల్లి

11వ పే రివిజన్ కమిషన్ నియమించకపోవడం అన్యాయం

బొబ్బిలి రూరల్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీత భత్యాలకు సంబంధించిన 11వ పే రివిజన్ కమిషన్‌ను తక్షణమే నియమించాలని ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి జేసీ రాజు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నారాయణప్పవలస ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకు అలవెన్స్‌లకు సంబంధించి ఐదేళ్లకు ఒకసారి పేరివిజన్ కమిషన్ నియమించాలన్నారు. పదవ పీఆర్‌సీ గడువు ముగుస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. పదవ పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యావ్యవస్థను నిర్వీర్యం పరిచే పని, సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలన్నారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే ప్రభుత్వ విధానాలను విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మురళీ, సూర్యానారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజు



మొక్కలు నాటుతున్న ఎంఈవో తిరుమలప్రసాద్, తదితరులు

మొక్కలతోనే మానవాళి మనుగడ

రామభద్రపురం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని ఎంఈవో ఎ.తిరుమలప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ కాంప్లెక్స్ ఆవరణలో కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జేసీ రాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవాళి మనుగడ మొక్కల పెంపుతోనే సాధ్యపడుతుందన్నారు. ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ పెరిగి, భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్టీలు, సీఆర్‌పీలు, మండల కాంప్లెక్సు కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అగ్గి తెగులుపై అప్రమత్తం

బొబ్బిలి రూరల్: వరిపంటకు సోకే అగ్గితెగులుపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీఈవో నూకరాజు రైతులకు సూచించారు. తెగులు సోకిన వరిదుబ్బులను అలజంగి గ్రామానికి చెందిన అప్పలనాయుడు సోమవారం వ్యవసాయ కార్యాలయానికి తీసుకువచ్చి, ఎంపీఈవోకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్గితెగులు నివారణకు ద్రవ, ఘన జీవామృతం పిచికారీ చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా తయారైన కషాయాలు మెట్టవలసలో విక్రయిస్తున్నట్టు తెలిపారు.

వంటపాత్రల పంపిణీ



వంటపాత్రలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సూర్యనారాయణ

బొబ్బిలి రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్న అమృతహస్తం సక్రమంగా అమలు చేయాలని అలజంగి గ్రామ సర్పంచ్ బెవర సూర్యనారాయణ కార్యకర్తలకు సూచించారు. సోమవారం అలజంగిలో పీవో ఉషారాణి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

బొబ్బిలి రూరల్: మండల సమాఖ్య సంఘాలు విధులను సక్రమంగా నిర్వహించాలని ఏపీఎం ఈశ్వరరావు సూచించారు. సోమవారం వెలుగు కార్యాలయంలో నాలుగు మండలాల మండల సమాఖ్య అధ్యక్షులతో నిర్వమించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి వినియోగం సమావేశాల నిర్వహణ, రికవరీ, వ్యక్తిగత మరుగుదొడ్లు, మొక్కల పెంపకం తదితర విషయాలపై అవగాహన కల్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం ఈశ్వరరావు

192 దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తి

బాడంగి: రైతు సేవలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 192 దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తి చేసినట్టు తహసీల్దార్ జనార్దనరావు తెలిపారు. దరఖాస్తుల వివరాలు జిల్లా అధికారులకు నివేదించామన్నారు. వారం వారం జరుగుతున్న రైతు సేవలో రెవెన్యూ సదస్సులకు రైతుల నుంచి స్పందన వస్తున్నట్టు తెలిపారు.

పారిశుధ్యం మెరుగు తప్పనిసరి

బాడంగి: గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు శ్రద్ధ చూపాలని ఎంపీడీవో చంద్రమ్మ ఆదేశించారు. సోమవారం ఆమె పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాలువల్లో పూడికలు తీయించి, బ్లీచింగ్ జల్లాలని సూచించారు.

డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

బొబ్బిలి: బొబ్బిలి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏఎస్ఐ పెంటయ్య మాట్లాడుతూ, పట్టణంలో ప్రతి రోజు డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నా.. వాహనదారులు మద్యం సేవించి, వాహనాలు నడపడం మానడం లేదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై వాహనదారులకు ఎన్నిసార్లు అవగాహన కల్పించినా.. ఫలితం లేకపోతుందని తెలిపారు. రెండుసార్లకు మించి మద్యం సేవించి వాహనం నడిపినట్లు కేసు నమోదైతే వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 25న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 26న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- ఆనందో బ్రహ్మ
శ్రీవాసవి	- జయ జానకి నాయక
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- అనుక్షణం
శ్రీలక్ష్మి	- అర్జున్ రెడ్డి

చట్టాలను సవరించండి

చీపురుపల్లి రూరల్: నిందితులపై విచారణ జరపడంలో ఎటువంటి జాప్యం జరగకుండా చట్టాలను సవరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి నీల కంఠం కోరారు. సోమవారం ఆయన రామలింగపురంలో విలేఖరులతో మాట్లాడారు. డేరా బాబా కేసు విచారణ పదేళ్ల పాటు జరగడం వల్ల తలెత్తిన ఫలితాలను ప్రస్తుతం చవిచూడాల్సి వస్తోందన్నారు. దశాబ్దాల తరబడి కేసులు విచారించడం వల్ల నిందితులకు మరింత ధైర్యం పెరిగిపోతుందని, బలాన్ని, బలగాన్ని మరింత పెంచు కోడానికి సమయాన్ని వాడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలను సవరించే దిశగా న్యాయ వ్యవస్థ ఆలోచన చేయాలని నీలకంఠం కోరారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

ఉపాధ్యాయులకు సన్మానం

గరివిడి: గెడ్డపువలస గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు పి.సన్యాసిరావు, పి.అప్పలనాయుడును హెచ్‌ఎం హెచ్‌ఎం ఎం.నిర్మలా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎంఈవో పి.రామారావు హాజరై, మాట్లాడారు. ఉపాధ్యాయులు పని చేసిన గ్రామాల్లో విద్యా బోధన బాగా చేస్తే గ్రామస్థులు చిరస్థాయిగా గుర్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ టి.లక్ష్మణ రావు, మాజీ ఎంపీపీ కొణిసి కృష్ణంనాయుడు, హెచ్‌ఎం బి.బంగారు రాజు, ఉపాధ్యాయుడు కె.పైలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ ద్వారా విత్తనాలు, ఎరువులు



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో అనురాధ

గుర్ల: ఇక నుంచి బయోమెట్రిక్ ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని వ్యవసాయాధికరారి ఎం.అనూరాధ తెలిపారు. సోమవారం మండల వ్యవసాయ కార్యాలయంలో సొసైటీ సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులకు అన్యాయం జరుగకుండా విత్తనాలు, ఎరువులు అందేలా చూస్తామన్నారు. అనంతరం సొసైటీ పరిధిలో ఈ-పాస్ పరికరాలు, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు

గరివిడి: పట్టణంలోని రామేశ్వరి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సూపరువైజర్ బి.శారద ఆధ్వర్యంలో సోమవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ బలగం వెంకటరావు మాట్లాడుతూ, గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇప్పలవలసలో వైద్య శిబిరం

మెరకముడిదాం: ఇప్పలవలస గ్రామంలో సోమవారం గర్భాం పీహెచ్‌సీ సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి టి.సంధ్యారాణి రోగులకు వైద్యసేవలు అందించారు. మొత్తం 75 మంది హాజరుకాగా, వీరిలో నలుగురు జ్వరాలతో బాధపడుతున్నట్టు గుర్తించారు. వీరి నుంచి రక్తనామునాలు సేకరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పాటించి, కాచిచల్లార్చిన నీటిని తాగాలని ఆమె సూచించారు. ఈ శిబిరంలో ఈవోఆర్డీ ఎం.గోపాలకృష్ణ, వైద్య సిబ్బంది వీఎస్ నారాయణ, తవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.



రోగులకు తనిఖీలు చేస్తున్న వైద్యాధికారి సంధ్యారాణి

అభివృద్ధికే పట్టం!

● 'నంద్యాల' విజయంతో టీడీపీ నాయకుల సంబరాలు ● ఫ్యాక్షన్ సంస్కృతికి సరైన బుద్ధి: గద్దే





మెరకముడిదాం, గరివిడిలో విజయ సంకేతం చూపుతున్న టీడీపీ నాయకులు

గుర్ల: నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమ బ్రహ్మానంద రెడ్డి విజయం సాధించడంతో మండలంలో పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. దీనిలో భాగంగానే బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకున్నారు. జై చంద్రబాబు అనే నినాదంతో పార్టీ మండల కార్యాలయం మార్మోగింది. ఇదే తీర్పు 2019 సార్వత్రిక ఎన్నికల్లో రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్‌కుమార్, సంచాన సన్యాసినాయుడు, మండల అప్పలనాయుడు, కిల్లారి సూర్యనారాయణ, కర్రోతు గోవింద్, కెల్ల రాజు, సూర్యరావు, వల్లూరి నాయుడు, పైడినాయుడు, శ్రీనివాసులు, కెల్ల ఎంపీటీసీ సూర్యనారాయణ, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరకముడిదాం: కర్నూల్ జిల్లా నంద్యాల నియోజక వర్గం ఉప ఎన్నికల్లో టీడీపీ విజయ ఢంకా మోగించడంతో సోమవారం పార్టీ మండల నాయకులు సంబరాలు చేశారు. మెరకముడిదాంలో ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు, జడ్పీటీసీ సింహాచలం అధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని, హోరాహోరీగా జరుగుతుందని అనుకున్న పోటీలో ఏకపక్షంగా సాగిందని అన్నారు. ప్రజలు చంద్రబాబు నాయకత్వానికి మద్దతు పలికారని శుభపరిణామని అన్నారు. నాయకులు, కార్యకర్తలు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని, నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భైరిపురం సర్పంచ్ కెంగువ ధనుంజయ, ఎంపీటీసీ భాస్కరరాజు, నాయకులు జి.రామకృష్ణ, ఆర్.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం సాధించడంతో సోమవారం చీపురుపల్లి పట్టణంలో పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. మూడు రోడ్ల జంక్షన్‌లో ప్రభుత్వ మాజీ విప్ గద్దె బాబూరావు, జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఆర్‌ఈసీఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా గద్దే మాట్లాడుతూ, నంద్యాల ఫలితం వచ్చే అన్ని ఎన్నికలకు శుభఃసూచకమని అన్నారు. వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా సరిపోరని, ఈ ఎన్నికలు జగన్ రెఫరెండంగా పదేపదే సార్లు ప్రకటించుకున్నారని గుర్తుచేశారు. రాజకీయ పార్టీని నడిపించే సమర్థత జగన్‌కి లేదన్నారు. ఫ్యాక్షన్ సంస్కృతికి ప్రజలు సరైన బుద్ధి చెప్పారని తెలిపారు. రోజా ప్రవర్తనను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జబర్దస్తీలో రోజా ప్రవర్తన, వస్త్ర అలంకరణ అసభ్యకరంగా ఉంటాయని తెలిపారు. ఇక జగన్ అపరిచితుడో.. సుపరిచితుడో.. నంద్యాల ప్రజల తీర్పుతో తేలిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దన్నాన శ్రీరాములు, రౌతు నారాయణరావు, బుంగ మహేష్, గవిడి నాగరాజు, ఇజ్జురోతు రాంబాబు, రేగిడి వాసు తదితరులు పాల్గొన్నారు.



గుర్లలో బాణాసంచా కాల్చుతున్న నాయకులు

గరివిడి: పట్టణంలో టీడీపీ నాయకులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పైల బలరాం కేక్‌ను కట్ చేసి, నాయకులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు బలగం శ్రీనివాసరావు, అడపా సూర్యనారాయణ, సాయిరాజు పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయండి

చీపురుపల్లి: వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని రైతులు ఆర్‌ఈసీఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడుని కోరారు. సోమవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలపై వినతులు అందించారు. గుర్ల మండలం రౌతుపేట గ్రామానికి చెందిన 40 మంది రైతులు వ్యవసాయ పంపుసెట్లు మంజూరు చేయాలని, సోమలింగాపురం గ్రామంలో 18 వ్యవసాయ పంపుసెట్లకు లోఓల్టేజ్ సమస్య వేధిస్తుందని, ఇక్కడ అదనంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. గాదెల మర్రివలస గ్రామంలో ఇటీవల విద్యుత్ విద్యుత్ షాక్‌తో చౌదరి పాపయ్య మరణించాడు. నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు విన్నవించారు. అనంతరం చైర్మన్ రామచంద్రుడు మాట్లాడుతూ, ఎన్టీఆర్ జలసిరి పథకం కింద ఇప్పటికే వ్యవసాయ పంపుసెట్లు మంజూరు చేశామని, అర్హులందరికీ పంపుసెట్లు ఇస్తామని తెలిపారు. లోఓల్టేజ్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టమని, అవసరమైన చోట్ల అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఏవో త్రినాథ్, ఏడీలు వర్మ, జగన్నాథరావు, మేనేజర్ సుధాకర్, డైరెక్టర్ గవిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న చైర్మన్ రామచంద్రుడు



ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

కోడూరులో భారీ అన్నదానం

గరివిడి: కోడూరు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నవరాత్రుల్లో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 3,000 మంది భక్తులు హాజరై, ప్రసాదాన్ని స్వీకరించారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

బొబ్బిలి రూరల్: వరి పంటకు సోకే అగ్గి తెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీఈవో నూకరాజు తెలిపారు. సోమవారం ఆయన బొబ్బిలి మండల వ్యవసాయ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. అగ్గి తెగులు నివారణకు ప్రకృతి వ్యవసాయంలో ఉన్న ద్రవజీవామృతం, ఘన జీవామృతం పిచికారీ చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా స్వతహాగా తయారు చేసిన కషాయాలు మెట్టవలసలో అమ్మకాలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. కావాల్సిన రైతులు కొనుగోలు చేసి, కొనుగోలు చేసుకోవచ్చని చెప్పారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్

గరివిడి: మండలంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు సోమవారం మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వ్యాక్సిన్ ఉచితంగా వేస్తుందని గరివిడి పీహెచ్‌సీ వైద్యాధికారి తెలిపారు.

సమాచారం

● నేడు జాతీయ క్రీడా దినోత్సవం

గరివిడి: మండల కేంద్రం గరివిడిలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్నట్టు ఎంఈవో పి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎమ్మార్సీ భవనం నుంచి క్రీడాకారులు, విద్యార్థుల ర్యాలీ ఉంటుందని చెప్పారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మృణాళిని, జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, ఎంపీపీ పైల సింహాచలం తదితరులు హాజరవుతారన్నారు.

● నేడు 2కే రన్

చీపురుపల్లి: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం 2కే రన్ నిర్వహించనున్నట్టు ఆశయ సేవా సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ తెలిపారు. పట్టణం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కార్యక్రమం జరుగుతుందన్నారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకీ నాయక
అమోగ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- వీఐపీ - 2
విష్ణు	- వివేకం
నటరాజ్	- ప్రతి క్షణం

ఉచితంగా జింక్ సల్ఫేట్ పంపిణీ

కెంగువ (గజపతినగరం రూరల్): రైతులకు శతశాతం రాయితీపై జింక్ సల్ఫేట్‌ను అందిస్తున్నట్లు ఏవో టి.సంగీత అన్నారు. సోమవారం కెంగువ గ్రామంలో రైతులకు 800 కేజీల జింక్ సల్ఫేట్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు అందజేశారు. అనంతరం కొత్తశ్రీరంగరాజపురం, ఎన్‌జీఆర్ పురం గ్రామాల్లో వరి సాగును పరిశీలించారు. ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌జీఆర్ పురంలో వరి సాగును పరిశీలిస్తున్న ఏవో సంగీత

పంచాయతీల్లో సదుపాయాలపై దృష్టి

గజపతినగరం రూరల్: గ్రామ పంచాయతీల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కృష్ణవేణి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై ఎప్పటికప్పుడు నివేదికలను అందజేయాలన్నారు. అక్టోబర్ 2నాటికి శతశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని కోరారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ , పారిశుధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సా రించాలన్నారు. ఈవోపీఆర్డీ జనార్దన రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణవేణి

బొండపల్లి: మండలంలో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణాలకు కృషి చేయాలని ఎంపీడీవో ఎం.ప్రకాశరావు కోరారు. తన కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో ఆయన మాట్లాడుతూ మండలంలో మూడో విడతలో సుమారు 8వేల మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ నాగేశ్వరరావు, ఈవో పిఆర్‌డి రవికుమార్, వెలుగు ఎంపీఎం పెంటంనాయుడు , ఎంఈవో సింహాచలం, ఏపీవో రవిబాబు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు మేనివనిత, గాయత్రిదేవి, రార్యదర్శిలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు



మాట్లాడుతున్న తహసీల్దార్

గజపతినగరం రూరల్: అనధికార రీచ్‌ల నుంచి ఇసుకను తరలించినట్లయితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ బి. శేషగిరిరావు హెచ్చరించారు. సోమవారం తన కార్యాయలంలో గ్రామ రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చంపావతి, ఏడోంపుల గెడ్డ నదీ పరివాహక ప్రాంతాలకు సంబంధించిన వీఆర్వోలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండాలని కోరారు. రెవెన్యూ సభలకు వచ్చే వినతులు ఆన్‌లైన్ చేయాలని కోరారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు సకాలంలో అందించాలన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ రాజు, ఆర్ఐ సంజీవరావు పాల్గొన్నారు.

అమృతహస్తం సక్రమంగా అందించండి

గజపతినగరం రూరల్: అన్న అమృహస్తం పథకాన్ని సక్రమంగా నిర్వహించాలని ఐసీడీఎస్ పీవో కె. రమణమ్మ అన్నారు.. సోమవారం గజపతినగరం పంచాయతీ కార్యాలయంలో ఆ పరిధిలో ఉన్న ఏడు అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలను పంపిణీ చే శారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ అంగన్ వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. సమయ వేళలు పాటించాలన్నారు. కార్యకర్తలు, ఆయాలపై ఫిర్యాదులు వస్తే సహించేదిలేదన్నారు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రానికి రూ.5వేల వంట సామగ్రిని అందజేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నరవ ఆదిలక్ష్మి, ఈవో సుగుణాకరరావు, సూపర్‌వైజర్ ఎస్. విద్యావతి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాలకు వంటసామగ్రిని అందజేస్తున్న పీవో రమణమ్మ

కరువు సాయం విడుదల

గంట్యాడ:గత ఏడాది పంటలు దెబ్బతిన్న కరువు గ్రామాలకు ప్రభుత్వం పరిహారం విడుదల చేసినట్లు వ్యవసాయ అధికారి గ్రేష్ హర్షలత తెలిపారు. 18 గ్రామాల్లో 2,321 మంది రైతులుకు రూ. 87 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. 1450 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందన్నారు. ఎకరాలకు రూ.6 చొప్పున రైతుల ఖాతాలో వేస్తామన్నారు.

సమస్యల మధ్య చదువులు

- శిథిలావస్థలో ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహం
- దాతలకోసం ఎదురు చూపు

గజపతినగరం రూరల్: ప్రభుత్వం సంక్షేమ వసతి గృహల్లోని వసతులపై దృష్టిసారించికపోవడంతో వి ద్యార్థులు, సిబ్బంది తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇంటర్ నుంచి పీజీ వరకుగల విద్యార్థులకు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా గత జూలై 31న వసతి గృహాన్ని ప్రారంభించారు. 31మంది వరకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈ గృహంలో ప్రస్తుతం ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. అయితే వసతి గృహంలో మౌలిక సదుపాయాల ఉం డటంలేదని వారు వాపోతున్నారు. గత ఏడాది ఇక్కడ ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉన్న విద్యార్థులను లోగిశ గ్రామంలోని ఇండిగ్రేటెడ్ వసతిగృహనికి తరలించారు. దీంతో ఏడాది పాటు ఖాళీగా ఉన్న ఈ వసతి గృహన్ని హడావుడి ప్రారంభించారు. ఈ వసతి గృహంలో తలుపులులేక, మరుగుదొడ్లకు రన్నిం గ్ వాటర్ లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. భవనం కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. వర్షాకాలం కావడంతో చెమ్మదిగి గదులు తడిచి పోతుం డటంతో లోన ఉండలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. భవనం మరమ్మతుకు సుమా రు రూ. 3లక్షలతో ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు అం దజేసినట్లు స్థానిక అధికారులు చెబుతున్నారు. ఇటు వంటి ఎటువంటి ఆదేశాలు రాలేదంటున్నారు. ఈస్థితిలో దాతలు ముందుకు వచ్చినట్లయితే చిన్నచిన్న మరమ్మతులు చేపడతామని అంటున్నారు. వసతి గృ హం కూడా నెలకిందటే ప్రారంభించడంతో చేరిన వి ద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. వచ్చే ఏడాదికి పూ ర్తిస్థాయిలో విద్యార్థులు హజరయ్యేలా చూస్తామని అధికారులు అంటున్నారు. వచ్చేసారికి కూడా భవనం మరమ్మతులు, మౌలిక వసతులు కల్పించకుంటే ఇ ప్పుడున్న పరిస్థితే ఎదురవుతుందనడంలో సందేహంలేదు.



శిథిలావస్థలో ఉన్న ఎస్సీ, ఎస్టీ వసతిగృహం

సమస్య ఉన్నతాధికారుల దృష్టి

భవన మరమ్మతుకు రూ. 3లక్షల అంచనాతో ప్రతిపాదనలు పంపించాం. పనుల్లో జాప్యం జరిగితే వచ్చే ఏడాది అద్దెభవనంలోకి హాస్టల్ మార్చుతాం. మోను బాగానే అమలు జరుగుతోంది. విద్యార్థులకు డైట్ కింద రూ.1050 నెలకు అందిస్తున్నాం.

- అప్పలనాయుడు, వసతి వసతి గృహ ప్రత్యేక అధికారి

అభివృద్ధిని చూసే నంద్యాల తీర్పు

గజపతినగరం రూరల్: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి విజయం చేకూర్చారని ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నంద్యాలలో గెలుపు పురస్కరించుకుని టీడీపీ కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భఆ ఆమె మాట్లాడుతూ రానున్న 2019 ఎన్నికల్లో కూడా తెలుగు దేశం పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి చేసిన అభివృద్ధికి ప్రజలు మద్దతునిస్తున్నారని చెప్పారు. ప్రతి పక్ష నేత జగన్ ఎన్ని గిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు జి.అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ కనకల పోలినాయుడుతోపాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులుపాల్గొన్నారు.



ఎంపీపీ శ్రీదేవికి స్వీట్లు తినిపిస్తున్న టీడీపీ నాయకులు



బొండపల్లిలో బాణసంచా కాల్చుతున్న నాయకులు

నంద్యాల టిడిపి గెలుపుపట్ల నాయకులు హర్షం

బొండపల్లి: నంద్యాలలో గెలుపొందడంపై టీడీపీ నాయకులు హర్షంవ్యక్తంచేశారు. జడ్పీటీసీ బాలాజీ, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి రాజు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో మళ్లీ టీడీపీయే అధికారంలోకి వస్తోందన్నారు. తొలుత జాతీయ రహదారిపై టీడీపీ శ్రేణులు బాణ సంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజునాయుడు, వి.చంద్రశేఖర్, నాయకులు సంతోషి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రూ.1020 డిపాజిట్ల సేకరణ లక్ష్యం

- ఏపీజీవీబీ ఆర్‌ఎం ఎల్. సుధీర్‌రెడ్డి

బొండపల్లి : ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1020 కోట్ల మేర డిపాజిట్లు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఏపీజీవీబీ ఆర్‌ఎం ఎల్. సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం దేవుపల్లిలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఖాతాదారుల సౌలభ్యం కోసం బ్యాంకుల పరిధిని విస్తరిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది రూ.850 కోట్ల మేర రైతులు, ఇతరులకు రుణాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. 300 కోట్లు రైతులకు రుణాల లక్ష్యం కాగా, ఇప్పటివరకు సుమారు రూ. 160 కోట్లు అందజేశామని వివరించారు. రెండు శాతం మొండి బకాయిలున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సుమారు 40శాతం తమ బ్యాంకు ద్వారా అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మినీ డెయిరీలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో తమ బ్యాంక్ శాఖలు 79శాలలున్నాయని వివరించారు. ముఖ్యంగా ప్రజల సౌకర్యార్థం బొండపల్లి, దేవుపల్లి బ్రాంచీలను కొత్త ఖాతాల్లోకి మార్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవుపల్లి బీఎం కె.ప్రదీప్, ఎంపీడీవో ప్రకాశరావు, సర్పంచ్‌లు సింహాచలం, పల్లిరాజునాయుడు, ఉజ్జిరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

కేజీబీవీ ఆకస్మిక తనిఖీ



వంటలు పరిశీలిస్తున్న ఎంపీడీవో

బొండపల్లి: దేవుపల్లిలోని కస్తూర్బా పాఠశాలను సోమవారం ఎంపీడీవో ఎం. ప్రకాశరావు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. విద్యార్థుల విద్యాప్రమాణాలను తెలుసుకున్నారు. అనంతరం భోజన సదుపాయాలపై ఆరా తీశారు. పాఠశాలలో తాగు నీటి సమస్య, వర్షాలకు భవనం నీటితో నిండిపోతుందని ఉపాధ్యాయులు ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు. ఉపాధిహామీ నిధులతో వర్షపు నీరు పాఠశాలలోకి రాకుండా చర్యలు తీ సు కుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈయన వెంట వెలుగు ఏపీఎం పెంటం నాయుడు, కార్యదర్శి ఎం.నీలకంఠం ఉన్నారు.



పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షం నీరు

పెణసాం మాజీ సర్పంచ్ మృతి

గంట్యాడ: పెణసాం మాజీ సర్పం చ్ లెంక రాజినాయుడు (60) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన 1996 నుంచి 2001 వరకూ గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారు. మృతికి నాయకులు,కార్యకర్తలు సంతాపం ప్రకటించారు.



రాజినాయుడు(ఫైల్)

'సతివాడ ఆదర్శ పాఠశాల వివాదం'పై విచారణ

నెల్లిమర్ల : సతివాడ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, కార్యాలయ సబార్డినేట్‌ల మధ్య నలుగుతున్న వివాదం పై ఆ పాఠశాలలో సోమవారం విచారణ జరిగింది. జిల్లా విద్యాశాఖ డిప్యూటీ డిఈవో ఆర్ఎల్ నారాయణ, ఆదర్శ పాఠశాలల ఏడీ జ్యోతికుమారి విచారణ నిర్వహించారు. కార్యాలయ సబార్డినేట్ నాలుగు నెలలుగా విధులకు హాజరు కావడం లేదంటూ ప్రిన్సిపాల్ జిల్లా విద్యాశాఖాధికారులకు లిఖిత పూర్వక సమాచారం పంపించారు. విచారణకు వచ్చిన అధికారులు ఇద్దరి మధ్య రాజీ కుదిర్చి మంగళవారం నుంచి విధులకు హాజరు కావాల్సిందిగా సబార్డినేట్‌కు సూచించారు.

ఈ కష్టాలు తీరేదెప్పుడో?

- **అవస్థల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు**
- **పట్టించుకోని పాలకులు, అధికారులు**

(భోగాపురం)

ఏళ్లు గడుస్తున్నా మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల కష్టాలు తీరడం లేదు. పాలకులు, అధికారుల వద్ద మొరపెట్టుకుంటున్నా ప్రయోజనం లేకపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహణకు సంబంధించి వంటశాలలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 11 హైస్కూల్స్, ఐదు యూపీ, 57 ప్రాథమిక, మూడు ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. కొన్ని ప్రాథమిక పాఠశాలల్లో వంటశాలలు లేక ఆరుబయటే వండాల్సి వస్తుంది. హైస్కూల్స్ అన్నింటా వంటశాలలు ఉన్నా నిరుపయోగంగా మారాయి. దీంతో వీటిని వంటపాత్రలు, ఇతర సామగ్రి నిల్వ చేసుకోవడానికి ఉపయోగించుకుంటున్నారు. దీంతో నిర్వాహకులు పడరాని పాట్లు పడుతున్నారు. వర్షాలు పడే సమయంలో పాఠశాలల వరండాలపై వంటలు చేసుకోవాలల్సి వస్తుంది. వంటశాల లు లేక పోవడం, ఆరుబయట వంటలు ని ర్వహించడం వల్ల విద్యార్థుల తరగతి గదుల్లోకి పొగచేరిపోతుంది. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపయోగకరమైన వంటశాలలు ఏర్పాటు చేయాలని, అలాగే గ్యాస్‌తో వంటలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఇబ్బంది పడుతూ వంట చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు

పార్టీ కోసం కష్టపడేవారికి గుర్తింపు

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాజారావు

నెల్లిమర్ల : తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం కష్టపడేవారికి ఎల్లపుడూ గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గేదెల రాజారావు అన్నారు. భోగాపురం మండలానికి చెందిన సీనియర్ నాయకుడు కర్రోతు సత్యనారాయణకు పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షుడిగా నియమించడంపై రాజారావు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్డంగా రాజారావుతో పాటు పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి నాగేశ్వరరావు, గురాన అసిరినాయుడు, కర్రోతు రాజినాయుడు, అవనాపు సత్యనారాయణ, నల్లి శేఖర్ తదితరులు భోగాపురం వెళ్లి కర్రోతు సత్యనారాయణకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా గేదెల రాజారావు సోమవారం విలేకర్లతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్‌లకు, కష్ట పడిపనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు.

అంకితభావంతో పనిచేస్తే ఆదరణ



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఈవో

నెల్లిమర్ల : ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు, ఆదరణ ఉంటాయని మండల విద్యాశాఖాధికారి ఎ.కృష్ణారావు అన్నారు. మండలంలోని మల్యాడ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల వేరే పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అప్పలనాయుడు, కుసుమంచి మోహన్, కుమారస్వామి, రమేష్ , తవుడులకు పాఠశాలలో సోమవారం గ్రామస్థులు, పెద్దలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఓ కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధుల్లో చిత్తశుద్ధి చూపి చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. సర్పంచ్ పల్లి అప్పలనాయుడు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులందరూ మంచి సేవలందించారని ప్రశంసించారు. నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు కూడా కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు పొట్నూరు లక్ష్మణరావు ,పల్లి చంద్రరావు, ఎస్ఎంసి చైర్మన్ మంగమ్మ, వైస్ చైర్మన్ మైలపల్లి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు పతివాడ రామునాయుడు, వై.నాగేశ్వరరావు, జి.ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

'నంద్యాల ఫలితం వైసీపీకి చెంపపెట్టు'

నెల్లిమర్ల : నంద్యాల ఉప ఎన్నిక ఫలితం వైసీపీ నేతలకు చెంపపెట్టు లాంటిదని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. సోమవారం ఆయన నెల్లిమర్లలో విలేఖరులతో మాట్లాడారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న సమర్థ వంతమైన పరిపాలనను ప్రజలు మెచ్చి నంద్యాలలో అఖండ మెజార్టీతో గెలిపించారని అన్నా రు. ముఖ్యమంత్రిని నడిరోడ్డుమీద నరికేయండంటూ వైసిపి నేత జగన్ చేసిన వ్యాఖ్యలకు ప్రజలు సరైన రీతిలో స్పందించారన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు భాషను మార్చుకోవాలని రవిశేఖర్ సూచించారు. చంద్రబాబు పాలనకు రాష్ట్ర ప్రజలుతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన నాయకులు కూడా ముగ్దులవుతున్నారని అన్నారు.

రాబోయే 2019 ఎన్నికల్లో కూడా టీడీపీ విజయదుందుభి మోగిస్తుందని రవిశేఖర్ జోస్యం చెప్పారు. వైసిపి నేతలు తీరు మార్చుకోకుంటే భవిష్యత్తులో మరింత వెనక్కు వెళ్లడం ఖాయమని రవిశేఖర్ హెచ్చరించారు.

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చే వరకూ పోరాటం

- **సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు**



సమావేశంలో మాట్లాడుతున్న శిష్టకరణ సంఘ నాయకులు

దాసన్నపేట: శిష్టకరణాలను ఓబీసీలో చేర్చేంత వరకూ పోరాడుతామని రాష్ట్ర శిష్ట కరణాల సంఘ అధ్యక్షుడు ఉమామహేశ్వర రావు అన్నారు. ఆదివారం రాత్రి హోటల్ మయూరాలో జిల్లా శిష్టకరణాల సంఘం, ఎంప్లాయీస్ అసోషియేషన్ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే శిష్టకరణాలను ఓబీసీలో చేర్చాలని కోరుతూ ప్రధాని నరేంద్రమోదీ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. రాష్ట్రంలో శిష్టకరణాలు అధిక శాతం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని చెప్పారు. అటువంటి వారిని ఆదుకునేందుకు పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. వచ్చేనెల 15న శిష్టకరణాల ఉద్యోగుల సం ఘం ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని మధుర వాడలో జాతీయ స్థాయిలో సభ నిర్వహించనున్నామని చెప్పారు. ఈసభకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, శిష్ట కరణాల సంఘ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో శిష్టకరణాల సం ఘం ప్రతినిధులు మురళీభగవాన్, సింహగిరి పట్నాయక్, తిరుపతిరావు, గౌరీశ్వరరావు, త్రినాద్‌ప్రసాద్, బాలభాస్కరరావు, దూళికేశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్, పాత్రల వితరణ

నెల్లిమర్ల : మండలంలోని ఎటి అగ్రహారం అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామ సర్పంచ్ జమ్ము ఫకీరునాయుడు సీలింగ్ ఫ్యాన్, వంట పాత్రలు వితరణ చేశారు. గ్రామంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వీటిని అంగన్‌వాడీ బోధకురాలు అప్పయ్యమ్మకు సర్పంచ్ ఫకీరునాయుడు, వార్డు మెంబర్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్రాన్ని ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. కేంద్రంలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. వసతి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పరశురామ్,యువజన సంఘం ప్రతినిధులు టి.రామారావు, జమ్ము నారాయణరావు,సురేష్, ఈశ్వరరావు, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఫ్యాన్‌ను, పాత్రలను అందజేస్తున్న దృశ్యం



పరకాలకు స్వాగతం పలుకుతున్న డీఐజీ సూర్యచంద్

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచండి

- **'వనం-మనం' కార్యక్రమంలో పరకాల ప్రభాకర్**

డెంకాడ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం బాధ్యతగా తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ అన్నారు. చింతలవలస వద్ద గల 5వ బెటాలియన్‌లో సోమవారం సాయత్రం జరిగిన వనం-మనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం నిత్యం పోరాడుతున్న రక్షణ దళం శారీరక ధారుడ్యం పై శ్రద్ధ వహించాలని అదే విధంగా మనిషి జీవనం స్వచ్ఛంగా సాగాలంటే ప్రతీ ఒక్కరు మొక్కల పెంపకం పై శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమంలో డీఐజీ సూర్యచంద్, సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రభాకర్

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర : ఆనందో బ్రహ్మ

శ్రీనివాస : జయ జానికి నాయక

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ : ఫిదా, నేనేరాజు నేనేమంత్రి

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ : జయ జానికి నాయక, నేనేరాజు నేనేమంత్రి


తక్షణసాయం అందజేస్తున్న సర్పంచ్, ఏపీఎం

చంద్రన్న బీమా తక్షణ సాయం అందజేత

వల్లంపూడి (వేపాడ): వల్లంపూడికి చెందిన నిరుజోగి అప్పలనాయుడు(31) ఆదివారం సాయంత్రం మృతి చెందగా, ఆయన భార్య చిన్నమ్మకు చంద్రన్నబీమాలో తక్షణసాయం రూ.5,000 సోమవారం అందజేసినట్టు వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శానాపతి తాతారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వర్షం.. రైతన్న హర్షం

- అన్నదాతను కరుణించిన వరుణుడు
- పొలాల్లో భారీగా చేరిన నీరు


రాజుల కళ్లాల వద్ద ప్రవహిస్తున్న కాలువ

(శృంగవరపుకోట రూరల్)
వర్షాలు లేక పంటలు పోతున్నాయని, తమను కరుణించాలని వేడుకున్న అన్నదాతపై వానదేవుడు దయ చూపాడు. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పొలాల్లో నీరు భారీగా చేరింది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులు జలకళను సంతరించుకున్నాయి. దీంతో ఉభాలు జోరందుకున్నాయి. మరికొద్దిరోజులు వర్షాలు పడి చెరువులు నిండితే తమ పంటలకు ఢోకా ఉండదని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.


ఉడుపులు చేస్తున్న కూలీలు


టీకా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ రాజన్న

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

కొత్తవలస: గాలికుంటు వ్యాధి నివారణకు సెప్టెంబరు 19 వరకు పశువులకు టీకాలు వేస్తామని మండల పశు వైద్యాధికారి కోరాడ గాయత్రి తెలిపారు. సోమవారం ఆమె ఈ కార్యక్రమాన్ని ఇన్‌చార్జి ఎంపీపీ పి.రాజన్నతో కలిసి కొత్తవలసలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీకాల కోసం మూడు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'వేపాడ'కు 268 ఇళ్లు మంజూరు

వేపాడ : వేపాడ మండలానికి 268 ఇళ్లు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మంజూరు చేశారని టీడీపీ మండల అధ్యక్షుడు శానాపతి తాతారావు తెలిపారు. సోమవారం ఆయన వేపాడలో విలేఖరులతో మాట్లాడారు. ఆకుల సీతంపేటకు-16, ఆతవకు 15, చినగుడిపాలకు 15, గుడివాడకు 20, పీకేఆర్ పురానికి 16, జాకేరు 16, వావిలపాడుకు 7, వీలుపర్తి 6, బానాది 42, బల్లంకి 4, కుమ్మపల్లి 26, కేఆర్‌పేటకు 15, కరకవలసకు 15, ఓబలయ్యపాలెంకు 15, ముకుందపురానికి 17, మైనార్టీ కోటాలో బొద్దాం 9, వల్లంపూడి 3, కుమ్మపల్లి 2, వావిలపాడుకు 2 ఇళ్లు మంజూరు చేశారన్నారు. ఈ మేరకు అనుమతులు వచ్చాయని చెప్పారు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

లక్కవరపుకోట : ఎల్.కోట జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన 15 మంది ఉపాధ్యాయులను సోమవారం పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా వీరి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం ఈశ్వరరావు, స్టాఫ్ కార్యదర్శి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెరకు రైతుల వారసులు దరఖాస్తు చేసుకోండి

జామి : భీమసింగి చక్కెర కర్మాగార పరిధిలోని రైతుల వారసులు చెల్లింపులకు దరఖాస్తు చేసుకోవాలని ఎండీ నారాయణరావు తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కర్మాగారం అభివృద్ధికి రైతులు టన్నుకు రూ.50 చెల్లించారన్నారు. వీరిలో ఎవరైనా మరణిస్తే, వారి వారసులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ఖాతాకు డబ్బులు జమ చేస్తామని చెప్పారు.

రబ్బరు డ్యాముకు వరద నీరు

కొమరాడ: ఒడిశాలో కురుస్తున్న భారీ వర్షాలతో జంఝావతి నదికి వరద నీరు వచ్చి చేరుతోంది. సోమవారం ఉదయానికి జంఝావతి రబ్బరు డ్యాముకు వరద నీరు వచ్చింది. వచ్చిన నీటిని యథాతథంగా నదిలోకి విడిచిపెట్టారు.

మిలినీయం మార్చ్ విజయవంతం చేయండి

శృంగవరపుకోట : సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించే మిలినీయం మార్చ్‌ను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు గొల్లు సూరిబాబు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన ఎంఆర్‌సీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఉద్యమానికి సంఘాలకతీతంగా కదలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు చుక్క మధుమోహన్, రంధి అప్పారావు, తమటపు అప్పారావు, బి.సత్యారావు, మహేష్, కోటరావు, సీతారాం,రాజ్యలక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గొల్లు సూరిబాబు

ధర్మమే గెలిచింది : ఎమ్మెల్యే

- నంద్యాలలో విజయంపై టీడీపీ శ్రేణుల సంబరాలు

లక్కవరపుకోట : నంద్యాల ఉప ఎన్నికలో ధర్మమే గెలిచిందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. సోమవారం ఆమె కాకినాడ నుంచి 'ఆంధ్రజ్యోతి'తో ఫోన్‌లో మాట్లాడారు. టీడీపీ విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. జగన్ ప్రేలాపనకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. బ్రహ్మానందరెడ్డికి అభినందనలు తెలిపారు.

నంద్యాల ఉప ఎన్నిక విజయంపై టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేబీపీ రాంప్రసాద్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సోమవారం ఎల్.కోటలో భారీ సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, మండల కమిటీ అధ్యక్షుడు మల్లునాయుడు,కోళ్ల శ్రీను, రాయవరపు చంద్రశేఖర్, మల్లా రామకృష్ణ, చినరాము, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన టీడీపీ అభ్యర్థులను గెలిపిస్తోందని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమావతి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో బ్రహ్మానందరెడ్డి విజయంపై ఎస్.కోటలో సంబరాలు జరిపారు. ఆకుల డిపో వద్ద బాణసంచా కాల్చారు. మిఠాయిలు తినిపించుకున్నారు. సంబరాల్లో ఎంపీపీ రెడ్డి వెంకన్న, వైస్ ఎంపీపీ నానాగిరి రమణాజీ, సర్పంచ్ లు అంబటి లక్ష్మీ, రెడ్డి భవాని, బుగత వెంకటేశ్వరరావు, కొ


కొత్తవలసలో కేక్ తినిపించుకుంటున్న కార్యకర్తలు

ణదం మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస : ప్రజలలో తెలుగుదేశం పార్టీకి చెక్కు చెదరని అభిమానం ఉందని మరోసారి నిరూపితమైందని టీడీపీ మండల అధ్యక్షుడు కోళ్ల వెంకటరమణ అన్నారు. నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో సోమవారం కొత్తవలసలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఇప్పటికైనా వైసీపీ తన పంథా మార్చుకుని వ్యవహరించాలని హితవు పలికారు.

వేపాడ : నంద్యాల విజయం 2019లో టీడీపీ జయభేరికి సూచికని వేపాడ మండల కమిటీ అధ్యక్షుడు శానాపతి తాతారావు, ఎంపీపీ దాసరి లక్ష్మి అన్నారు. సోమవారం వారు ఎంపీపీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. ఈ విజయం టీడీపీ మూడేళ్ల పాలనకు నిదర్శనమన్నారు. ప్రతిపక్ష నేత జగన్‌కు ఓటర్లు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాకినాడ ఎన్నికల్లో కూడా విజయఢంకా ఖాయమన్నారు. అనంతరం వారు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో గుమ్మడి భారతి, జనపరెడ్డి ఈశ్వరరావు, నల్లబిల్లి మహేష్, కొప్పల అప్పారావు పాల్గొన్నారు.

జామి: నంద్యాలలో గెలుపుపై టీడీపీ శ్రేణులు జామిలో సంబరాలు చేసుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డి పైడిబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మందుగుండు కాల్చి, స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో నేతలు దనియాల పైడిరాజు, ద్వారపూడి బాలాజీ, శానపల్లి సర్పంచ్ ఆకిరి పైడిరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జామిలో టీడీపీ శ్రేణుల సంబరాలు


అవగాహన కల్పిస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు

వ్యక్తిత్వ వికాస తరగతులు

శృంగవరపుకోట : ఎస్.కోటలోని వివేకానంద విద్యాసంస్థలో సోమవారం వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు సయ్యద్ నూర్ మహ్మద్ జ్ఞాపకశక్తి, గ్రహణ శక్తి ఎలా పెంపొందించుకోవాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధినేత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కిరోసిన్, పంచదార ఇవ్వాలి

శృంగవరపుకోట : బియ్యంతో పాటు కిరోసిన్, పంచదార కార్డుదారులకు ప్రభుత్వం అందించాలని మహాజన సభ తీర్మానించింది. సోమవారం ఎస్.కోట కన్స్యూమర్ కోపరేటివ్ స్టోర్స్ అర్ధ సంవత్సరం మహాసభను సంఘ అధ్యక్షుడు మోపాడ మరియదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార ప్రణాళికను ఆమోదించారు. రజతోత్సవం నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో బోర్డు డైరక్టర్లు ఆడారి అప్పారావు, ఉపాధ్యక్షుడు పప్పు సన్యాసి, డైరక్టర్లు సనివాడ అప్పలనాయుడు, కొత్తపల్లి సత్యనారాయణ, మునగపాక నారాయణస్వామి, అంబటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మోపాడ మరియదాస్

నవగణేష్ మండపంలో ఎమ్మెల్యే గీత పూజలు

శృంగవరపుకోట : ఎస్.కోటలోని ఆకుల డిపో వద్ద నవగణేష్ మండపంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విగ్రహాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయని నిర్వాహకులను ప్రశంసించారు. ఈమె వెంట జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమావతి, వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, నేతలు కనిశెట్టి ఈశ్వరరావు, కొణదం మల్లేశ్వరరావు ఉన్నారు.


పూజలు చేస్తున్న మీసాల గీత తదితరులు

సినిమాలు

శృంగవరపుకోట
శ్రీశ్రీనివాస-----------------వివేకం
శ్రీవెంకటేశ్వర -----జయజానకినాయక

కొత్తవలస
శ్రీజయ-------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా-------------------------లై
శ్రీలక్ష్మీనరసింహ---జయజానకినాయక

జామి
జ్యోతి----------------ఆనందోబ్రహ్మ

శ్రీవరి సాగుతో అధిక దిగుబడులు

మెంటాడ: మండలకేంద్రంలో ప్రకృతి సాగులో భాగంగా శ్రీవరి వరినాట్లు సోమవారం వేశారు. ఈ సందరంగా వ్యవసాయ శాఖ ఏఈవో రాజశేఖర్ మాట్లాడారు. 8- 12 రోజుల వయసుగల లేత వరినారును 25 సెంటీమీటర్ల చదరంతో నాలుగు మూలల్లో మార్కర్ సహాయంతో నాట్లు వేయాలన్నారు. వీటి ద్వారా పిలక సామర్థ్యం 50- 60 వరకు ఉంటుందన్నారు.

గాలి వెలుతురు బాగా సోకి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది. ఎకరానికి 40నుంచి 45బస్తాల దిగుబడి ఈ ద్వారా సాధించవచ్చన్నారు. ఎం పీఈవో అప్పలనాయుడు, సీఆర్పీ అప్పారావు, చిన్నంనాయుడు , ఏఈవో సౌజన్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

నంద్యాలలో గెలుపుపై టీడీపీ సంబరాలు

- విజయోత్సవ ర్యాలీలు
- మిఠాయిల పంచుకున్న నేతలు, కార్యకర్తలు




మెంటాడలో మిఠాయిలు పంచుతున్న నేతలు, పాచిపెంటలో విజయోత్సవ ర్యాలీ

సాలూరు: నంద్యాలలో టీడీపీ అభ్యర్థి ఘనవిజయం సాధించడంపై పట్టణంలో విజయోత్సవ సంబ రాలు నిర్వహించారు. టౌన్ టీడీపీ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కాకి రంగ తదితరులు ప్రధాన రహదారిలో బాణ సంచా కాల్చి జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిట్టి మాట్లాడుతూ నంద్యాల గెలుపు 2019 ఎన్నికల్లో టీడీపీ విజయానికి నాంది అన్నారు. విభజన తర్వాత కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతూ టీడీపీకి పట్టం కట్టారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడకుండా వ్యక్తి గ త విమర్శలు చేసిన జగన్‌కు నంద్యాల నియోజకవర్గ ప్రజలు బాగా బుద్ధి చెప్పారన్నారు. ఇప్పటికైనా ఆయన తీరుమార్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు గాడి శ్రీరాములు, కె. భీమారావు, విక్రం రమణ, గులిపల్లి తరుణ్, పువ్వలసిరి గోపి, అబ్దుల్, మత్స శ్యామ్, పరమేశులున్నారు.

పాచిపెంటలో...

పాచిపెంట: అత్యధిక మెజార్టీతో నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో సోమవారం మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పిన్నింటి ప్రసాదబాబు ఆధ్వర్యంలో డప్పు వాద్యాలతో మందుగుండు సామగ్రి కాల్చుతూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు, సాలూరు ఏఎంసీ వైస్ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, ఈదుబిల్లి తిరుపతిరావు, నాయకులు మటపర్తి సాయి బాబా, పోలినాయుడు పాల్గొన్నారు.

మెంటాడ: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంపై ఆ పార్టీ నేతలు సంబరాలు జరిపారు. సోమవారం మండల కాంప్లెక్సు ఆవరణలో మిఠాయిలు పంచారు. బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు మాట్లాడుతూ వైసీపీ నేత జగన్ మాటలు నంద్యాల ఓటర్లు నమ్మలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధికి విజయాన్ని కట్టబెట్టారన్నారు. మెంటాడ పీఏసీఎస్ అధ్యక్షుడు గొర్లె ముసలినాయుడు, నేతలు గెద్ద అన్నవరం, పాండ్రంకి సత్యనారాయణ, చింత సత్యం, డర్రు తిరుపతి, సర్పంచ్ ఎస్. గురునాయుడు ఉన్నారు.

వ్యక్తిగత దూషణల వల్లే వైసీపీ ఓటమి

మక్కువ (సాలూరు రూరల్): రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలను ప్రజలు సహించరని నంద్యాల ఓటర్లు నిరూపించారని మక్కువ మండల టీడీపీ అధ్యక్షుడు పెంట తిరుపతిరావు అన్నారు. సో మవారం నంద్యాల విజయంపై ఆయన ఆధ్వర్యంలో కార్యకర్తలు వేడుకలు చేశారు. మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎంను కాల్చాలని, ఉరి తీయా లంటూ ప్రతిపక్ష నేత జగన్ చేయడం సరికాదన్నారు. రోజా సైతం దూషణలను ప్రజలు సహించలేదన్నారు. శంబర పీహెచ్‌సీ చైర్మన్ తీళ్ల పోలినాయుడు



మక్కువలో స్వీట్లు పంచుతున్న నేతలు

పోతులగెడ్డపై వంతెన పూర్తి చేయండి



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నేతలు, స్థానికులు

పాచిపెంట: పాచిపెంట- పి. కోనవలస గ్రామాల మ ధ్యనున్న పోతులగెడ్డపై వంతెన నిర్మాణ పనులు చే ప ట్టా ల ని కోరుతూ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం మండల కార్యదర్శి కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో స్థానికులు ధర్నా చేపట్టారు. అనంతరం వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ ఎన్.గంగరాజుకు అందజేశారు. పాంచాలి, గురువునాయుడుపేట గ్రామాల మధ్యనున్న వట్టిగెడ్డపై బ్రిడ్జీ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని, కేసలిలో ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. ఎంపీటీసీ సభ్యులు ఎరగడ గంగమ్మ, గిరిజన సంఘం నాయకులు వసంతకుమార్, స్థానికులు బూర వెంకన్న, పెదకాపు లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న కమిషనర్ నాయుడు

సాలూరు:దబ్బివీధి హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు సోమవారం నిర్వహించిన క్రీడా పోటీలను మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్లకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం రోజున విజేతలకు సత్కరిస్తామని తెలిపారు. హెచ్‌ఎం యు. విశాలాక్షి పాల్గొన్నారు.

శిక్షణ పొందిన వారికి రుణ సదుపాయం



మహిళలకు ధ్రువపత్రాలందిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ శాస్త్రి

సాలూరు: ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ పొందిన మహిళలకు రుణ సదుపాయం కల్పిస్తామని బ్యాంకు మేనేజరు పీవీఎల్‌ఎన్ శాస్త్రి అన్నారు. స్థానిక వైటీసీలో పది రోజులుగా అగర్‌బత్తీల తయారీపై ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఇస్తున్న శిక్షణ ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వద్దనే ఉంటూ మహిళ లు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకునేలా శిక్షణ కార్యక్రమాలు ఎస్‌బీఐ నిర్వహిస్తోందన్నారు. దీనిని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. రవి వర్మ, వైటీసీ మేనేజరు సుధాకర్ పాల్గొన్నారు.

రేషన్ సరుకుల పంపిణీపై పర్యవేక్షణ



మాట్లాడుతున్న తహసీల్దార్

మెంటాడ: రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని తహసీల్దార్ జి.జయదేవి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన మండల ఆహార సలహా కమిటీ సభ్యుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆండ్ర డిపో పరిధిలోని రేషన్‌కార్డుదారులు కొండపర్తి డిపోలో, కొండపర్తి డిపో పరిధిలో ఉన్న గిరిజనులకు ఆండ్ర డిపోల్లో సరుకులు అందిస్తున్నారని సభ్యులు తెలిపారు. సీపీఎం నేత రాకోటీ రాములు, టిడీపీ పార్టీ నేత గెద్ద అన్నవరం, బీజేపీ నేత ఉడమల సన్యాశిరావు, వైసీపీ నేత పరదేశి, డీటీ అప్పారావు పాల్గొన్నారు.

రైతులకు సూక్ష్మ పోషకాల పంపిణీ

సాలూరు రూరల్: రైతులకు సూక్ష్మపోషకాలను మామిడిపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు తాడుతూరి తిరుపతిరావు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం ఉచితంగా బోరాన్, జీప్సం, జింక్‌లను అందజేస్తోందన్నారు. మండలానికి జింక్ 51 టన్నులు, జిప్సం 17 టన్నులు, బోరాన్ రెండున్నర టన్నులు వచ్చాయన్నారు. వీటిని మండలంలో రైతులందరికీ వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో అందిస్తామన్నారు.



రైతులకు సూక్ష్మపోషకాలందజేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు తిరుపతిరావు

సమైక్య జీవనంతోనే శాంతి

- బ్రహ్మకుమారీల జిల్లా కో ఆర్డినేటర్ అన్నపూర్ణ



మాట్లాడుతున్న అన్నపూర్ణక్క

సాలూరు రూరల్: సమైక్య జీవనంతోనే శాంతి సాధ్యమని బ్రహ్మకుమారీల జిల్లా కో ఆర్డినేటర్ అన్నపూర్ణక్క అన్నారు. సోమవారం మామిడిపల్లిలో ఓం శాంతి బ్రహ్మకుమారీ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం సాలూరు కన్వీనర్ రత్నక్క ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒత్తిడి లేని జీవనానికి రాజయోగం నేర్చుకోవాలన్నారు. మనిషిని అధ్యాత్మిక మార్గం శాంతి వైపు తీసుకెళ్తోందన్నారు. తమ కేంద్రాల్లో అందరికీ రాజయోగం అందిస్తున్నట్లు చెప్పారు. కులమతాలకతీతంగా ఈసాధనలో పాల్గొనవచ్చునన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు సువ్వాడ రమణ, డొంక అన్నపూర్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ కార్యకర్త మృతి

మెంటాడ : పిట్టాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త రొంగళి సూర్యనారాయణ సోమవారం మృతి చెందాడు. కొంతకాలంగా ఆయన శ్వాసకోస సంబంధిత వ్యాధితో ఆయన బాధపడుతున్నారు. 1983 నుంచి పార్టీకి విశేష సేవలందించారు. నీటి సంఘం అధ్యక్షునిగా పని చేశారు. వైస్ ఎంపీపీ చలుమూరి వెంకటరావు , పీఏసీఎస్ అధ్యక్షుడు గొర్లె ముసిలినాయుడు , ఆండ్ర ప్రాజెక్టు చైర్మన్ రెడ్డి ఆదినారాయణ తదితరులు సం తాపం తెలిపారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈనెల 21న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణ వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	నేనే రాజు నేనే మంత్రి
శ్రీలక్ష్మి..	ఆనందో బ్రహ్మ
శ్రీరామ ..	జయ జానకి నాయక
వెంకటేశ్వర..	ఫిదా
సూర్యమహల్ ...	ప్రతిక్షణం

అధ్వానంగా ఏయూ రహదారి

విజయనగరం రూరల్: జిల్లా కేంద్రంలోని ఆంధ్రా యూనివర్శిటీకి వెళ్లే రహదారి దమ్ము మడిని తలపిస్తోంది. పూర్తిగా గోతులుగా మారింది. వర్షం పడితే వాటిలో నీరు ఉండడం వల్ల వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. నడిచివెళ్లేందుకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గోతుల్లో మట్టిని కూడా పూడ్చడం లేదు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సీసీ రోడ్డుగా మార్చాలని విద్యార్థులతో పాటు సిబ్బంది కోరుతున్నారు.

మురుగు వాడలు!

● వర్షం పడితే ఇళ్లలోకి నీరు ● కాలువలు, రోడ్లకు నోచుకోని కాలనీలు
● పందులు, దోమల స్వైరవిహారం ● రోగాల బారిన ప్రజలు


తోటపాలెం రోడ్డుపై నిలిచిన మురుగు నీరు

విజయనగరం టౌన్: పట్టణంలోని మురికివాడలు కనీస సదుపాయాలు నోచుకోవడం లేదు. లోతట్టు ప్రాంతంలో ఇవి ఉండడం వల్ల వర్షం పడితే జలమయమవుతున్నాయి. కాలువలు లేకపోవడంతో వర్షం నీరు ఇళ్లలోకి చేరుతోంది. దీంతో కాలనీవాసులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఇక్కడి సమస్యలపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా, ధర్నాలు, ఆందోళనలకు దిగినా పట్టించుకునే వారు కరువయ్యారు.


రోడ్డుపై ఉన్న వర్షం నీరు

మున్సిపాలిటీ గుర్తించిన 72 మురికివాడల్లో నేటికీ 50శాతం రోడ్లు, కాలువలు లేవు. తాగునీటి సదుపాయం అంతంత మాత్రమే. కొళాయిలు ఏర్పాటు చేయకపోవడంతో ట్యాంకర్లు ఎప్పుడు వస్తాయా అని కాలనీవాసులు ఎదురుచూస్తుంటారు. జొన్నగుడ్డి,

అభివృద్ధి అంతంతమే...

లంకాపట్టణం, కొత్తపేట, దాసన్నపేటలోని పలు ప్రాంతాలు, తోటపాలెం, బుచ్చెన్నకోనేరులోని కొన్ని ప్రాంతాలు మున్సిపాలిటీలో విలీనమైన గాజులరేగ, అయ్యన్నపేట, కేఎల్‌పురం ప్రాంతాలు నేటికీ కనీస సౌకర్యాలకు నోచుకోలేదు. వర్షాకాలంలో వీరు పడుతున్న బాధలు వర్ణణాతీతం. కాలువలు లేకపోవడం వల్ల వాడుక, వర్షం నీరు కలిసి రోడ్లపైనే ఉంటోంది. మట్టి రోడ్లు కావడంతో బురదగా మారుతోంది. దీంతో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు రోగాన బారిన పడుతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి మురికివాడల్లో సమస్యలపై దృష్టిసారించాల్సివుంది.

విజయనగరం పట్టణంలోని మున్సిపాలిటీ అధికారికంగా గుర్తించినవి 72 మురికివాడలు, గుర్తించనివి మరో తొమ్మిది వరకూ ఉన్నాయి. మురికివాడల్లో లక్షా 50వేలకు పైనే జనాభా నివసిస్తున్నట్టు మున్సిపల్ అధికారుల గణాంకాల బట్టి తెలుస్తోంది. మురికివాడల అభివృద్ధికి ప్రతి ఏడాది నిధులు విడుదల చేస్తున్నా పనులు మాత్రం నామమాత్రంగానే చేపడుతున్నారు. వార్డుని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి పనులను మున్సిపల్ పాలకవర్గం కేటాయిస్తోంది. ఈనేపథ్యంలో ప్రత్యేకంగా మురికివాడల అభివృద్ధికి నిధులు ఎందుకన్నది? పాలకవర్గం ఆలోచన. ఆయా వార్డులకు ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిలర్ల అభిప్రాయం మేరకు నిధుల కేటాయింపులు, పనులు జరుగుతున్నాయి. కాగా, కొందరు కౌన్సిలర్లు మురికివాడల్లో అభివృద్ధి పనులు చేపట్టకుండా తమకు నచ్చిన ప్రాంతాల్లో చేపడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి.



ఎయిమ్స్ పాఠశాలలో నినాదాలు చేస్తున్న విద్యార్థులు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విజయనగరం టౌన్:పట్టణంలోని ఎయిమ్స్ పాఠశాలలో సోమవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధినేత కడగల అనందకుమార్ మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో తెలుగుకు ఒక విశిష్టమైన స్థానం ఉందని చెప్పారు. ఆంగ్లంపై ఉన్న మక్కువతో తెలుగు విస్మరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏవో బాలాజీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతో పనితీరు మెరుగు

● సైకాలజిస్టు డాక్టర్ సూర్యనారాయణ


డీటీసీలో సంక్షేమాధికారులకు శిక్షణ ఇస్తున్న సైకాలజిస్టు

దాసన్నపేట: వ్యక్తిత్వ వికాసంతోనే ఉద్యోగుల పనితీరు మెరుగుపడుతుందని సైకాలజిస్టు, డాక్టర్ ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ అన్నారు. కలెక్టరేట్‌లోని జిల్లా శిక్షణా సంస్థ (డీటీసీ)లో బీసీ వెల్ఫేర్ ఉద్యోగులకు రెండు రోజుల వృత్యంతర శిక్షణ సోమవారం ప్రారంభమైంది. ఈసందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు తమలో ఉన్న బలం, బలహీనతలను ముందుగా తెలుసుకోవాలన్నారు. లోపాలను సవరించుకుంటూ విధులు నిర్వహిస్తే మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయని చెప్పారు. చేసిన పనిలో అంకితభావం ఉండాలని సూచించారు. సానుకూల దృక్పథం, సర్దుబాటు, సమయపాలన వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకుంటే ఉన్నత శిఖరాల వైపు పయనించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో 60మంది వసతిగృహ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్ ఇంజినీరింగ్ కోర్సుతో ఉపాధి అవకాశాలు

డెంకాడ: మండంలోని చింతలవలస వద్ద ఉన్న ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి నాలుగురోజుల పాటు అప్లికేషన్స్ ఆఫ్ న్యూట్రీల్యాబ్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్ అనే అంశంపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.వి.ఎల్. రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి శిక్షణలు ఉపయోగపడతాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.ఎం.సి.శేఖర్ మాట్లాడుతూ సివిల్ ఇంజినీరింగ్ కోర్సుతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. శిక్షణలో మెలకువలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల అధ్యాపకులు

ప్రభుత్వ పనితీరుకు పట్టం

● టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షణ ఇన్‌చార్జి కలిశెట్టి

విజయనగరం రూరల్:నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షణ ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. భూమా విజయాన్ని పురస్కరించుకుని సోమవారం దుప్పాడలోని టీడీపీ శిక్షణ శిబిరం ఆవరణలో జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణిలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపించాయని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకుడు జగన్ ఇష్టానుసారంగా సీఎంపై నోరుపారేసుకున్నారని, దీనికి నంద్యాల ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఇకనైనా ఇటువంటి ప్రేలాపనలు మానాలని హితవు పలికారు. 2019 ఎన్నికల్లోనూ టీడీపీ విజయం తథ్యమని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న టీడీపీ నాయకులు

సమాచారం

నేడు సినీ నటుడు నాగార్జున జన్మదిన వేడుకలు

విజయనగరం టౌన్:సినీ నటుడు అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలు జిల్లా అక్కినేని ఫ్యామిలీ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్నారు. పేర్లవారు వీధిలో వున్న చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేస్తారు. చెవిటి, మూగ, అంధ విద్యార్థులకు క్రీడా పరికరాలను అభిమాన సంఘ ప్రతినిధులు దుర్గాప్రసాద్, పి.వాసు, నగేష్, కృష్ణ, అంజి, ఈశ్వర్, నాగరాజు, డి.వెంకట్‌లు అందజేస్తారు.

నేడు తెలుగు భాషా దినోత్సవం

దాసన్నపేట:వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు సమితి అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు శ్రీశారదా విద్యాపీఠ్ పాఠశాలలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ పి.వి.ఎల్.సుబ్బారావు పాల్గొని ప్రసంగిస్తారన్నారు.

అలరించిన కీర్తనలు

దాసన్నపేట:వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలో భాగంగా రామనారాయణంలో కళ్లేపల్లి హారిక, స్నిగ్ధ లలిత, కుమారీలు అన్నమయ్య పదార్చన కార్యక్రమం ఆకట్టుకుంది. ఏమని స్తుతియించను అనే భక్తి గీతంతో కార్యక్రమం ప్రారంభమై భావములోన భాగ్యములోన, కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు తదితర కీర్తనలు ఆలపించారు.

లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టంతో చోరీల నియంత్రణ

● టూటౌన్ ఎస్ఐ అశోక్‌కుమార్

విజయనగరం క్రైం: దొంగతనాల నియంత్రణకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ఎంతగానో దోహదపడుతుందని టూటౌన్ ఎస్ఐ అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం కోట జంక్షన్ వద్ద ఉన్న వెంకటరమణ కళాశాలలో మానిటరింగ్ సిస్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఇతర ప్రాంతాలకు కుటుంబ సభ్యులతో ఇళ్లు విడచి వెళ్లినప్పుడు ఈ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా ముందుగా పోలీసు శాఖకు సమాచారం అందించాలన్నారు. పోలీసు శాఖ వారి ఇంటి ఆవరణలో నిఘా కెమెరాను ఉచితంగా అమర్చుతుందని చెప్పారు. ఇంటిలోకి ఎవరైనా ప్రవేశించినా, దొంగతనం చేసేందుకు ప్రయత్నం చేసినా నిఘా కెమెరా పోలీసులకు వారి కదలికలను అందిస్తుందన్నారు. విద్యార్థులు, యువత ఈ సిస్టంపై అవగాహన పెంచుకోవడంతో పాటు అందరికీ వివరించాలన్నారు. ఈ యాప్‌ను తమ ఆండ్రాయిడ్ మొబైల్‌లో గూగుల్‌ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అశోక్‌కుమార్

ప్రభుత్వ సర్వేయర్ల సంఘ జిల్లా అధ్యక్షుడిగా 'చౌదరి'

విజయనగరం టౌన్: స్థానిక కణపాక యూత్ హాస్టల్‌లో సోమవారం జిల్లాలోని ప్రభుత్వ సర్వేయర్ల సంఘ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పలు విభాగాల్లో పనిచేస్తున్న సర్వేయర్లు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు, రాష్ట్ర కార్యవర్గంలోకి ఒకరిని ఎంపిక చేస్తూ జిల్లా సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది. సంఘ జిల్లా అధ్యక్షుడిగా వీఆర్ చౌదరి, ప్రధాన కార్యదర్శిగా తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గంలోకి యజ్ఞేశ్వరరావును ఎంపిక చేశారు. వీరిని సంఘ ప్రతినిధులు చంద్రశేఖర్, భోగాపురం శ్రీను, ఖాదర్ తదితరులు అభినందించారు.

గణనాథునికి పూజలు


వివిధ రకాల పండ్లతో అలంకరించిన దృశ్యం

దాసన్నపేట: పట్టణంలోని పడమట బలిజివీధిలో డాక్యుమెంట్ రైటర్ గలవెల్లి రవిప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన గణనాథునికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమంలో జి.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే తూర్పుబలిజివీధిలో లక్ష్మి గణపతి దేవాలయంలో స్వామివారికి వివిధ రకాల పండ్లతో అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యుడు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గణపతి నవరాత్రుల్లో భాగంగా వివిధ రకాల పండ్లతో స్వామివారిని అలంకరించి, ప్రత్యేక పూజలు చేశామన్నారు. అలాగే వినాయకుని విగ్రహం ఎదుట లింగాకారం, ఓంకారం ఆకృతిలో దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. అలాగే పట్టణంలోని పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన గణపతి మంటపాల వద్ద ప్రత్యేక పూజలు, సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.


బలిజివీధిలో పూజలందుకుంటున్న గణనాథుడు

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: అర్జున్‌రెడ్డి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: ఆనందో బ్రహ్మ
హిమగిరి	: వివేకం
సప్తగిరి	: విఐపీ-2
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్‌సీఎస్	: అర్జున్‌రెడ్డి

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3
ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, అర్జున్‌రెడ్డి, వివేకం, జయజానకి నాయక, లై, ది జంటిల్మెన్ (ఇంగ్లీషు)

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	42-00
వంకాయలు	27-00
బీరకాయలు	22-00
బెండకాయలు	24-00
కాకర కాయలు	22-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	30-00
క్యారెట్	34-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	23-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,720-00
22 క్యారెట్లు	27,780-00
వెండి కిలో	40,000-00

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చే వరకూ పోరాటం

● సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

దాసన్నపేట: శిష్టకరణాలను ఓబీసీలో చేర్చేంత వరకూ పోరాడుతామని రాష్ట్ర శిష్ట కరణాల సంఘ అధ్యక్షుడు ఉమామహేశ్వర రావు అన్నారు. ఆదివారం రాత్రి హోటల్ మయూరాలో జిల్లా శిష్టకరణాల సంఘం, ఎంప్లాయీస్ అసోషియేషన్ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే శిష్టకరణా లను ఓబీసీలో చేర్చాలని కోరుతూ ప్రధాని నరేంద్రమోదీ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. రాష్ట్రంలో శిష్టకరణాలు అధిక శాతం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని చెప్పారు. అటువంటి వారిని ఆదుకునేందుకు పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. వచ్చేనెల 15న శిష్టకరణాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని మధుర వాడలో జాతీయ స్థాయిలో సభ నిర్వహించ నున్నామని చెప్పారు. ఈసభకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, శిష్ట కరణాల సంఘ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో శిష్టకరణాల సంఘం ప్రతినిధులు మురళీభగవాన్, సింహగిరి పట్నాయక్, తిరుపతిరావు, గౌరీశ్వరరావు, త్రినాద్‌ప్రసాద్, బాలభాస్కరరావు, దూళి కేశ్వరరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శిష్టకరణ సంఘ నాయకులు

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి

● హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షుడు మామిడి

దాసన్నపేట: దివ్యాంగుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. సోమవారం మయూరీ జంక్షన్‌లోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి సానుభూతి కాదని చేయూత కావాలని కోరారు. గతంలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విస్మరించడం మోసం చేయడమే నని తెలిపారు. సదరం ధ్రువీకరణ పత్రం ఇవ్వడంలో సంబంధిత అధికారులు జాప్యం చేస్తున్నారని విమర్శించారు. అర్హులైన దివ్యాంగులందరికీ కాలనీ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక కౌంటర్ల ద్వారా రైల్వే, బస్సు స్టేషన్‌లో పాసులు ఇవ్వాలని కోరారు. ఈడిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో హక్కుల పోరాట సమితి సభ్యులు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.


డిమాండ్ల పత్రం చూపిస్తున్న మామిడి

ఆరోగ్యకార్డులు మంజూరు చేయండి

దాసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం పింఛనుదారులకు ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని ఏపీ ఖజానా శాఖ రిటైర్డు ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎ.బి.శంకరరావు అన్నారు. ఉద్యోగుల సంక్షేమ సంఘం 6వ వార్షికోత్సవం సోమవారం పట్టణంలోని పింఛనర్ల సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా శంకర రావు పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య కార్డులు అందకపోవడంతో పూర్తిస్థాయిలో వైద్యసేవలు పొందతేకపోతున్నామన్నారు. నూతన వేతన సవరణ బకాయిలను తక్షణం విడుదల చేయాలని, పింఛనుదారుల పిల్లలు ప్రస్తుతం ఎక్కువ శాతం మంది విదేశాలలో ఉంటున్నారని, అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు సంఘ సభ్యులను ఆదుకునేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పింఛనర్లలో 75ఏళ్ల వయసు నిండిన వారికి సత్కరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు కె.శేషావతారం, ఎ.దుర్గారావు, జె.సత్యారావు, జి.ఆర్.రాఘవరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.


పింఛనుదారులను సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

బందులదొడ్డికి పశువుల తరలింపు

విజయనగరం క్రైం: పట్టణంలోని రోడ్లపై పశువులను విడిచిపెడితే బందుల దొడ్డికి తరలిస్తామని టూటౌన్ సీఐ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం టూటౌన్ పరిధిలో రోడ్డుపై సంచరిస్తున్న పశువులను బందులదొడ్డికి తరలించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్లపై పశువుల సంచరించడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. ఇప్పటికే పలుమార్లు పశువుల యజమానులకు సమాచారం అందించామని తెలిపారు. ఇకపై సహించేది లేదన్నారు. పట్టణంలోని ట్రాఫిక్, ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని పశువుల యజమానులు పశువులను వారి ఇంటి సమీపంలో ఉంచుకోవాలన్నారు.

సమాచారం

నేడు అష్టావధానం

విజయనగరం టౌన్: పట్టణంలోని అయ్యప్పనగర్‌లోవున్న ఏపీ మోడల్ స్కూల్‌లో తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అష్టావధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు స్కూల్ ప్రిన్సిపాల్ అప్పాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి అరుణ కుమారి పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ అష్టావధాన కార్యక్రమంలో కట్టమూర్తి చంద్రశేఖర శర్మ, ఎస్‌సోమేశ్వరరావు, డి.వెంకటకృష్ణ, పద్మ, మార్కెండేయులు, రాజేశ్వరరావు, నాగరాజుతో పాటు సాహితీవేత్తలు, రచయితలు పాల్గొంటారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు పాటల పోటీలు

దాసన్నపేట: పట్టణంలోని కంటోన్మెంట్ బాప్టిస్టు చర్చిలో మంగళవారం ఉదయం పది గంటలకు ప్రముఖ రచయిత, గాయకుడు, సంగీత దర్శకుడు డాక్టర్ ఎ.ఆర్.స్టీవెన్‌సన్ ఆధ్వర్యంలో పాటల పోటీలు నిర్వహించనున్నట్టు కంటోన్మెంట్ బాప్టిస్టు సంఘ చైర్మన్ డాక్టర్ బి. మాసిలామణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్ధమాన గాయకులు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. పేర్ల నమోదుకు 9346224400 నంబరును సంప్రదించాలని కోరారు. సోలో సింగింగ్‌కు రూ.100, గ్రూప్ ఈవెంట్‌కు రూ.300 చెల్లించాలని తెలిపారు. జీవస్వరాలు పాటల పుస్తకంలో ఎ.ఆర్.స్టీవెన్‌సన్ ఆలపించిన పాటలు పాడవలసి ఉంటుందన్నారు. విజేతలకు బహుమతులతో పాటు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. సాయంత్రం 6గంటలకు సువార్త సంగీత కార్యక్రమంలో భాగంగా ఎ.ఆర్.స్టీవెన్‌చే ఆర్కెస్ట్రా నిర్వహించనున్నామన్నారు.

ఘనంగా సునీలా గజపతి రాజు పుట్టినరోజు వేడుకలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు భార్య సునీలా గజపతిరాజు పుట్టినరోజు వేడుకలు సోమవారం అశోక్ బంగ్లాలో నిర్వహించారు. వేడుకల్లో కేంద్రమంత్రి అశోక్, అతని సోదరి సునీత, కుమార్తె ఆదితిలు పాల్గొని సునీలాగజపతికి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జడ్పీ చైర్‌పర్సన్ శోభాస్వాతీరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, కార్యదర్శి ఐవీపీ రాజు, మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్వానంగా ఏయూ రహదారి

విజయనగరం రూరల్: జిల్లా కేంద్రంలోని ఆంధ్రా యూనివర్శిటీకి వెళ్లే రహదారి దమ్ము మడిని తలపిస్తోంది. పూర్తిగా గోతులుగా మారింది. వర్షం పడితే వాటిలో నీరు ఉండడం వల్ల వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. నడిచివెళ్లేందుకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గోతుల్లో మట్టిని కూడా పూడ్చడం లేదు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సీసీ రోడ్డుగా మార్చాలని విద్యార్థులతో పాటు సిబ్బంది కోరుతున్నారు.



ఎయిమ్స్ పాఠశాలలో నినాదాలు చేస్తున్న విద్యార్థులు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విజయనగరం టౌన్: పట్టణంలోని ఎయిమ్స్ పాఠశాలలో సోమవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధినేత కడగల అనందకుమార్ మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో తెలుగుకు ఒక విశిష్టమైన స్థానం ఉందని చెప్పారు. ఆంగ్లంపై ఉన్న మక్కువతో తెలుగు విస్మరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏవో బాలాజీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతో పనితీరు మెరుగు

● సైకాలజిస్టు డాక్టర్ సూర్యనారాయణ


డీటీసీలో సంక్షేమాధికారులకు శిక్షణ ఇస్తున్న సైకాలజిస్టు

దాసన్నపేట: వ్యక్తిత్వ వికాసంతోనే ఉద్యోగుల పనితీరు మెరుగు పడుతుందని సైకాలజిస్టు, డాక్టర్ ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ అన్నారు. కలెక్టరేట్‌లోని జిల్లా శిక్షణా సంస్థ (డీటీసీ)లో బీసీ వెల్ఫేర్ ఉద్యోగులకు రెండు రోజుల వృత్యంతర శిక్షణ సోమవారం ప్రారంభమైంది. ఈసందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు తమలో ఉన్న బలం, బలహీనతలను ముందుగా తెలుసుకోవాలన్నారు. లోపాలను సవరించుకుంటూ విధులు నిర్వహిస్తే మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయని చెప్పారు. చేసిన పనిలో అంకితభావం ఉండాలని సూచించారు. సానుకూల దృక్పథం, సర్దుబాటు, సమయపాలన వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకుంటే ఉన్నత శిఖరాల వైపు పయనించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో 60మంది వసతిగృహ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్ ఇంజినీరింగ్ కోర్సుతో ఉపాధి అవకాశాలు

డెంకాడ: మండలంలోని చింతలవలస వద్ద ఉన్న ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి నాలుగురోజుల పాటు అప్లికేషన్స్ ఆఫ్ న్యూట్రీల్యాబ్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్ అనే అంశంపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.వి.ఎల్.రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి శిక్షణలు ఉపయోగపడతాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.ఎం.సి.శేఖర్ మాట్లాడుతూ సివిల్ ఇంజినీరింగ్ కోర్సుతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. శిక్షణలో మెలకువలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల అధ్యాపకులు

మురుగు వాడలు!

● వర్షం పడితే ఇళ్లలోకి నీరు ● కాలువలు, రోడ్లకు నోచుకోని కాలనీలు

● పందులు, దోమల స్వైరవిహారం ● రోగాల బారిన ప్రజలు


తోటపాలెం రోడ్డుపై నిలిచిన మురుగు నీరు

విజయనగరం టౌన్: పట్టణంలోని మురికివాడలు కనీస సదుపాయాలు నోచుకోవడం లేదు. లోతట్టు ప్రాంతంలో ఇవి ఉండడం వల్ల వర్షం పడితే జలమయమవుతున్నాయి. కాలువలు లేకపోవడంతో వర్షం నీరు ఇళ్లలోకి చేరుతోంది. దీంతో కాలనీవాసులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఇక్కడి సమస్యలపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా, ధర్నాలు, ఆందోళనలకు దిగినా పట్టించుకునే వారు కరువయ్యారు.


రోడ్డుపై ఉన్న వర్షం నీరు

మున్సిపాలిటీ గుర్తించిన 72 మురికివాడల్లో నేటికీ 50శాతం రోడ్లు, కాలువలు లేవు. తాగునీటి సదుపాయం అంతంత మాత్రమే. కొళాయిలు ఏర్పాటు చేయకపోవడంతో ట్యాంకర్లు ఎప్పుడు వస్తాయా అని కాలనీవాసులు ఎదురుచూస్తుంటారు. జొన్నగుడ్డి,

అభివృద్ధి అంతంతమే...

లంకాపట్టణం, కొత్తపేట, దాసన్నపేటలోని పలు ప్రాంతాలు, తోటపాలెం, బుచ్చెన్నకోనేరులోని కొన్ని ప్రాంతాలు మున్సిపాలిటీలో విలీనమైన గాజులరేగ, అయ్యన్నపేట, కేఎల్‌పురం ప్రాంతాలు నేటికీ కనీస సౌకర్యాలకు నోచుకోలేదు. వర్షాకాలంలో వీరు పడుతున్న బాధలు వర్ణణాతీతం. కాలువలు లేకపోవడం వల్ల వాడుక, వర్షం నీరు కలిసి రోడ్లపైనే ఉంటోంది. మట్టి రోడ్లు కావడంతో బురదగా మారుతోంది. దీంతో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు రోగాన బారిన పడుతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి మురికివాడల్లో సమస్యలపై దృష్టిసారించాల్సివుంది.

విజయనగరం పట్టణంలోని మున్సిపాలిటీ అధికారికంగా గుర్తించినవి 72 మురికివాడలు, గుర్తించనివి మరో తొమ్మిది వరకూ ఉన్నాయి. మురికివాడల్లో లక్షా 50వేలకు పైనే జనాభా నివసిస్తున్నట్టు మున్సిపల్ అధికారుల గణాంకాల బట్టి తెలుస్తోంది. మురికివాడల అభివృద్ధికి ప్రతి ఏడాది నిధులు విడుదల చేస్తున్నా పనులు మాత్రం నామమాత్రంగానే చేపడుతున్నారు. వార్డుని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి పనులను మున్సిపల్ పాలకవర్గం కేటాయిస్తోంది. ఈనేపథ్యంలో ప్రత్యేకంగా మురికివాడల అభివృద్ధికి నిధులు ఎందుకన్నది? పాలకవర్గం ఆలోచన. ఆయా వార్డులకు ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిలర్ల అభిప్రాయం మేరకు నిధుల కేటాయింపులు, పనులు జరుగుతున్నాయి. కాగా, కొందరు కౌన్సిలర్లు మురికివాడల్లో అభివృద్ధి పనులు చేపట్టకుండా తమకు నచ్చిన ప్రాంతాల్లో చేపడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి.

ప్రభుత్వ పనితీరుకు పట్టం

● టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షణ ఇన్‌చార్జి కలిశెట్టి

విజయనగరం రూరల్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షణ ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. భూమా విజయాన్ని పురస్కరించుకుని సోమవారం దుప్పాడలోని టీడీపీ శిక్షణ శిబిరం ఆవరణలో జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణిలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపించాయని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకుడు జగన్ ఇష్టానుసారంగా సీఎంపై నోరుపారేసుకున్నారని, దీనికి నంద్యాల ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఇకనైనా ఇటువంటి ప్రేలాపనలు మానాలని హితవు పలికారు. 2019 ఎన్నికల్లోనూ టీడీపీ విజయం తథ్యమని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న టీడీపీ నాయకులు

లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టంతో చోరీల నియంత్రణ

● టూటౌన్ ఎస్ఐ అశోక్‌కుమార్

విజయనగరం క్రైం: దొంగతనాల నియంత్రణకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ఎంతగానో దోహదపడుతుందని టూటౌన్ ఎస్ఐ అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం కోట జంక్షన్ వద్ద ఉన్న వెంకటరమణ కళాశాలలో మానిటరింగ్ సిస్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఇతర ప్రాంతాలకు కుటుంబ సభ్యులతో ఇళ్లు విడచి వెళ్లినప్పుడు ఈ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా ముందుగా పోలీసు శాఖకు సమాచారం అందించాలన్నారు. పోలీసు శాఖ వారి ఇంటి ఆవరణలో నిఘా కెమెరాను ఉచితంగా అమర్చుతుందని చెప్పారు. ఇంటిలోకి ఎవరైనా ప్రవేశించినా, దొంగతనం చేసేందుకు ప్రయత్నం చేసినా నిఘా కెమెరా పోలీసులకు వారి కదలికలను అందిస్తుందన్నారు. విద్యార్థులు, యువత ఈ సిస్టంపై అవగాహన పెంచుకోవడంతో పాటు అందరికీ వివరించాలన్నారు. ఈ యాప్‌ను తమ ఆండ్రాయిడ్ మొబైల్‌లో గూగుల్‌ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అశోక్‌కుమార్

సమాచారం

నేడు సినీ నటుడు నాగార్జున జన్మదిన వేడుకలు

విజయనగరం టౌన్: సినీ నటుడు అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలు జిల్లా అక్కినేని ఫ్యామిలీ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్నారు. పేర్లవారు వీధిలో వున్న చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేస్తారు. చెవిటి, మూగ, అంధ విద్యార్థులకు క్రీడా పరికరాలను అభిమాన సంఘ ప్రతినిధులు దుర్గాప్రసాద్, పి.వాసు, నగేష్, కృష్ణ, అంజి, ఈశ్వర్, నాగరాజు, డి.వెంకట్‌లు అందజేస్తారు.

నేడు తెలుగు భాషా దినోత్సవం

దాసన్నపేట: వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు సమితి అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు శ్రీశారదా విద్యాపీఠ్ పాఠశాలలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ పి.వి.ఎల్.సుబ్బారావు పాల్గొని ప్రసంగిస్తారన్నారు.

అలరించిన కీర్తనలు

దాసన్నపేట: వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలో భాగంగా రామనారాయణంలో కళ్లేపల్లి హారిక, స్నిగ్ధ లలిత, కుమారీలు అన్నమయ్య పదార్చన కార్యక్రమం ఆకట్టుకుంది. ఏమని స్తుతియించను అనే భక్తి గీతంతో కార్యక్రమం ప్రారంభమై భావములోన భాగ్యములోన, కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు తదితర కీర్తనలు ఆలపించారు.